9-7Pg1exHMNWJQE.qxd:9-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

ఎయిర్ ఇండియా ప్రమాదంపై
ప్రాథమిక నివేదిక సమర్పణ

రాముడు, శివుడు
మావాళ్లే: నేపాల్ ప్రధాని

5లో

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 158 పేజీలు: 16 వెల: 6.50

## అమరావతిలో..

# మరో 6 నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ

### ఎపిలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం: మంత్రి లోకేష్



మంగళవారం బెంగళూరులో జిసిసి గ్లోబల్ లీడర్లతో మంత్రి లోకేష్ సమావేశం దృశ్యం

**విజయవాడ, జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఎపి ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. దేశంలో పేరెన్నిగన్న దిగ్గజ జిసిసి సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేష్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ >>2

# జల్‌జీవన్ మిషన్‌కు కార్పొరేషన్ ఏర్పాటు

**విజయవాడ జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జల్‌జీవన్‌మిషన్ పనులు అమలుకు ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మిషన్ రాష్ట్ర వాటా నిధులను సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నది. జల్‌జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర వాటా నిధుల సమీకరణ కీలకం కానున్నది. ఈ నిధుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా కొన్ని జాతీయ బ్యాంకుల కన్సార్షియం నుంచి రూ.11 వేల కోట్ల రుణాన్ని ప్రభుత్వం సేకరించనుంది. గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు అందించిన సమాచారాన్ని అందుకు సంబంధించిన ప్రతిపాదనలను బుధవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదం కోసం పెట్టనున్నారు. కూటమి ప్రభుత్వం >>2



మంగళవారం శ్రీశైలం నాలుగు క్రస్ట్‌గేట్లను తెరచి జలహారతి ఇస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నిమ్మల తదితరులు

# శ్రీశైలం క్రస్ట్‌గేట్లు తెరచిన సిఎం



నాలుగు గేట్లనుంచి విడుదలవుతున్న కృష్ణా జలాలు

### నాలుగు గేట్ల నుంచి దిగువ సాగర్‌కు నీటి విడుదల

### కృష్ణమ్మకు జలహారతులిచ్చిన సిఎం చంద్రబాబు

### సుండిపెంట ప్రజావేదికలో రైతులనుద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి

**నంద్యాల,జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగళవారం శ్రీశైలం నాలుగు రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది. ముందుగా ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ ద్వారా సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు 12గంటల సమయంకు చేరుకున్నారు. అక్కడ ఏపి భారీనీటిపారుదలశాఖ మంత్రి నిమ్మలరామనాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, ఫరూక్, ఎంపి బైరెడ్డి శబారి, శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కొట్ల సుజాతమ్మ, నందికోట్కురు ఎమ్మెల్యే గిత్తాజయసూర్య, భూమ అఖిలప్రియ, >>2

## అమరావతి నిర్మాణాల్లో

# జాప్యాన్ని సహించం

### 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయింపు

### స్కూళ్లు, బ్యాంక్‌లు, వర్సిటీలు, హోటళ్లు, హెల్త్‌కేర్ సంస్థలు, ఐటి పార్క్‌లు ఏర్పాటు

### ప్రతి ఇంట్లో ఒక ఐటి నిపుణుడు ఉండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టి తద్వారా ఆర్దికంగా రాష్ట్రాభ్యున్నతికి సాధ్యమని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సిఎం చంద్రబాబు కీలక సమీక్ష మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సిఆర్డీఎ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించినస్థలాల్లో ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు..ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో చంద్రబాబు మాట్లాడారు. తక్షణం పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. మరో మూడేళ్లలో రాజధానిని అద్భుతంగా తీర్చిదిద్దాలన్న తమ లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణ పనులు జరిగిపోవాలన్నారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయించి సిఆర్డీయే స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మతసంస్థలు, ఐటీ, టెక్ పార్కులు అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని...జాప్యం ఉంటే >>2



మంగళవారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞాపన పత్రం అందజేస్తున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు

## తోతాపురి మామిడి రైతుకు

# చేయూత ఇవ్వండి

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తోతాపురి రైతులకు పూర్తి స్ధాయిలో అండగా నిలవాలని ఎపి వ్యవసాయశాఖా మంత్రి మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి చౌహాన్‌తో మంగళవారం మరోపర్యాయం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తోతాపురి మామిడి రైతులకు 12రూ. మద్దతు ధర అందచేశామన్నారు. మామిడి రైతుల కోసం మార్కెట్ మద్దతు కింద రూ.260 కోట్లు ఆర్థిక సాయం అందచేయమని శివరాజ్‌సింగ్‌ను వారు కోరారు. వెనుకబడిన జిల్లాలకోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని విజ్ఞప్తి చేసారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు >>2

# మతమార్పిడి కట్టడికి శ్రీవారి 'పుస్తకప్రసాదం'!

### దళితవాడలు, ఏజెన్సీప్రాంతాల్లో ఉచిత పంపిణీకి టిటిడి కార్యాచరణ



**తిరుమల, జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో మతమార్పిడులను సమూలంగా అరికట్టి, సనాతన ధర్మం వైభవం, విశిష్టతపై అవగాహన కలిగించేందుకు హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల్లో హిందూ మతంపై విశ్వాసం, హిందూ ధర్మంపై నమ్మకం కలిగించేలా టిటిడి పుస్తకప్రసాదం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని దళితవాడలు, మారుమూల గ్రామాలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సిఎం చంద్రబాబునాయుడు హిందూ ధర్మం, హింధూ మతం పరిరక్షణకు టిటిడి మరింత దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆ దిశగా అడుగులేస్తున్నారు. పుస్తకప్రసాదం కార్యక్రమంతో మతమార్పిడులకు అడ్డుకట్టవేయొచ్చని ఆలోచన చేశారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ విభాగాన్ని భాగస్వామ్యం చేస్తూ హిందూ మతం వ్యాప్తి, మతం గురించి మరింతగా విశ్వాసం కలిగించేలా పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. దేశంనలుమూలల నుండేగాక విదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లలో ఈ పుస్తకాలను వితరణ చేసేందుకు నిర్ణయించారు. ఈ పుస్తకాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు టిటిడి అధికారులు అందజేశారు. రాష్ట్రంలో మతమార్పిడులను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంగా టిటిడి తమవంతు భాగస్వామ్యం అయ్యి ముందుకు కదులుతోంది.

**హిందూమతంపై విశ్వాసం కలిగించేలా:**

దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతోబాటు హిందూ మతంనుండి అన్యమతంలోనికి జరుగుతున్న మత మార్పిడులను అరికట్టడానికి టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి పుస్తకప్రసాదం అనే కార్యక్రమం ప్రవేశపెట్టింది. ప్రధానంగా దళితవాడలు, మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మన >>2



మంగళవారం మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డికి సమస్యలు వివరిస్తున్న దృశ్యం

# అధైర్య పడొద్దు.. అండగా నేనున్నా

### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే: 'ప్రజాదర్బార్'లో మాజీ సిఎం జగన్

**పులివెందుల,జులై 8, ప్రభాతవార్త:** అధైర్య పడకండి మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాననీ, ఏ అన్యాయం జరిగిన న్యాయ పోరాటం చేయ ఎదుర్కొందాం అని మీకు సమస్య అంటే మీ సమస్య ముందు నేను ఉంటానని, మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పాలనీ మళ్లీ వచ్చేది మన ప్రభుత్వం అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైఎస్సార్సీ శ్రేణులతో అన్నారు. జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం ఇడుపుల పాయలోని వ్యవసాయ క్షేత్రంలోనీ వైయస్సార్ సమాధి వద్ద తల్లి వైయస్ విజయమ్మ, వైయస్ భారతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి నివాళాలు అర్పించారు. అనంతరం పులివెందుల లోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయంకు చేరుకొని ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు మీ కోసం పోరాటం చేసేదానికి సిద్దంగా ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ప్రజల్లోనే తిరుగుతూ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తామని తెలిపారు. చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# ప్రాణాలు తీసిన నిద్ర మత్తు!

### కారు బోల్తా.. ముగ్గురి మృతి

### ఉరవకొండ మండలంలో దుర్ఘటన

**ఉరవకొండ, జులై 8 ప్రభాతవార్త:** అతివేగం, నిద్రమత్తు వారి ప్రాణాలు తీసింది. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు 30 సంవత్సరాల వయసులోపు గలవారు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారు మహారాష్ట్ర అహ్మద్ నగర్ జిల్లా శివగావ్‌కు చెందిన వారుకాగా తిరుమలలో వెంకటేశ్వరస్వామిను దర్శించుకొని తిరిగి వెళుతున్న సమయంలో ఈ హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల ద్వారా తెలిసిన మేరకు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా శివగావ్ గ్రామానికి చెందిన నలుగురు మిత్రులు సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్, సుమిత్ సునీల్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని అక్కడి నుండి >>2

## ప్రధానిమోడీకి బ్రెజిల్

# అత్యున్నత పురస్కారం



### 'గ్రాండ్‌కాలర్ ఆఫ్‌ది నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్ క్రాస్' ప్రదానం చేసిన అధ్యక్షుడు లులా డీసిల్వా

**రియోడీజెనీరో, జులై 8:** భారత ప్రధాని నరేంద్రమోడీని బ్రెజిల్ దేశపు అత్యున్నత పౌరపురస్కారంతో సత్కరించింది. 'గ్రాండ్‌కాలర్ ఆఫ్‌ది నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్‌క్రాస్' పురస్కారంతోబ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డిసిల్వా సత్కరించారు. భారత్‌బ్రెజిల్‌ల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరిచేందుకు ప్రధానిమోడీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానంచేసింది. తనకు లభించిన ఈపురస్కారంపై ప్రధాని మోడీ మాట్లాడుతూ బ్రెజిల్‌ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానం చేసిందని, 140కోట్లమంది భారతీయులతరపున ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రధాని అన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు, బ్రెజిల్ ప్రభుత్వం, బ్రెజిల్‌దేశ ప్రజలకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2014లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధానిమోడీకి బ్రెజిల్ పురస్కారం 26వది కావడం గమనార్హం. బ్రెజిల్‌లో ఈపురస్కారాన్ని 1822లో ఆనాటి చక్రవర్తి పెడ్రో-1 ఏర్పాటుచేసారు. నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్‌క్రాస్‌పేరిట బ్రెజిల్‌లో అత్యున్నత పురస్కారంగా ఇప్పటికీ ప్రముఖులకు అందచేస్తుంటారు. గ్రాండ్‌కాలర్ బ్రెజిల్‌లో అత్యున్నత స్థాయి పురస్కారం. గతంలో అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి ఈషెన్‌హోవర్, క్వీన్ ఎలిజబెత్-2, పోప్‌జాన్‌పాల్-2, మాజీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఛార్లెస్ డి గాల్లే, అర్జంటీనా అధ్యక్షుడు జువాన్ పెరాన్, వెనిజులా మాజీ అధ్యక్షుడు హుగోచావెజ్, స్పానిష్ మాజీ రాజు జువాన్ కార్లోస్-1, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ వంటివారికి బ్రెజిల్ ప్రభుత్వం ఈ గ్రాండ్ ఆనర్‌ను ప్రధానంచేసింది.

## రొట్టెల పండుగకు

# 4 లక్షల మంది రాక

### ఎండలోనూ తగ్గని భక్తుల రద్దీ



**నెల్లూరు కలెక్టరేట్, జులై 8, ప్రభతవార్త:** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటేత్తారు. మంగళవారం సుమారు నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా భక్తులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల >>2


గేట్లు తెరచిన సందర్భంగా కృష్ణమ్మకు సారె ఇస్తున్న సిఎం చంద్రబాబు


శ్రీశైలం ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సిఎం చంద్రబాబు

# శ్రీశైలం క్రస్ట్‌గేట్లు తెరచిన సిఎం

>> నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గాన శ్రీశైలం మల్లన్న ఆలయంకు 12.40 నిమిషములకు చేరుకొనగా ఆలయ రాజగోపురం వద్ద దేవదాయశాఖ సెక్రటరీ వినయ్‌చంద్, కమీషనర్ రామచ ంద్రమోహన్, శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వా ములు ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సిఎం ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గంన మధ్యాహ్నం 2.10నిమిషములకు శ్రీశైలం జలాశయంకు చేరుకొన్నారు. అక్కడ జలాశయం ఇంజనీర్లతో, రైతులతో ముచ్చటించారు.

తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన డ్యాం పోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన, రాయలసీమ ప్రాజెక్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం మ్యాపును తిలకించి డ్యాం ఎస్ఇ శ్రీరామచ ంద్రమూర్తిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ డ్యాంపైన గంగమ్మ తల్లికి వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజలందించి సంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి జలహారతులు అందించారు. అనంతరం గంగమ్మకు సారె, రవిక, పసుపు, గాజులు, కుంకుమ, పూలు తదితర వాటితో డ్యాంకు ఇరు వైపుల గంగమ్మకు వాయనం అందించారు. అనం తరం జలాశయం స్థితిగతులపై ఇంజనీర్లతో సమీక్షించి పలుసూచనలు చేసారు. తదుపరి శ్రీశైలండ్యాం నాలుగు రెడియల్ క్రస్ట్‌గేట్ల 6,7, 8,11 నెంబర్లు గల క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది. తదుపరి అక్కడి నుండి సుండిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకోని జలహారతి విషయంపై రైతులతో, స్థానికులతో సమావేశంలో మాట్లాడారు. ముగింపు అనంతరం తిరుగుపయానం అయ్యారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించిన సిఎం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై 8, ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను మంగళవారం సిఎం చంద్రబాబు నాయుడు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆయన హెలి క్యాప్టర్‌లో సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ బారినీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బి.సి జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, ఎంపి బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, దేవదాయశాఖ సెక్రటరి వినయ్‌చంద్, కమీషనర్ రామచంద్రమోహన్, జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా, జెసి విష్ణుచరణ్, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తదుపరి అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా శ్రీశైలం మల్లన్న ఆలయం వద్దకు 12.40గంటలకు చేరుకున్నారు.

అక్కడ రాష్ట్ర ముఖ్య మంత్రికి ఆలయ సంప్రదాయంను అనుసరించి ఆలయ ఇఒ ఎం. శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. తదుపరి అర్చకస్వాములు పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్ధం ఆలయంలోకి తీసుకుపోయారు. ఆలయంలోని ప్రథమంగా రత్నగర్భగణపతిని ముఖ్య మంత్రి దర్శించుకున్నారు. తదుపరి శ్రీశైల మల్లికార్జునస్వామిని, భ్రమరాంబాదేవిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈక్రమంలోనే ఆయనందించిన రుద్రహోమం, పూర్ణాహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనాలు పల్లించగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి, దేవదాయశాఖ సెక్రటరి వినయ్‌చంద్, కమీషనర్ రామచంద్రమోహన్, శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం. శ్రీనివాసరావు శ్రీస్వామివార్ల శేషవస్త్రంతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## ప్రాణాలు తీసిన నిద్ర మత్తు!

>> స్వస్థలానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. వారి కారు మంగళవారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల సమయంలో ఉరవకొండ మండలం బూదగవి గ్రామవద్దకు రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఎగిరిపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న సాయి విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్ కారులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా సుమిత్ సునీల్ తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన చాలా సమయం తరువాత సమాచారం అందగా ఉరవకొండ పోలీసులు ఘటనా స్థలానికి తీవ్రంగా గాయపడిన సుమిత్ సునీల్‌ను 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఉదయం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**వాహనం ఢీకొని వెళ్లడంతోనే కారు బోల్తా పడిందా..?!**

కాగా కారు వేగంగా వెళుతూ బోల్తాపడిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎదురుగా వచ్చిన ఏదైనా వాహనం బలంగా ఢీకొట్టి వెళ్లిపోవడంతోనే కారు ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి రోడ్డుకు చాలా దూరంలో పడి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు కావడం కూడా ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది. సాధారణంగా అదుపుతప్పి బోల్తా పడిన వాహనం ఇంతగా దెబ్బతినడం జరుగదని కచ్చితంగా ఏదైనా వాహనం ఢీకొని వెళ్లిఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. లేదా కారే ముందు వెళుతున్న ఏదైనా వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగివుండే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.

# అండగా నేనున్నా

>> పునర్నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన ఐదు శాతం పనులు నిలిచిపోవడం జరిగిందని ఆయన మాజీ ఛైర్మన్ కృష్ణ తేజ వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జ్వరంలోనూ చిరునవ్వుతో సమస్యలు తెలుసుకున్న జగన్..**

ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల, వైఎస్సార్సీ శ్రేణుల సమస్యలను తీవ్ర జ్వరంలోనూ అలుపు లేకుండా ఓపిగ్గా వింటూ, చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసా ఇచ్చారు. ప్రజలు ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయ పరంగా ముందుకు వెళ్లామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. సాయంత్రం మూడు గంటలకు హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకి బయలుదేరి వెళ్లిపోయారు.

# నిర్మాణాల్లో జాప్యాన్ని సహించం

>> నేరుగా తనను సంప్రదించాలన్నారు. రాజధానిలో స్థలాలు పొంది నవ్వుల్ని రిరేపించిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాల్సిందేనని సిఎం తేల్చి చెప్పారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని సిఎం స్పష్టం చేశారు. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని చెప్పిన 3 సంస్థలు, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామన్న 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామన్న 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని సిఎం చంద్రబాబు తెలిపారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఎలాగో, అమరావతికి క్వాంటం వ్యాలీ అలాగని స్పష్టం చేశారు. క్వాంటం కాలిబ్రేట్ ఆవిష్కరణలతో సరికొత్త సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేసేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. మన రాష్ట్రానికి ప్రధాని మోదీ పూర్తి సహకారం ఉన్నప్పన్ సిఎం, ప్రపంచానికి మేలు జరిగేందుకు భారత్, అమెరికా కలిసి పనిచేయాలని కోరారు. క్వాంటం ఐటీ మంత్రి లోకేష్ మరింత ముందుకు తీసుకెళ్తారని అన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగానికి ఆంధ్రప్రదేశ్ అనుకూలమని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ మొత్తం ఏఐ, డీప్‌టెక్నాలజీ రంగాలదే హవా అని, ఎపీలో సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తున్నామని వెల్లడించారు. ఆగస్టు నాటికి 100 శాతం సర్వీసులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తామని స్పష్టంచేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేస్తున్నామని, ఆర్టీజీఎస్ ద్వారా అనేక సమస్యలను పరిష్కారం లభిస్తోందన్నారు. క్వాంటం కంప్యూటింగ్‌ద్వారా శ్రమ, సమయం తగ్గుతుందని, గతంలో విరివిగాదారులు ఉండేవాళ్లమని ప్రస్తుతం తయారీదారులుగా మారామన్నారు. సరైన సమయంలో సరైనవాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారని మోదీని కొనియాడారు. సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపాదనను ప్రజలపై ఖర్చు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని అని, అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనేది తన నినాదమన్న చంద్రబాబు, ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఒక ఆవిష్కర్త ఉండాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. ఏదైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురండని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతి రూ.లక్షకోట్లు పెట్టుబడులు వస్తున్నాయని గమనించాలన్నారు. పెట్టుబడులకు ముందుకు వచ్చిన సంస్థల గ్రౌండింగ్ అధికారులు సహకరించాలన్నారు. ఎపిలో అన్ని ప్రాంతాలను సమతుల్యత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల నుంచి అమరావతికి రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. జాతీయ రహదారులను అమరావతి ఓఆర్ఆర్‌కు అను సంధానం చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చతుర్దశి రా.1.35
మూల తె.4.49
వర్జ్యం : 2.52-4.32
దు.ఉ.11.47-12.39
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

మేషం: సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలో తొందరపాటు వద్దు.

వృషభం : ఉద్యోగాలలో స్థానచలనం పుంటుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలుగుతుంది.

మిథునం: బంధువులతో అనవసరంగా మాటపడాల్సిన సమయం, జాగ్రత్త అవసరం.

కర్కాటకం : ముఖ్యమైన వ్యవహారాలలో ఆలోచించి అడుగేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

సింహం: విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

కన్య: సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. నిర్ణయాలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

తుల : ఊహించని బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా వ్యాపిస్తారు.

వృశ్చికం: ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కాంట్రాక్టర్లు దక్కుతాయి.

ధనుస్సు: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

మకరం: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుతుంది.

కుంభం: ఆరోగ్య సమస్యలు ఎదురై చికిత్సలు పెట్టిన ఆర్థిక ఇబ్బందులు. ఆస్తుల డాకట జరిగే వీలుకాగా ఉంటుంది.

మీనం : రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుంటుంది. పనుల సత్ఫలితం సాగుతాయి.

– శ్రీమతి ములుగు శివకృష్ణ, కళా, హైదరాబాద్

## తోతాపురి మామిడి రైతుకు చేయూత ఇవ్వండి

>> చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తోతాపురి మామిడిని పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఏపీ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తోతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందు గానే గ్రహించి, ధర రూ.8 కన్నా తక్కువకు పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందజేయాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం క్రింద తోతాపురి మామిడిపండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12/ ఇందులో రూ.8/ ను ఫ్యాక్టరీలు / వ్యాపారులు చెల్లించగా, మిగిలిన రూ.4/ను రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం భరించనుందని, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందించాలని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రతి పాదిత పంట కోసం క్రింద ధర లోటు చెల్లింపు అమలులో కనీస మద్దతు ధరలో 50శాతంను రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు, కేంద్ర ప్రభుత్వం 100 భరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్ లోని బుందేల్ ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరు లో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేసే రైతులకు ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో మామిడిపండ్ల గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పేరుగడం మరియు ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, ధరలు గణనీయంగా పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరం ఉందన్నారు. రూ.12/ కిలో ధరకు, మొత్తం అంచనా వ్యయం రూ.780 కోట్లు అవుతుందని, ఇందులో ఫ్యాక్టరీలు/వ్యాపారులు ప్రతి కిలోకు రూ.8/ చెల్లించగా, అంచనా వ్యయం రూ.520 కోట్లు, మిగిలిన రూ.260 కోట్లు (రూ.4/ కిలోకు) ప్రభుత్వ భాగస్వామ్యంగా ఉంటుందన్నారు.

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం, రైతుల ప్రయోజనాన్ని కాపాడటానికి, ధర పతనం అయిన నేపథ్యంలో మార్కెట్ మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం రూ.260 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. మైక్రో ఇరిగేషన్ అమలు ద్వారా వ్యవసాయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఎరువుల వినియోగం, కూలీ ఖర్చుల మరియు ఇతర పెట్టుబడులను తగ్గించడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది దన్నారు. రైతులలో 78 మంది చిన్న మరియు అతి చిన్న రైతులే కాగా, మైక్రో ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు అవసరమైన 45 రైతుల వాటాను భరించలేని స్థితిలో ఉన్నారని, వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి, ఈ ఎనిమిది వెనకబడిన జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకొ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదు సంవత్సరాలలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 15 వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పథకం కింద, చిన్న మరియు అతి చిన్న రైతులకు 90 సబ్సిడీతో, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్నామన్నారు.

# కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరం

## మహిళలను అవమానపరిచే లక్ష్యం మీ డిఎన్ఎలోనే ఉంది: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై8, ప్రభాతవార్తప్రతినిధి:** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మహిళలను అవమానపరచడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఆ పార్టీ డిఎన్ఎలోనే ఉందంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతి రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైఎస్సార్సీ నేతల తీరులో మార్పు రావడం లేదని ఆయన మండిపడ్డారు. మహిళలను దూషించడం, బూతులు తిట్టడం, కించపరచడం అనేది ఆ పార్టీ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుందని విమర్శించారు. పార్టీ ఘోర ఓటమికి ఇలాంటి పోకడలు ఒక కారణమని తెలిసినా.. వారి సహజ గుణంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. చెల్లి పుట్టుకపైనా వ్యాఖ్యలు చేసిన వారి నాయకత్వంలో పని చేస్తోన్న నేతలు అంతే దారుణంగా, అసహ్యంగా మాట్లాడుతూ వారి నీచ సంస్కృతిని చాటుకుంటున్నారని వైఎస్సార్సీ నేతలపై సిఎం చంద్రబాబు మండిపడ్డారు. మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వీరు మనుషులేనా? అని ప్రశ్నించారు. ఇది రాజకీయమా? అంటూ వైసీపీ నేతల వ్యవహరిస్తున్న తీరుపై సందేహం వ్యక్తం చేశారు. ఇంత కండ కావరం పనికిరాదు, ఇంత సంస్కారం హీనంగా వ్యవహరిస్తారా ?మహిళలు, మహిళా నాయకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రణాళికా బద్ధంగా వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రతి పౌరుడు గమనించాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## విశాఖలో జిజిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం!

### 10వేల ఉద్యోగాలు కల్పించేలా ఎఎన్ఎస్ఆర్ సంస్థతో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఒయు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి ) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఎఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖపట్నంలో బిదిద్ది కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు)పై సంతకం చేసింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎఎన్ఎస్ఆర్ సంస్థ మధురవాడ ఐటి క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ ప్రతిభగల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు తిరిగిలేని మద్దతునిస్తుంది. తిరిగిలేని సంస్థ సిఇఒ లలిత్ అహూజా మాట్లాడుతూ... ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుంది, విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్ఠాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాబోయే నాలుగేళ్లలో ఏపిలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం, ఇందులో ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహానగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్ గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగుళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారుచేయాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీలదే కీలకపాత్ర, కొగ్నిజెంట్‌తో మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జీసీసీలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టిసిఎస్, కాగ్నిజెంట్‌లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించా మన్నారు.

## శ్రీవారి 'పుస్తకప్రసాదం'!

>> సనాతన ధర్మంయొక్క ప్రాధాన్యత, శ్రీవారి వైభవం, హిందూ సాంప్రదాయం, మహాపురుషుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ముద్రించిన టిటిడి పంపిణీ చేయబోతోంది. ఆలాగే తిరుమలకొండపై వైకుంఠ క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనంకోసం వేచివుండే భక్తులకు నిరంత రంగా పుస్తకాలను వితరణచేయనున్నారు. పుస్తకప్రసాదంగా 1.శ్రీవేంకటేశ్వరవైభవం, 2.విష్ణు సహస్ర నామం, 3.వేంకటేశ్వర సుప్రభాతం, 4.భజగోవిందం, 5.లలితా సహస్రనామం, 6.శివస్తోత్రం, 7.భగవ ద్గీత, 8.మహనీయులచరిత్ర తదితరపుస్తకాలను ఛైర్మన్ నాయుడు ధర్మప్రచారపరిషత్ అధికారులకు అందజేశారు.

## మరో 6 నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ

>> వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. టిసిఎస్, ఐబిఎం, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపి రాజధాని అమరావతిలో మరో ఆరునెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఐటి భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. విశాఖ మహానగరం ఐటి హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో ఇన్వెస్ట్‌ర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అవకాశాల సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఎపిలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ రోడ్ షోలో లోన్స్ ఇండియా ఎండి అంకుర్ మిట్టల్, రోల్స్ రాయ్స్ వైస్ ప్రెసిడెంట్ హరిహరన్ గణేశన్, శాక్స్ గ్లోబల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మధు నటేశన్, జెపి మెర్సీ ఇండియా ఎండి కౌశిక్ దాస్, లులూ లెమన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మైసూర్, డెల్టా ఎయిర్ లైన్స్ డైరెక్టర్ సైఫ్ అహమ్మద్ షరీఫ్, విక్టోరియా సీక్రెట్ వైస్ ప్రెసిడెంట్ వసుధారిణి శ్రీనివాసన్, నసని ఇండియా సీనియర్ డైరెక్టర్ పెద్దిరెడ్డి, ఎఎన్ జెడ్ సిఫిఓ కవిత చోడిశెట్టి, ఎల్ఎస్ఈజీ వైస్ ప్రెసిడెంట్ శివానంద ఆర్, కోటేశ్వర్, జాగ్వర్ ల్యాండ్ రోవర్ సిఈఓ లలితా ఇంద్రకంటి, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# 4 లక్షల మంది రాక

>> అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కొర్లెలు తీరిన వారు రొట్టెలను వదలడం. కొర్లెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెల కు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్లు పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, కూల్ లైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్‌మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధీకులకు అప్పగిస్తున్నారు. భక్తులు పోగొట్టుకున్న వస్తువులను అందిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 100 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధీకులకు అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటు

>> ఏర్పాటు తర్వాత రూ.80 వేల కోట్లతో పునర్నిర్మిస్తామని జలజీవన్ పనులకు కేంద్రం నుంచి ఆమోదం వచ్చేలోపు గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.26 వేల కోట్లలో మిగిలిపోయిన రూ.22 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రూ.13 వేల కోట్లతో సింగిల్ విలేజ్, మల్టీ విలేజ్ తాగునీటి పథకాల పనులకు ఇటీవల టెండర్లు పిలిచి కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఖరారు చేసింది. మరో రూ.9 వేల కోట్ల పనులకు ఇంకా టెండర్లు పిలవాల్సి ఉంది. ఇప్పటి వరకు ముందడుగు పడలేదంటే రాష్ట్ర ప్రభుత్వ వాటాకింద రూ.11 వేల కోట్లు మొదట సమకూర్చాలి. అప్పుడు గానీ కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదలయ్యే అవకాశంలేదు. ఈ నేపథ్యంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణాలు సమీకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. దీనికి రాష్ట్ర ఆర్థికశాఖ కూడా అనుమతి ఇవ్వడంతో మంత్రివర్గం ఆమోదం కోసం ప్రతిపాదిస్తున్నారు. జలజీవన్‌మిషన్ రుణం మంజూరు చేసేందుకు రెండు, మూడు జాతీయ బ్యాంకులు ముందుకొచ్చాయి. వడ్డీ వాయిదాల చెల్లింపు తదితర అంశాలపై చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీ హయాంలో కేంద్ర ప్రభుత్వం రూ.26వేల కోట్లకు పైగా విలువైన జలజీవన్ ప్రాజెక్టులు మంజూరు చేసింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50% చొప్పున నిధులు సమకూర్చాల్సి ఉన్నప్పటికీ, అప్పట్లో జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు సమకూర్చకపోవడంతో కేంద్రం కేటాయించిన నిధులో నుంచి రూ.4 వేల కోట్లకు మించిఖర్చు చేయలేకపోయారు. దాంతో చేసిన కొద్దిపాటి పనులూ ప్రయోజనం లేకుండా పోయాయి. నీటి లభ్యత లేకుండానే గ్రామాల్లో ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వడంతో అవి అలంకారప్రాయంగా మిగిలాయి. ఈ నేపథ్యంలోనే సమీపంలోని నదులు, జలాశయాలు నుంచి నీరు సేకరించి ప్రజలకు అన్ని సీజన్లలోనూ కుళాయిల ద్వారా నీరు అందించేలా కూటమి ప్రభుత్వం జలజీవన్ పనులను పునర్వ్యవస్థీకరించింది. ప్రతి ఇంటికి తమ ప్రభుత్వం మంచినీటిని అందిస్తుందని ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కేసులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

## - వైఎస్ జగన్ పర్యటనపై ఆంక్షలు - ఎస్పీ మణికంఠ చందోలు

బంగారుపాళ్యం, జులై 8 ప్రభాతవార్త: మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం ఉదయం మాజీ సిఎం, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బంగారు పాళ్యంకు వస్తున్నారని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. నిబంధనల ప్రకారం వైఎస్ జగన్ పర్యటన కొనసాగాలని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడ్తామని ఎస్పీ స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వైఎస్ జగన్ పర్యటనపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన ఆదేశాల మేరకు వైఎస్ జగన్ పర్యటన బంగారుపాళ్యంలో కొనసాగేలా వైకాపా నాయకులు, కార్యకర్తలు చూడాలన్నారు. నిర్ణయించిన ప్రదేశాల వరకే వైఎస్ జగన్‌కు ప్రభుత్వం పరంగా అనుమతి వుందని, ఇష్టానుసారంగా ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించడానికి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ అనుమతులను బేఖాతరు చేసి ఇష్టానుసారంగా ర్యాలీలు చేపడితే చట్టపరంగా పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కొత్తపల్లి వద్ద వైఎస్ జగన్ పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారని, అక్కడి నుండి రోడ్డు మార్గంలో తిమ్మోజిపల్లి-నలగాంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి మాధవనగర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ యార్డుకు వైఎస్ జగన్ చేరుకోవాల్సి వుందన్నారు. అలా కాకుండా ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వైఎస్ జగన్ పర్యటనకు వివిధ వాహనాల్లో జన సమీకరణ చేయరాదని, వైఎస్ జగన్ పర్యటనకు కేవలం 500 మందికి మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. హెలిప్యాడ్ వద్ద 30 మందికి మాత్రమే అనుమతులు వున్నాయని చెప్పారు. మార్కెట్ యార్డుకు చేరుకున్న వైఎస్ జగన్ మామిడి రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను తెలుసుకోవచ్చునని చెప్పారు. అలాగే వైఎస్ జగన్ పర్యటించే రోడ్డు మార్గంలో కొందరు మామిడికాయల కుప్పలు వేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి ప్రయత్నిస్తే వారిపై పోలీసు కేసులతో పాటు రౌడీ షీట్లు నమోదు చేస్తామని హెచ్చరించారు. వైఎస్ జగన్ పర్యటన కోసం 500 మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పలమనేరు డిఎస్పీ ప్రభాకర్, బంగారుపాళ్యం సిఐ కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరం : డిప్యూటీ సిఎం పవన్

విజయవాడ, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి: నెల్లూరు జిల్లా కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాంగ్రెస్‌పార్టీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించారు. ఎంఎల్ఏ ప్రశాంతిరెడ్డిపై నల్లపు రెడ్డి కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్"ఎక్స్' సామాజిక మాధ్యమం వేదిక తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైకాంగ్రెస్ నాయకుల్లో రాను. రాను విలువలు దిగజారుతున్నా యన్నారు. మహిళలపై సభ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచేలా మాట్లాడారని మండిపడ్డారు. 'మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు అల వాటుగా మారింది. ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకర మైనవి. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేస్తారా? మహిళలను కించపర చడాన్ని ప్రజాస్వామికవాదులంతా ఖండిం చాలి. మహిళల గౌరవానికి భంగం కల్గిస్తే చట్టప్రకారం చర్యలుంటాయి. శాసనసభలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేయడంతో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు. మహిళా సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుంది' అని వ్యాఖ్యానించారు.

## పాల ట్యాంకర్‌ను ఢీ కొట్టిన కారు, తల్లి, కుమారుడు మృతి .. మరొకరికి పరిస్థితి విషమం



చంద్రగిరి, జులై 8 ప్రభాతవార్త: పాల ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టిన ప్రమాదంలో తల్లి తనయుడు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా వున్నది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ వద్ద మంగళవారం ముందు వెళుతున్న పాల ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. విజయవాడకు చెందిన కోటేశ్వర్ రావు తన భార్య పద్మావతి, అక్క హేమలత, కుమారుడు జస్వంత్ సాయితో కలసి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తమిళనాడులోని తిరువణ్ణామలై (అరుణాచలం) వెళుతుండగా తొండవాడ వద్ద ప్రమాదవశాత్తూ ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కోటేశ్వర్ రావు భార్య పద్మావతి (38) అక్కడికక్కడే మృతి చెందినది. తీవ్రంగా గాయపడిన జస్వంత్ సాయిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అదేవిధంగా హేమలత పరిస్థితి విషమంగా వున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినగా, డ్రైవింగ్ సీట్‌లో వున్న కోటేశ్వర్ రావుకు ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. కాగా కోటేశ్వర్ రావు విజయవాడలోని చిట్టినగర్, పెనుబాక వారి వీధికి చెందిన వారుగా గుర్తించారు. సమాచారం అందుకున్న ఇన్‌చార్జ్ సిఐ ఇమ్రాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిఆర్డిఏ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

విజయవాడ, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజారాజధాని అమరావతిలో ఏపీ సిఆర్డిఏ సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాంతో పాటు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు జరగనున్నాయి. ఈ మేరకు సిఆర్డిఏ ఒక ప్రకటన జారీ చేసింది. ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తుళ్లూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో, ఈ నెల 11వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు యర్రబాలెంలోని అర్బన్ హెల్త్ సెంటర్(గేబిద) లో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరాలలో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు సిబ్బంది సేవలందిస్తుంది. కావున అమరావతి పరిసర ప్రాంతవాసులు ఈ శిబిరానికి హాజరై వైద్య బృందం సేవలను వినియోగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేసింది

# భక్తుల అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యత

## - సాంకేతికత సహాయంతో సకాలంలో శ్రీవారి దర్శనం - కదిలిన టిటిడి యంత్రాంగం



తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి: ఆపదమొక్కులవాడా గోవిందా... అనాధరక్షక గోవింద నినాదాలతో తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తులకు సాంకేతికత సాయంతో నిర్ధేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. తిరుమలేశుని దర్శనార్థం టిటిడి జారీచేస్తున్న పలు రకాల దర్శనాల్లో సర్వదర్శనం, సమయ నిర్ధేశిత దర్శనం(ఎస్ఎస్‌డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం(ఎస్‌ఇడి) దివ్యదర్శనం మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, ఆయా భక్తులకు సాంకేతికత (టెక్నాలజీ)సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మంగళవారం "వార్త" పత్రిక ప్రధానపేజీలోఅభిప్రాయసేకరణతో రుమలలో మెరుగైన సేవలు -తిరుమలేశుని దర్శనంలో మార్పులు రావాలి"అనే కథనంపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పందించారు. భక్తుల సమస్యలు, వారి అభిప్రాయాలను టిటిడి అధికారులకు ప్రత్యక్షంగా తెలుసుకున్న అనుభూతి కలిగించిన 'వార్త'పత్రిక అంశంపై మంగళవారం ఇఒ ,అదనపు ఇఒ ఇతర ముఖ్య అధికారులతో సమావేశమయ్యారు. టిటిడిలో ఐటి విభాగం నిర్వహణలో కీలకంగా ఉన్న టిసిఎస్ ప్రతినిధులు, ఐటి అధికారులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు దేవదేవుని దర్శనానికి క్యూలైన్లలో చేరుకున్నప్పటి నుండి దర్శనం అయ్యేవరకు సాంకేతికత ఉపయోగించి స్వామివారి దర్శనం సులభతరం చేయించే అంశానికి పంబంధించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నిర్ధిష్ట నిర్ణయానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, ఐటి విభాగం ప్రతినిధులు తరచూ సమావేశాలు నిర్వహించి, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు. టిటిడిలో ఇప్పటివరకు ఉన్న విధానంలో టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖగుర్తింపు పద్ధతి ద్వారా భక్తులను నిర్ధారించే మరింత సమయాన్ని ఆదాచేసే విషయంపై పరిశీలిం చాలన్నారు. భక్తులు క్యూలైన్లో ప్రవేశించనప్పటి నుండి కంపార్టుమెంట్లలో ఎంతసయం ఉంటున్నారని, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోందని, ఆలయం నుండి వెలుపలకు రావ డానికి ఎంత సమయం పడుతోందన్నారు.

## 11న చిక్ జాజూర్ ప్యాసింజర్ రద్దు

గుంతకల్లు రైల్వే, జులై 8, ప్రభాతవార్త గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్‌తో పాటు తిరుపతి-కదిరి దేవరపల్లి- తిరుపతి మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 11న రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని సోమలాపురం- రాయ దుర్గంల మధ్య కి.మీ 38.803వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న బద్నాహాళ్ళు క్రాసింగ్ స్టేషన్‌లో ఈ నెల 11న ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు యుద్ద ప్రాతిపదికన ఇంజనీరింగ్ పనులు చేపట నున్న ందున ఈ నెల 11న గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులతో పాటు ఈ నెల 10న తిరుపతి నుంచి కదిరిదేవరపల్లికి బయలుదేరే నెంబర్ 57405పాసింజర్ రైలును ఈ నెల 11న గుంతకల్లు వరకు మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు. 57405/06 గుంతకల్లు-కదిరిదేవరపల్లి- గుంతకల్లు మధ్య తిరిగే 57405/06 రైలుసర్వీసులను పాక్షికంగా రద్దు చేయడంతో ఈ రైళ్ల ఈ నెల 11న గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

# క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

## - ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు - హైకోర్టులో నేడు విచారణ

విజయవాడ, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కుంభకోణం కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష పిటీషన్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి(ఏ39) ఉపసం హరిం చుకున్నారు. సిఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, నిందితుల జాబితా నుంచి తన పేరును తొలగించాలని, కేసులో తనను నిందితుడిగా పేర్కొంటూ సాక్షిగా విచారణకు రావాలని దర్యాప్తు అధికారి నోటీసు ఇవ్వడం చెల్లదంటూ హైకోర్టులో మోహిత్‌రెడ్డి క్వాష్ పిటీషన్ దాఖలు చేసారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల జరిగిన విచారణలో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అతని తరపు సీనియర్ న్యాయవాది పి.నాగేశ్వరారవు అభ్యర్థించగా, ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి నిరాకరించారు. అరెస్ట్‌పై ఆందోళన ఉంటే ముందస్తు బెయిలు పిటీషన్ వేసుకోవాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డి మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి :మంత్రి లోకేష్

విజయవాడ, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూపు ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్ లతో మంత్రి లోకేష్ బెంగుళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది, సుమారు రూ.65వేల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్ గా మారుతోంది. రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయి. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వివిధ సంస్థలు 9.5లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన ఎపి రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి. ప్లగ్ అండ్ ప్లే మోడల్ ప్రిబిల్డ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు దేశంలో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కంపెనీల్లో ప్రెస్టేజ్ గ్రూప్ ఒకటి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, ముంబై, మంగళూరు, గోవా, ఢిల్లీవిధిలి సహా 13 ప్రధాన భారతీయ నగరాల్లో ప్రెస్టేజ్ గ్రూప్ బలమైన ఉనికిని కలిగి ఉంది. ఈ కంపెనీ సుమారు 180 మిలియన్ చదరపు అడుగుల అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని కవర్ చేస్తూ 350 కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. ప్రస్తుతం 56 ప్రాజెక్టులు భవిష్యత్ అభివృద్ధికి పైప్ లైన్ లో ఉన్నాయి. భారతదేశంలో సీఆర్ఐఎస్ఐఎల్ డిఎ 1+ రేటింగ్‌ను అందుకున్న ఏకైక రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థ ప్రెస్టేజ్. మంత్రి లోకేష్ వినతిపై ప్రెస్టేజ్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

# హైదరాబాదులో వైయస్సార్ మెమోరియల్ ఏర్పాటు చేయాలి

## కోట్ల మంది జీవితాలలో వెలుగు నింపిన వైయస్సార్, సోనియా, రాహుల్, రేవంత్ లకు లేఖల ద్వారా విజ్ఞప్తి : ఎపి పిసిసి చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి




పులివెందుల, జులై 8, ప్రభాత వార్త: హైదరాబాద్ లో వైయస్సార్ అభిమానుల కోసం వైయస్సార్ మెమోరియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఏపీ సీపీపీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కోరారు. మహానేత వైయస్సార్ 76 వ జయంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైయస్సార్ సమాధి వద్ద ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల మీడియా తో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా రెండు సార్లు పని చేశారనీ రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకమయ్యారు అని, పరిపాలన, పథకాలతో కోట్ల మందిని అభిమానులుగా చేసుకున్నారు అని ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్, జలయజ్ఞం లాంటి పథకాలు మార్క్ పథకాలను ఆయన ప్రవేశ పెట్టారని, మాట తప్పక పోవడం ,మడిమ తిప్పక పోవడం ఆయన నైజం అని అందుకే వైయస్సార్ చనిపోతే ఆయన వెనకాలే 700 మంది ప్రాణాలు వదిలారనీ వైయస్సార్ మరణం తరువాత అభిమానులు ఆకాంక్ష కోసం హైదరాబాద్ లో మెమోరియల్ పార్క్ ఏర్పాటు కలగానే మిగిలింది అన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అందుకే సోనియాగాంధీ, రాహుల్ లకు , సీఎం రేవంత్ రెడ్డి లకులేఖ ద్వారా హైదరాబాద్ లో మెమోరియల్ ఉండాలని విజ్ఞప్తి చేశా అన్నారు. వైయస్సార్ జయంతులకు, వర్ధంతులకు అభిమానులు నివాళులు అర్పించేందుకు మెమోరియల్ పార్క్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ విజయమ్మ,పి సి సి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గం సమన్వయకర్త ఇర్ఫాన్, అలాగే జమ్మలమడుగు మరియు కమలాపురం మరియు మదనపల్లి, పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కవచ సమర్పణతో ముగిసిన గోవిందరాజుని జ్యేష్టాభిషేకాలు



తిరుమల, జులై ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యం లోని తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు జరిపించిన జ్యేష్టాభిషేకాలు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు ఉత్సవ మూర్తులకు కవచసమర్పణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు వేదోక్తంగా శతకలశస్నపనం, మహాశాంతిహోమం, తిరుమంజనం, సమర్పణ, కవచప్రతిష్ట, ఆరగింపు, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోష వినిపించారు. ఆ తరువాత శాత్తుమొర, ఆస్థానం వేడుకగా జరిగాంది. మధ్యాహ్నం స్వామిఅమ్మవార్లకు కవచ సమర్పణ చేశారు. అంతకుముందు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో ,పండ్లరసాలతో ఉత్సవర్లను అభిషేకించారు. సాయంత్రం ఉభయనాంచారులతో కలసి గోవిందరాజస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఓ విఆర్ శాంతి, ఏఇఒ మునికృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు మంచి సేవలుఅందుతున్నాయి తెలంగాణ ఎస్సీ, ఎస్టీకమిషన్ చైర్మన్



తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, ప్రజలంతా అన్ని విధాలా సంతో షంగా ఉన్నారని తెలంగాణ ఎస్సీ ఎస్టీకమిషన్ చైర్మన్ బక్కివెంకటయయ్య, సభ్యులు నవీన్, రాంబాబునాయుడు, దేవి తెలిపారు. తిరుమ లేశుని దర్శనాలలో తెలంగాణ ప్రజలకు టిటిడి మంచి అవకాశం కల్పించి దేవుని దర్శనాలు చేయి స్తుండటం అభినందనీయమన్నారు. రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు వెంకటయ్య తెలిపారు. సభ్యులతో కలసి ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకు న్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్యమత ఆచరణ ఆధారాల ఎఫెక్ట్ ! టిటిడిలో ఎఇఒ రాజశేఖర్‌బాబుపై వేటు

తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి: హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో హిందూ మతం ఆచరిస్తానని ఉద్యోగంలో చేరి అన్యమత ఆచారాలు, ప్రార్థనలు చేసుకుంటున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి(ఎఇఒ)ఏ.రాజశేఖర్‌బాబు పై టిటిడి వేటువేసింది. ఆయనను సస్పెండ్ చేస్తూ మంగళవారం టిటిడి ఇఒ శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. శ్రీవారి భక్తులు సమర్పించుకుంటున్న కానుకల రూపంలో దేవుని ఖజానానుండి జీతాలు తీసుకుని ఆయన ప్రతి ఆదివారం తిరుపతి జిల్లా పుత్తూరులోని స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. టిటిడికి అందిన సమాచారంతో టిటిడి ఉద్యోగిగా ఉన్న ఆయన సంస్థ ప్రవర్తనానియమావళి పాటించలేదని భావించడమేగాక హిందూ ధార్మికసంస్థకు ప్రాతినిథ్యం వహించే అధికారిగా ఉండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని తేల్చారు. అన్యమత ప్రార్థనల్లో పాల్గొంటున్నారనే ఆరోపణలపై టిటిడి విజిలెన్స్ విచారణ చేపట్టి సమగ్ర నివేదికను, ఇతర ఆధారాలను సేకరించారు. పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతోబాటు ఆయనను తక్షణమే సస్పెండ్ చేసినట్లు టిటిడి వెల్లడించింది.

## తిరుమలలో డిజిటల్ చెల్లింపులు సులభతరం చేయాలి - కౌంటర్‌ల తనిఖీల్లో ఇఒ శ్యామలరావు



తిరుమల, జులై 8 ప్రభాత వార్త ప్రతి నిధి: దేశ విదేశాల నుండి దేవదేవుడు తిరుమల శ్రీవేంకటే శ్వర స్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా సేవలందుకునే విషయంలో డిజిటల్ చెల్లింపులు అమల య్యేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఆలయానికి ఎదు రుగాఉన్న బంగారు.వెండి డాలర్ల విక్రయ కేంద్రాల్లోని కౌంటర్లలో జరుగుతున్న అమ్మకాలు, భక్తులు డిజిటల్ చెల్లింపులను ఆయన పరిశీలించారు. డిజిటల్ చెల్లింపులను టిటిడి పెద్దఎత్తునప్రోత్సాహమిస్తోందని, ఈ చెల్లింపులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న కొబ్బరికాయల కౌంటర్‌వద్ద డిజిటల్ చెల్లింపులకు నెట్‌వర్క్ సక్రమంగా లేదనే ఫిర్యాదుఅఉఉన్నాయన్నారు. దీన్ని సరిచేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి ఆదేశించారు. డాలర్ల విక్రయ కౌంటర్ వద్ద భక్తులు సాఫీగా, సులభంగా కొనుగోలుచేసేలా చూడాలన్నారు. తిరుమలకు వచ్చిన భక్తుల రద్దీ పెరిగిన సమయంలో సేవలను సులభంగా అందించాలని ఇఒ శ్యామలరావు అధి కారులను ఆదేశించారు. తిరుమలలో లడ్డూవితరణశాలతోబాటు ఆలయానికి ఎదురుగా ఉన్న బం గారు. వెండి డాలర్ల విక్రయాలు కేంద్రాన్ని, అగరబత్తీలు, పుస్తకవిక్రయ కేంద్రాన్ని ఇఒ తనిఖీ చేశారు. భక్తులకు అందిస్తున్న సేవలు గమనించారు. మెరుగ్గాసేవలందించాలని ఆదేశించారు.

## భగవంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

### రేమాండ్స్‌అధినేత గౌతమ్‌సింఘానియా

తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సేవాకార్యక్రమాలకు శక్తిని చ్చారని, దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘా నియా తెలిపారు. తిరుమలలో టిటిడి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT NO. 32-33/EE/R&B/VZM/2025-26 తేది: 03.07.2025
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో 2 పనుల కొరకు టెండరు పిలువబడినది. 2 పనుల విలువ: రూ.15.00 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 24.07.2025, సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం.
DIPR.NO. 16923/CL/ADVT/1/1/2022-23 తేది: 08.07.2025

9-7Pg6exHMNWJQE.qxd:9-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1



# ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసేందుకు మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తున్నారు: మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, జూలై 8 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ బ్రాండ్ ను దెబ్బతీసేందు కోసం మాజీ ముఖ్య మంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర ఫైనాన్స్ మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. ఆయన మంగళవారం ప్రభుత్వ సమాచార ప్రచార కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నదంటూ గగ్గోలు పెడుతున్నారు, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను అధ్వాన్నం చేసిన జగన్ మాట్లాడుతున్న విధానం చోద్యంగా ఉందన్నారు. ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ఖజానా మరియు ప్రజలపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తున్నట్లు నటిస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు ప్రజలు తమకు ఓట్లు వేయలేదనే అక్కసుతో ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకునేందుకు పరోక్షంగా ప్రయత్నిస్తున్నారు రాష్ట్రాభివృద్ధికై ఏపిఎండిసి ద్వారా రూ.9 వేల కోట్ల మేర ఋణా తెచ్చేందుకు ప్రభుత్వం జి.ఓ. నెం.32 ను ఈ ఏడాది మార్చిలో జారీ చేసినప్పటి నుండి ఆ ఋణం రాకుండా అడ్డ పడేందుకు యత్నం చేశారు. జర్మనీలో పనిచేస్తున్న విప్రో ఉద్యోగి ఉదయ భాస్కర్ అనే అతనితో బాంబే మార్కెట్లోని పెట్టుబడిదాలు అందరికీ పెటు ్టబడులు పెట్టవద్దు అంటూ దాదాపు 200 మె యిల్స్ పంపించారు. వారి పార్టీకి చెందిన రాజ్య సభ సభ్యులు మరియు ఫైనాన్సు స్టాండింగ్ కమిటీ సభ్యులతో కేంద్ర ప్రభు త్వానికి /ఆర్.బి.ఐ.కి / సెబీ కి కంప్లైంట్స్ పెట్టించారు, వారి పార్టీ సభ్యులు లేళ్ల అప్పరెడ్డితో హైకోర్టులో పిల్ వేయించారు గతంలో వారు ప్రవేశ పెట్టిన డైరెక్టు డెబిట్ మెకా నిజమ్ తప్పని గగ్గోలు పెడుతూ ఎంతో రాద్ధాంతం చేశారు, కానీ ఈ విధానాన్నే దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్నారు ఇన్ని చేసినప్పటికీ ఆర్.బి.ఐ., సెబీ వారు క్లియరెన్సు ఇవ్వడంతో పెట్టుబడిదారులు ఓవర్ గా సబ్ స్క్రైబ్ చేయవన్నారు.

# ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలి



## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### - ప్రసన్న వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

**నెల్లూరు క్రైమ్, జూలై 8, ప్రభాతవార్త :** రాజకీయంగా తనను ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి జిల్లా అడిషనల్ ఎస్ పి సి హెచ్ సౌజన్యకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ప్రసన్నకుమార్ రెడ్డి హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. ఆయన చేసిన అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీ కొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారని గుర్తు చేశారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్న పై చట్టపరంగా ఎదుర్కుంటానన్నారు. ప్రజలు కూడా ఇటువంటి వ్యక్తులను ప్రజా జీవితంలో నుండి బహిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి ,నెల్లూరు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులు వున్నారు.

# వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త -వైద్యం** ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన సంఘీభావం ప్రకటిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప వ్యక్తిగత దూషణలు తగదన్నారు. మహిళా ఎమ్మెల్యేను ఉద్దేశించి ప్రసన్న మాట్లాడిన మాటలు సంస్కార రహితంగా ఉన్నాయన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడైన ప్రసన్న దిగజారుడు వ్యాఖ్యలు ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. సభ్యతా సంస్కారాలు లేని ప్రసన్న లాంటి నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

# వైసిపి నాయకులకు మహిళలంటేనే ద్వేషం

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండించిన మంత్రి నారా లోకేష్



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త-వైద్యం** తల్లి, చెల్లిని తరిమేసిన అధినేత జగన్‌రెడ్డి గారిని వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్టున్నారన్నారు మంత్రి నారా లోకేష్. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న వ్యక్తి గత దూషణలు చేయడం బాధకరమన్నారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదు.. కనీస ఇంగితజ్ఞానం ఉండాలని ప్రసన్నకు ఆయన హితవు పలికారు. మహిళల జోలికి వచ్చినా, ఆడ వారిపై అవాకులు చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదు.. మహిలలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రసన్న లాంటి సంస్కారహీనుల వ్యాఖ్యలు ప్రజా స్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు మంత్రి నారా లోకేష్.

# ప్రశాంతిరెడ్డిపై వైసిపి మాజీ ఎమ్మెల్యే నీచమైన వ్యాఖ్యలు చేయడం దారుణం : మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను మంత్రి నారాయణ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడటం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని మంత్రి నారాయణ అన్నారు.

# దేశంలో ఏ సిఎం చేయలేనంత మంచి చేసిన నేత వైఎస్సార్

## వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత మంచి చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అంటూ వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి కొనియాడారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని ఆయన విగ్రహానికి వైకాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు, ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. .సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా భావించి పాలనే అందించారు వైఎస్ అన్నారు...ఉచిత విద్యుత్‌తో ఎంతో మంది రైతులు మేలు పొందాలరు. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో వైఎస్సార నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదవాడికి విద్య, వైద్యం, అందుబాటులోకి వైఎస్సార్ తెచ్చారన్నారు. దేశం లోనే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ .ఫీజురీయంబర్స్‌మెంట్ వల్ల ఎంతో మంది విద్యావంతు లయ్యారు... విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇవన్ని తీసుకుని వచ్చింది రాజశేఖరరెడ్డి అన్నారు. పజలకు మేలైన సంక్షేమం అందించారు కాబట్టి వైఎస్సార్ అందరి గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ఇక, రెండు పర్యాయాలు కాంగ్రెస్‌ను జాతీయస్థాయిలో నిలబెట్టింది వైఎస్సారే అన్నారు వైవీ సుబ్బారెడి ...వైఎస్సార్ ఆశయాల సాధన కోసం ఏర్పాటైన పార్టీ వైసీపీ...తండ్రి పాలనను మరిపించేలా సంక్షేమం అందించిన నాయకుడు వైఎస్ జగన్ అని అభివర్ణించారు. తండ్రి నాలుగు అడుగులు వేస్తే...కొడుకుగా జగన్ 10 అడుగులు ముందుకు వేశారన్న ఆయన...విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందరికీ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ కాలేజీలను తెచ్చారు. రైతే రాజులా ఉండాలని వైఎస్సార్, జగన్ పాలన అందించారని గుర్తు చేశారు. అయితే, కూటమి పాలనలో అరాచకం కొనసాగుతోంది. కక్ష సాధింపుకే అధికారాన్ని వాడుకుంటున్నారు. అన్ని వర్గాల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కూటమి అరాచకాలను తిప్పి కొట్టేలా పోరాడుదాం...మళ్ళీ వైసీపీ అధికారం లోకి తెచ్చుకుందాం అని పిలుపునిచ్చారు వైవీ సుబ్బారెడ్డి. మరో వైపు వైఎస్సార్ ఎంతో మహోన్నతమైన వ్యక్తి...ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి వైఎస్సార్ అండగా ఉండేవారు.. .నేనున్నాను అనే ధైర్యం అందరిలోనూ కల్పించిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు.

# గ్రూప్-1 అక్రమాల కేసులో నిందితుడు మధుసూదన్‌కు బెయిల్

### - ప్రతి ఆదివారం దర్యాప్తు అధికారి(ఐఓ) ముందు హాజరుకావాలి

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు నిధుల దుర్వినియోగం కేసులో రెండో నిందితుడు, క్యామ్‌సైన్ మీడియా సంస్థ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూధన్‌కు హైకోర్టు షరతులతో బెయిలు మంజూరు చేసింది. న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడి ్డ సోమవారం ఈ మేరకు తీర్పు ఇచ్చారు. విజయవాడ కోర్టులో రూ.25వేల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. అభియోగపత్రం దాఖలు చేసే వరకు ప్రతి ఆదివారం దర్యాప్తు అధికారి(ఐఒ) ముందు హాజరుకావాలని మధుసూధన్‌కు స్పష్టం చేశారు. మూల్యాంకనంలో అక్రమాలపై విజయవాడ లోని సూర్యారావుపేట పోలీసులు నమోదు చేసిన కేసులో రెగ్యులర్ బెయిలు కోసం మధూధన్ హైకోర్టులో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. ఇటీవల వాదనలు పూర్తి కావడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి. సోమవారం నిర్ణయాన్ని ప్రకటించారు. ఏపీపీఎస్సీ తో చేసుకున్న ఒప్పందం లోని నిబంధనలకు అనుగుణంగానే మధుసూధన్ పనులు నిర్వహించారన్నారు. వైద్య నివేదికలు, కేసు లోని వివరాలను పరిగణనలోకి తీసుకొని బెయిలు మంజూరు చేస్తుననట్లు పేర్కొన్నారు.

# వ్యవసాయ ఫీడర్లకు 9 గంటల విద్యుత్ సరఫరా

## వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన సరఫరా

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



**విజయవాడ, జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన , నిరంతరాయ విద్యుత్ సరఫరా కు అన్ని చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సి ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఏపీఈపీడీసీఎల్ , ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా గురించి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ పృథ్వి తేజ్, ఏపీఎస్పీడీసీఎల్ సిఎండీ కే సంతోష రావు, ఏపీట్రాన్స్కో గ్రిడ్ డైరెక్టర్ ఏకేవీ భాస్కర్ లతో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ , విద్యుత్ సరఫరాలో ఏవైనా అంతరాయాలు తలెత్తితే తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , విద్యుత్ అంతరాయాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. . సర్వీస్ వైర్ (కండక్టర్ ) వల్ల ఏమైనా సమస్యలు తలెత్తితే సర్వీస్ వైర్లు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకసారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటే మళ్ళీ అదే సమస్య పునరావృతం కారాదని సూచించారు. ఎక్కడైనా పవర్ కండక్టర్ తెగిపోతే... ఎందుకు కట్ అయ్యిందో తెలుసుకోవాలని, అలాగే పాత కండక్టర్లను గుర్తించి వాటిని మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలానికి గ్యాంగ్ లను ఏర్పాటు చేసి జంపర్లు , హాంగింగ్ వైర్లు , లో వోల్టేజ్ సమస్యలను వెంటనే గుర్తించి తక్షణం పరిష్కరించి నిరంతర విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధులు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అవుతున్నారని , ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా కు సంబంధించి ఏదైనా సమస్య విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటి ప్రరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సిఎండీ మొదలుకొని , లైన్ మెన్ వరకు అందరు అప్రమత్తంగా ఉంటూ తక్షణం విద్యుత్ సమస్యలు పరిష్కరించి వినియోగదారుల సంతృప్తి స్థాయి మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకోవాలని సిఎస్ కె విజయానంద్ ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో పని చేసే విద్యుత్ సిబ్బంది పెన్షన్ పంపిణి రోజు మాత్రమే ఆ విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మిగిలిన సమయాల్లో విద్యుత్ సంబందించిన సేవలకు ఉపయోగించుకోవాలని సిఎస్ సిఎండీలను ఆదేశించారు.

# కోవూరులో కదం తొక్కిన మహిళలు

## - ప్రసన్నను అరెస్టు చేయాలని డిమాండ్




**కోవూరు జూలై 8 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కోవూరు నియోజకవర్గ మహిళాలోకం భగ్గుమంది. ఈ మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా మహిళలు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్లకార్డులు పట్టుకుని ప్రసన్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి , సంక్షేమం తప్ప నీచ రాజకీయాలు తెలియవన్నారు. కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని.. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న పత్రికల్లో రాయలేని భాషను మాట్లాడడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తమవంతుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న వేమిరెడ్డి దంపతులకు ఇటువంటి చౌకబారు విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు మరలా చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే మహిళల చేతుల్లో మాజీ ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా వారు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రసన్నకుమార్‌రెడ్డి గురించి జిల్లాలోనే కాదు.. రాష్ట్రంలో కూడా అతని గురించి ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అటువంటి వ్యక్తి ఇటువంటి మాటలు మాట్లాడడం సరైనది కాదని, ఇప్పటికే కోవూరు నియోజకవర్గ ప్రజలు అతనిని భారీ మెజార్టీతో ఓడించినా నేటికీ బుద్ధి రాలేదన్నారు. ఈర్యాలీలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, నేతలు బాల రవి, సుధాకర్, వెంకట్, అమరేంద్రరెడ్డి, వీరేంద్రనాయుడు, హరి, వెంకట రమణమ్మ, వనమ్మ, రాఖీ, శ్రీనివాసులు నాయుడు, సీహెచ్ పెంచలయ్య, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, పెద్ద ఎత్తున మహిళా నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

# రాయలసీమలో సామాజిక న్యాయం జరగాలి!

## - అమరావతిలో జరిగే ఉద్యోగ నియామకాల్లో ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలి

## - రాయలసీమ ప్రజావేదక చర్చా వేదికలో వక్తలు!



సమావేశంలో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం బాషా

**అనంతపురం, జూలై 08 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమ ప్రాంతంలో సామాజిక న్యాయం చేయాలని మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.ఎం.బాషా పేర్కన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రాయలసీమ సమస్యలపై ప్రజా ఉద్యమ కారుడు పసలూరి ఓబిలేసు అధ్యక్షతన చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఎం.బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 14న పసలూరి ఓబిలేసు ఆధ్వర్యంలో రాయలసీమ ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో స్థానికంగా ప్రజా సంఘాలు, మేధావుల సూచనలు, సలహాలు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. తర్వాత మిగతా రాయలసీమ జిల్లాలో కూడా ఇలాంటి సభలు ఏర్పాటు చేసి అందరి సూచన , సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రాయలసీమలో సామాజిక న్యాయం జరగాల్సిన ఆవశ్యకత చాలా వుందాన్నారు. తన సామజిక ఉద్యమ చరిత్రలోమొదటి సారి సామాజిక రాయలసీమ అంశం చర్చకు వచ్చిందన్నారు. ఇది ఎంతో శుభదాయం, ఆయా వర్గాలు ప్రజాక్షేత్రం రావాల్సిన అవసరం వుంది, ఈ నేరు సందర్భానుసారంగా ఆనంద పడుతున్నానన్నారు. గతం ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ ప్రభుత్వరంగంలో మంజూరు చేసిందని, ఆ కాలేజిలు నిర్మాణ దశలో వున్నాయని వాటిని ప్రైవేట్ రంగాలకు అప్పగించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఏదైనా విధానాల విషయంలో ఒకే రకంగా ఉండాలన్నారు. చివరికి మెడికల్ సీట్లు అడ్మిషన్లు కూడా అవసరం లేద కేంద్ర ప్రభుత్వాని ఉత్తరం రాయడం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు తను ఎన్నడూ చూడలేన్నారు. దేశంలో అన్ని ఐఐటి లోనూ రిజర్వేషన్లు వున్నాయని, తిరుపతి ఐఐటిలో రిజర్వేషన్ లేక పోవడం వెనక వున్న కుట్ర ఏమని ప్రశ్నించారు. అదే విధంగా అమరావతి రాజదానిలో జరిగే ఉద్యోగ నియామకాలలో రాయలసీమ అభ్యర్థులకు అన్యాయం జరిగే ప్రమాదం వుంద్నారు. అమరావతి రాజదాని పరిధిలో జరిగే ఉద్యోగ నియామకాలకు ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు వ్యవసాయం, సాగునీరు లాంటి అంశాలపై రాయలసీమ ఉద్యమాలు జరిగాయని, సామాజిక అంశాలు కూడా చర్చ చేయాలని, వాటి కోసం పోరాడాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ను రాయలసీమకు తరలించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజిలను ప్రభుతమే కొనసాగించాలన్నారు. రాచేపల్లి లెదర్ పరిశ్రమను తక్షణం ప్రారంభించాలన్నారు. ఎస్ సి, ఎస్ టి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి పరిశ్రమలలో స్థానికులకు 60 శాతం ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సహజన ఖనిజ వనరుల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వలసన నివారణ కోసం ఉపాధి హామీ పథకం ఏడాది పొడవునా కొనసాగించి, కనీస వేతనం ద్వారా రోజుకు రూ 500 కూలీ నిర్ణయుంచాలని డిమాండ్ చేశారు. స్థానిక చెరువులు, నీటి కుంటలలో ఉపాధి హామీ పథకం ద్వార పూడిక తీసి, భూగర్భ జలాలను కాపాడలన్నారు. వీటితో పాటు తుంగభద్ర కృష్ణా జలాలలో మన వాటా కోసం పోరాడాలన్నారు. హెచ్ ఎల్ సి నీటి వినియోగం కోసం సమాంతర కాలువ అనివార్యమన్నారు. హంద్రీ నీవా కాలువకు సిమెంట్ నిర్మాణాలు చేస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జిలాలు అడుగంటిపోతాయని, కాలువల కోసం భూములు త్యాగం చేసిన రైతుల అన్యాయం చేయవద్దని సూచించారు. కరువు నివారణలో భాగంగా 20 శాతం భూములను పచ్చ బయళ్లుగా ఏర్పాటు చేసి పశులు, గొర్రెలకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. వీటి నుంచి పాడి పరిశ్రమ, గొర్రెలు, మేక పంపకం ద్వార ఉపాధి మెరుగుపడి వలసలు తగ్గితాన్నారు.

# ప్రభుత్వ వైద్యులు అవినీతికి పాల్పడితే కొరడా!

## వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్




డిసిహెచ్‌యస్‌లు, డిఎంహెచ్వోల శిక్షణా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా ఆరోగ్య సేవల సమన్వయాధికారుల(డిసిహెచ్‌యస్‌ల) పనితీరులో మార్పురావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రెండు నెలల క్రితం డిసిహెచ్‌యస్‌లు, డిఎంహెచ్వోల సమీక్షా సమావేశంలో పలు కీలకాంశాల్ని గమనించానని, వాటిని సరిచేసేందుకు శిక్షణివ్వాలని భావించామని మంత్రి తెలిపారు. జిల్లాల్లో టీంను లీడ్ చేసే లీడర్లుగా జిల్లా అధికారులు ఎదగాలన్నారు. తాడేపల్లిలోని సెకండరీ హెల్త్ డైరెక్టర్ కార్యాలయంలో 26 జిల్లాల డిసిహెచ్‌యస్‌లకు నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి ప్రారంభించారు. సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ రూపొందించిన సమగ్ర యాప్ ను మంత్రి ఆవిష్కరించారు. డిసిహెచ్‌యస్‌లను ద్దేశించి మంత్రి మాట్లాడుతూ అవినీతిని ఏమాత్రం సహించేదిలేదన్నారు. సమన్వంతో పనిచేయడం ద్వారా వైద్యసేవల్లో ఆశించిన మార్పు తీసుకురావాలని, డిసిహెచ్ యస్ లుగా మీమీ బాధ్యతలకు పూర్తి న్యాయం చేయాలని, డిసిహెచ్ యస్ ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మంత్రి సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించడం వల్ల వాస్తవ పరిస్థితుల్ని తెసుకోగలుగుతారన్నారు. సమయపాలన పాటించని డాక్టర్ల విషయంలో ఉపేక్షించేదిలేదన్నారు. వ్యక్తిగత విషయాలకంటే లోగులకు సేవకు ప్రాధాన్యతనివ్వాలని, ఆర్థికాభివృద్ధికి ఆరోగ్యమే ప్రధానమనే విషయాన్ని గ్రహించాలని, వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకునే దిశగా అంకిత భావంతో పనిచేయాలని మంత్రి తెలిపారు. సెకండరీ ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లను బాగా తగ్గించాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లో డిసిహెచ్‌యస్‌ల ఆధ్వర్యంలోని జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో మోలిక సదుపాయాలు లేకపోవడం, హాజరు పర్యవేక్షణా యంత్రాంగం లేకపోవడం, డయాగ్నోస్టిక్ సేవల లభ్యత, సరైన ఆడిట్ లేకపోవడం, జిల్లా స్థాయిల్లో లోపాలు, కొరతల్ని గుర్తించలేకపోవడం వల్ల వీటిని సరిచేసేందుకు శిక్షణా కార్యక్రమం అవరమని భావించామన్నారు. సరైన ఓరియంటేషన్ ఇవ్వగలిగితే వ్యవస్థను సరిచేయవచ్చునేది ముఖ్యోద్దేశమన్నారు.

కింది స్థాయి నుండి పైస్థాయి వరకు వైద్య సేవల్ని గాడిన పెట్టాలన్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రిఆథరైజేషన్లు పెంచాలని మంత్రి ఆదేశించారు. గతేడాది జూన్‌లో 15 శాతమున్న ప్రిఆథరైజేషన్లు ఈ ఏడాది జూన్ నాటికి 24 శాతానికి పెరిగాయని, దీన్ని 80 శాతానికి పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 80 నుంచి 90 శాతం మేర ప్రిఆథరైజేషన్లు జరుగుతున్నాయని, సెకండరీ ఆసుపత్రుల్లో కూడా ఇదే స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిఆథరైజేషన్ల విషయంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్, డిసిహెచ్‌యస్‌లు సీరియస్‌గా వ్యవహరించాలన్నారు.

# అనంతపురం, చిత్తూరు మ్యాచ్ డ్రా..

## - మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు 9 సిక్సర్లు, 16 ఫోర్లు..

**అనంతపురం, జులై 08 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్‌లో అనంతపురం జిల్లా రంజి క్రీడాకారుడు మచ్చా దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన వృధా ఆయింది మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు చేసిన జట్టుని గెలిపించలేకపోయారు. ఒంటరి పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. చివరిదాకా ఆడిన ఉపయోగం లేకుండా అయిపోయింది. అనంతపురం జిల్లాకు చెందిన మిగిలిన బ్యాట్స్‌మెన్లు ఎవరు రాణించకపోవడంతో అనంతపురం జట్టుపై చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్ ఆధిక్యత సాధించింది. ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి 196 బంతుల్లో 9 సిక్సర్లు, 16 ఫోర్లతో 164 పరుగులు చేశాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. చిత్తూరు జట్టు ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు, అనంతపురం జట్టుకు 1 పాయింట్ దక్కింది. మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 199/4 బ్యాటింగ్ కు వచ్చిన అనంతపురం 90 ఓవర్లలో 377 పరుగులకు ఆలౌట్ ఆయింది.

అనంతపురం బ్యాటర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి నిలకడగా రాణించాడు. 196 బంతుల్లో 9 సిక్సర్లు 16 ఫోర్లతో 164 పరుగులు, గిరినాథ్ రెడ్డి 37 పరుగులు, వినయ్ కుమార్ 20 పరుగులు తీశారు.

# ఉత్తరాదిని ముంచేస్తున్న భారీ వర్షాలు



## యుపి, గుజరాత్, బెంగాల్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, కాశ్మీర్‌లో స్తంభించిన జనజీవనం

## విరిగిపడుతున్న కొండచరియలు, జననష్టం

## ఉత్తరప్రదేశ్‌లో నీటమునిగిన ప్రయాగ్‌రాజ్, వారణాసి ఘాట్‌లు

**అహ్మదాబాద్, జులై 8:** దేశవ్యాప్తంగా రుతు పవనాల కారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో ఎడతెరపిలేని వర్షాలు కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లన్నీ నదులుగా మారాయి. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అంతే కాకుండా గంగా నదీ నీటిమట్టం క్రమంగా పెరగడం వల్ల పరివాహక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇదిలా ఉండగా మరో నాలుగు రోజులు పాటు విస్తారమైన వానలు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, వారణాసిలోని ఘాట్‌లు నీట మునిగిపోయాయి. వందలాది మంది భక్తులను ఆకర్షించే గంగాహారతి నిర్వహణ వేదిక వరకు నీరు చేరుకుంది. ఫలితంగా గంగా హారతి స్థలిని మారుస్తారనే ప్రచారంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఇంకో రెండు అడుగుల మేర నీటి మట్టం పెరిగితే గంగా హారతి ఇచ్చే ప్రాంతం పూర్తిగా కనుమరుగు అవుతుందని స్థానికులు చెప్పారు. అయోధ్యలో కూడా సరయూనది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటింది. గంగా, సరయూ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఘాట్‌ల వద్ద అదనపు బృందాలతో పాటు రెస్క్యూ సిబ్బందిని మోహరించారు. స్నానం ఆచరించేందుకు భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తాము సూచించిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే పుణ్యస్నానాలు ఆచరించాలని భక్తులకు సూచించారు. బోటులో ఎనిమిది మంది మించి ప్రయాణం చేయవద్దని హెచ్చరించారు. రుతు పవనాల కారణంగా రాజస్థాన్‌లో జులై 10వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిస్తాయని,12వ తేదీ నుంచి మరింత పెరిగే అవకాశం ఉందని సూచించింది. అసోం, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రాల్లో ప్రవహిస్తున్న నదులు ప్రమాదకర స్థాయి మించి ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలో వరదలు ముంచేత్తున్నాయి. జమ్ముకశ్మీర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు ఉత్తరాఖండ్‌లోని పలు జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్నాయి. నదులు, వాగులు పొంగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలువిరిగిపడ్డాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. ఇదిలా ఉండగా ఉత్తరకాశి జిల్లాలో 3.2 తీవ్రతో మంగళవారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. గుజరాత్‌లో ఇప్పటివరకు 413.52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 46 శాతం ఎక్కువఅని అధికారులు పేర్కొంటున్నారు. అధిక వర్షపాతం కారణంగా గుజరాత్‌లోని డ్యామ్‌ల్లో నీటమట్టం పెరిగిపోయింది. జూన్ 11వ తేదీ వరకు మత్స్యకారులను సముద్రంలోకి పోవద్దని వాతావర్ణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

మంగళవారం తెల్లవారుజాము నుంచే కోల్‌కతా సహా బెంగాల్‌లోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ క్రమంలోనే దక్షిణ బెంగాల్‌లోని ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ అరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మోస్తరు నుంచి ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇళ్లలో నుంచి ఎవరూ బయటకు రావొద్దని సూచించింది.



# ఎయిరిండియా ప్రమాదంపై ప్రాథమిక నివేదిక సమర్పణ

## విమానయానశాఖకు అందించిన దర్యాప్తు బ్యూరో

**న్యూఢిల్లీ,జులై 8:** దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ ఘోర దుర్ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు బృందం తన ప్రాథమిక అంచనాలను ఈ నివేదికలో పొందుపరిచింది. గత నెల జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఈ విమానం, టేకాఫ్ అయిన కేవలం 32 సెకన్లకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది, ప్రయాణికులు సహా 241 మంది సజీవ దహనమయ్యారు. అదృష్టవశాత్తు సీటు నంబర్ 11ఏలో కూర్చున్న ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయట పడ్డాడు. ప్రమాదానికిగల కారణాలను ఛేదించేందుకు అధికారులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద స్థలంలో లభ్యమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ అయ్యే కీలక సమయంలో పైలట్లు ప్రమాదవశాత్తు ఫ్యూయల్ స్విచ్‌లను ఆఫ్ చేశారా? అనే కోణంలో దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి.

బ్లాక్ బాక్స్‌ల డేటాను, విమాన శకలాల్లో లభించిన ఫ్యూయల్ స్విచ్‌ల భాగాలను పోల్చి చూస్తున్నారు. అదే సమయంలో రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయ్యాయా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. విమానం 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆగిపోతే ఎలా స్పందించాలనే దానిపై పైలట్లకు శిక్షణ ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక కీలకంగా మారింది. ఈ వారంలోనే ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు, దాని ద్వారా ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు.

## పెళ్లిరోజు గిఫ్ట్‌గా మొబైల్ ఇస్తే

# పోలీసులు వచ్చి తలుపుతట్టారు!




**కోల్‌కత్తా, జులై 8:** పెళ్లిరోజు కానుకగా తన భార్యకు ఒక గిఫ్ట్ ఇవ్వాలనుకున్న ఒక న్యాయవాది ఓ మొబైల్ షాపులో రూ.49 వేల విలువ చేసే మొబైల్ ఫోన్ కొన్నాడు. ఇంటికి తీసుకెళ్లి భార్య చేతిలో పెట్టాడు. ఆమె సంతోషంతో పొంగిపోయింది. ప్రేమతో భర్త తెచ్చిన మొబైల్‌ను ఆన్ చేసింది. అంతే కొన్ని నిమిషాల్లో పోలీసులు వచ్చి ఆ ఇంటి తలుపుతట్టారు. దాంతో ఆ దంపతులు షాకయ్యారు. పెళ్లిరోజు రాత్రి వారికి పీడకలగా మిగిలిపోయింది. కోల్‌కతాకు చెందిన ఓ న్యాయవాది పెళ్లిరోజు కానుకగా తన భార్యకు ఖరీదైన మొబైల్ ఫోన్ కొనిచ్చాడు. రూ.49 వేలు పెట్టి భర్త కొనిచ్చిన ఆ ఫోన్‌ను భార్య ఆన్ చేయగానే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌కు చెందిన పోలీసులు ఆ ఇంటి తలుపుతట్టారు. తలుపు తీసిన దంపతులు పోలీసులను చూసి షాకయ్యారు. ఆ ఫోన్‌తో సైబర్ నేరాలకు పాల్పడ్డారని పోలీసులు గద్దించడంతో భయంతో వణికిపోయారు.

తాము ఇవాళే మొబైల్ షాపు నుంచి ఈ మొబైల్ కొనుగోలు చేశామని, తాము ఏ నేరం చేయలేదని చెప్పారు. రాజ్‌కోట్ పోలీసుల సూచన మేరకు ఆ దంపతులు రాత్రికిరాత్రే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు మొబైల్ షాపుపై రైడ్ చేశారు. ఆ షాపులో డాక్యుమెంట్స్ అన్నీ సక్రమంగానే ఉండటంతో మొబైల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా పెళ్లిరోజు నాడు సంతోషంగా గడుపుదా మనుకున్న ఆ లాయర్ దంపతులకు మొబైల్ గిఫ్ట్ ఓ పీడకలను మిగిల్చింది. రాత్రంతా వారు పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఏ నేరం చేయకపోయినా తమ జీవితంలో ఓ ముఖ్యమైన రాత్రిన వారు అవస్థలు పడాల్సి వచ్చింది.

# స్కూల్ బస్సును ఢీకొన్న రైలు

## ముగ్గురు మృతి, మరో ఆరుగురికి తీవ్ర గాయాలు




**కడలూరు(తమిళనాడు),జులై 8:** తమిళనాడులోని కడలూరులో పట్టాలు దాటుతున్న స్కూల్ వ్యాన్‌ను ఓ ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే దీనిపై స్కూల్ వ్యాన్ వెళ్లడానికి మూసిన గేటు తెరవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తేలింది. దీంతో ఆ గేట్‌కీపర్‌ను విధులు నుంచి తొలగించినట్లు రైల్వే శాఖ తెలిపింది. రైలు వచ్చినప్పుడు రైల్వే గేటు తెరిచే ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరోవైపు తమిళనాడు సిఎం స్పందిస్తూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మంగళవారం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. రైల్వే ట్రాక్‌ను దాటుతున్న స్కూల్ వ్యాన్‌ను వేగంగా వస్తున్న 56813 ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. దీంతో వ్యాను చాలా దూరంలోకి ఎగిరిపడింది. ప్రమాదం ధాటికి స్కూల్ వ్యాన్ నుజ్జునుజ్జు అయ్యింది. ఈ వ్యానులోని ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొంతమంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటమే ఘటనాస్థలికి వెళ్లి క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులు ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఆరో తరగతి చదువుతున్న నిమిలేష్ (12), 11వ తరగతి చదువుతున్న సరుమతి (16), చెజియన్ (15)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో విశ్వేష్ (16), వ్యాన్‌డ్రైవర్ శంకర్ (47) తీవ్రంగా గాయపడి కడలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అయితే ఈ ప్రమాదం గేటు కీపర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని ప్రాథమిక విచారణలో తేలిం దని రైల్వే శాఖ తెలిపింది. గేటు కీపర్ భద్రతా నియమాలను ఉల్లంఘించి నందుకు తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే శాఖ విచారం వ్యక్తం చేసింది. గాయపడిన వారికి అవసరమైతే మెరుగైన వైద్య చికిత్స కోసం పుదుచ్చేరికి తరలిస్తామని తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించింది. మరోవైపు తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగ్రాతులకు నాణ్యమైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రైవేటు విడియోతో బెదిరించి రూ.3 కోట్లు దోపిడి..

## సూసైడ్‌నోట్‌రాసి సిఎ ఆత్మహత్య



**ముంబై, జులై 8:** ఒక యువ చార్టర్డ్ అకౌంటెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొన్ని నెలలుగా వస్తున్న వేధింపులు భరించలేక చివరికి బలవన్మరణానికి ఒడిగట్టాడు. ఇంకా రూ.మూడుకోట్లకు పైగా చెల్లించమని బ్లాక్ మెయిల్ చేస్తూ వేధిస్తుండటంతో చివరికి విషం తాగి ఇవాళ తనువు చాలించాడు. చనిపోతూ మూడు పేజీల సూసైడ్‌నోట్ రాసిన బాధితుడు తన ఆత్మహత్యకు ఆ ఇద్దరే కారణమని తన లేఖలో పేర్కొన్నాడు. ఒక పేజీలో తన తల్లికి, మరొక పేజీలో తన సహోద్యోగులకు తాను ఆత్మహత్య చేసుకోడానికి దారి తీసిన కారణాలను వివరించాడు. ముంబైలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్ లీలా మోర్ అనే 32 ఏళ్ల యువకుడి ప్రైవేట్ వీడియోను లీక్ చేస్తామని కొన్ని నెలలుగా రాహుల్ పర్వానీ, సబా ఖురేషి అనే మహిళ ఇద్దరు బెదిరింపులకు గురిచేస్తున్నారని తన సూసైడ్‌నోట్‌లో రాజ్ పేర్కొన్నాడు. గత 18 నెలల్లో వీరిద్దరు తననుండి కోట్లాది డబ్బును దోచుకున్నారని నోట్‌లో రాశాడు. స్టాక్ మార్కెట్‌లో రాజ్ మోర్ భారీ పెట్టుబడులు పెట్టడం, చార్టర్డ్ అకౌంటెంట్‌గా అతని అధిక జీతం ఉన్న ఉద్యోగం గురించి నిందితులకు తెలుసని పోలీసులు అంటున్నారు. ఈ క్రమంలో మోర్‌ను అతని కంపెనీ ఖాతా నుండి భారీ మొత్తంలో డబ్బును వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేయమని నిందితులు బలవంతం చేశారని చెప్పారు. ఇక, రాజ్ ఆత్మహత్యకు పాల్పడ్డ గది నుండి అధికారులు మూడు పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఒకటి అతని తల్లికి రాశాడు. రెండవ పేజీలో, రాజ్ తన సహోద్యోగులకు రాశాడు. దీపా లఖానీ ఈరోజు నాకు క్షమాపణ చెప్పడానికి మాటలు లేవు, ఎందుకంటే నేను మీ నమ్మకాన్ని వమ్ము చేసాను. కానీ నన్నునమ్మండి, ఇది చివరిసారి. మీ నమ్మకాన్ని వమ్ము చేయాలనే ఉద్దేశ్యం నాకు లేదు. నేను ఏమోసం చేసినా, నేనే చేసాను; ఎవరికీ ఏమీతెలియదు. నేను స్టేట్‌మెంట్ (ఖాతాను)ను మార్చ లేదు. శ్వేత, జయప్రకాష్‌లకు ఏమి జరుగుతుందో పూర్తిగా తెలియదు. దయచేసి వారిపై ఎటువంటి చర్య తీసుకోకండి అని ఆయన రాశారు. మూడవ పేజీలో మోర్ తన మరణానికి రాహుల్, సబాను కారణమని పేర్కొన్నాడు. నేను, రాజ్ మోర్. ఈ రోజు ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా ఆత్మహత్యకు రాహుల్ పర్వానీదే బాధ్యత. అతను నన్ను మోసగించి నెలల తరబడి నన్ను బ్లాక్ మెయిల్‌చేశాడు. నా మరణానికి రాహుల్ పర్వానీ, ఇంకా సబా ఖురేషి బాధ్యులని రాజ్ తన సూసైడ్ నోట్‌లో రాశాడు. దీంతో పోలీసులు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేశారు.

# రాముడు, శివుడు మావాళ్లే!

## వాళ్లిద్దరూ నేపాల్‌లోనే పుట్టారు: ప్రధాని కెపిశర్మ ఓలి



**ఖాట్మండు,జులై 8:** నేపాల్ ప్రధానమంత్రి కెపి శర్మ ఓలీ మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామచంద్రుడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా, తమ దేశమైన నేపాల్‌లోనే జన్మించారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాట్మండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వాదనను వినిపించారు. తాను సొంతంగా ఈ మాటలు చెప్పడం లేదని, వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని కెపి ఓలీ స్పష్టం చేశారు. రాముడు పుట్టిన నిజమైన ప్రదేశం నేపాల్‌లోనే ఉందని, ఈ నిజాన్ని ప్రచారం చేయడానికి ప్రజలు ఏ మాత్రం వెనుకాడొద్దని ఆయన పిలుపునిచ్చారు. గతంలో 2020లో కూడా ఓలీ ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ దేశంలోని చిత్వాన్ జిల్లా థోరి ప్రాంతమే అసలైన అయోధ్య అని, అక్కడే రాముడు జన్మించారని అప్పట్లో పేర్కొన్నారు. కేవలం రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని ఓలీ తాజాగా తెలిపారు. ఇతిహాసాల్లో పేర్కొన్న పలు ప్రదేశాలు ప్రస్తుతం నేపాల్‌లోని సున్‌సారి జిల్లాలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈక్రమంలో నేపాల్ విదేశాంగశాఖ ప్రకటన విడుదలచేస్తూ ఎవరి మనోభావాలు దెబ్బతీసేందుకు ప్రధాని ఈ వ్యాఖ్యలుచేయలేదని, రాముడి జన్మస్థలంపై అనేక అభిప్రాయాలున్నాయని, రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని స్పష్టంచేసింది.

# బీహార్‌లో మహిళలకు 35% రిజర్వేషన్లు

## ఎన్నికల ముందు బీహార్ సిఎం వరాలు

**పాట్నా, జులై 8:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో మహిళా సాధికారత, ఉద్యోగాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంకేతాలిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నేరుగా జరిగే అన్ని రిక్రూట్‌మెంట్లలో బీహార్ స్థానికత కలిగిన మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్టు మంగళవారంనాడు ప్రకటించారు. రాష్ట్ర క్యాబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఎంపిక చేసిన ప్రభుత్వ సర్వీసులలో బీహార్‌లోని మహిళలకు ఇప్పటికే రిజర్వేషన్ ఉండగా, తాజా నిర్ణయం ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలు, రిక్రూట్‌మెంట్ స్థాయిలలో శాశ్వత నివాసిత మహిళలకు 35 శాతం కోటా వర్తిస్తుంది. బీహార్ యూత్ కమిషన్ ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగావకాశాలు పెంచడం, వొకేషనల్ ట్రైనింగ్, రాష్ట్రంలోని యువతకు సపోర్ట్‌గా నిలబడే లక్ష్యంతో ఈ యూత్ కమిషన్ ఏర్పాటు కానుంది. యువతకు సంబంధించిన విధానాలు, అభివృద్ధి పథకాల్లో అడ్వైజరీగా కమిషన్ వ్యవహరిస్తుందని నితీష్ కుమార్ తెలిపారు. నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, ముఖ్యంగా ప్రైవేటు రంగంలో జాబ్ ప్లేస్‌మెంట్‌ను మెరుగుపరచేందుకు వివిధ శాఖలతో కమిషన్ సమన్వయం చేస్తుందని చెప్పారు.

ఈ కమిషనల్‌లో ఒక చైర్మన్, ఇద్దరు వైస్ చైర్మన్లు, ఏడుగురు సభ్యులు 45 ఏళ్లలోపు వారు ఉంటారు. ఇక ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలకు సామాజిక పెన్షన్‌ను నితీశ్ ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్‌ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెలనుంచే అమలులోకి వచ్చింది. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని గత నెల సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ.. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రకటించారు.

# మీరూ చంద్రునిపై నడవొచ్చు..

## మీలో చాలామంది వ్యోమగాములు కావచ్చు..

## నేను వచ్చాక మార్గనిర్దేశనం చేస్తా: విద్యార్థులతో శభాంశు శుక్లా చిట్‌చాట్



**న్యూఢిల్లీ, జులై 8:** ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో వ్యోమగాములు కావొచ్చని, చంద్రుడిపైనా నడుస్తారని విద్యార్థులకు చెప్పారు. హ్యామ్ రేడియో సాయంతో మాట్లాడిన ఆయన విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. నేను త్వరలోనే తిరిగి వచ్చి మీకు మార్గనిర్దేశం చేస్తాను. మీలో చాలా మంది వ్యోమగాములు కావొచ్చు. కష్టపడి పని చేయండి. మిమ్మల్ని మీరు నమ్మండి. మీరు చంద్రుడిపైనా నడవచ్చని శుభాంశు శుక్లా చెప్పారు.

హ్యామ్ రేడియో సాయంతో 10 నిమిషాల పాటు మాట్లాడిన ఆయన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అనుభవాలను పంచుకున్నారు. వ్యోమగామిగా శిక్షణ, అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండడం లాంటి విషయాలను వివరించారు. మైక్రో గ్రావిటీ వల్ల మానవ శరీరంలో అనేక మార్పులు వస్తాయని శుక్లా చెప్పారు. అందుకోసమే అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండేందుకు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని తెలిపారు. మేము అంతరిక్షంలో సూర్యుడిని అనుసరించం. ప్రతి 90 నిమిషాలకు మేము భూమి చుట్టూ తిరుగుతాం. ఫలితంగా 16 సార్లు సూర్యోదయం, సూర్యాస్తమాలను చూస్తాం. మనం భూమిపై గ్రావిటీతో పెరుగుతాం. కానీ అంతరిక్షంలో గురుత్వాకర్షణ ఉండదు. ఫలితంగా శరీరంలో అనేక మార్పులు వస్తుంటాయి. వీటిని స్వీకరించేందుకు మన శరీరానికి కొంత సమయం పడుతుంది. నాకు కూడా మొదట్లో కాస్త అస్వస్థతగా అనిపించింది. కొన్ని మందులు వేసుకుని వాటిని అలవాటు చేసుకున్నాను. ఈ మైక్రో గ్రావిటీ వల్ల కండరాలు, ఎముకలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందుకే ప్రతి రోజు ట్రేడ్ మిల్స్, సైకిల్స్, వ్యాయామం చేయాలి. మిషన్ కోసం, భూమిపైకి తిరిగి వచ్చేందుకు ఎల్లప్పుడూ ఫిట్‌గా ఉండాలి. ఈ మిషన్‌లో శారీరకంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండాలి. రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సైతం మా మిషన్‌లో అంతర్భాగం. కొన్ని పనులను మేము రోబోటిక్ సాయం చేస్తాం. దీంతో పని సురక్షితంగా పూర్తి అవుతుదని శుభాంశు శుక్లా చెప్పారు. 12 రోజులుగా అంతరిక్షంలో ఉంటున్న శుక్లా, మేఘాలయా, అసోంకు చెందిన విద్యార్థులతో మాట్లాడారు.

కొంత మంది విద్యార్థులకు షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ నుంచి వ్యోమగామి శుభాంశు శుక్లాతో మాట్లాడే అరుదైన అవకాశాన్ని కల్పించగా, దాదాపు 20 ప్రశ్నలను శుక్లాను అడిగారు. ఆర్మీ పబ్లిక్ స్కూల్ షిల్లాంగ్, ఆల్ఫా హైయర్ సెంకడరీ స్కూల్ నాన్గోప్, ఆర్య విద్యాపీఠ్ హైస్కూల్ గువాహటి, క్రైస్ట్ సీనియర్ సెంకడరీ స్కూల్ ఉమియమ్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం బరపణి, ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఉమ్‌రోయ్, బీకే బజోరియా స్కూల్ షిల్లాంగ్‌కు చెందిన విద్యార్థులు వ్యోమగామి శుక్లాతో మాట్లాడారు. ఇంతకుముందు కూడా అనేక పాఠశాలలకు చెందిన విద్యార్థులతో శుక్లా మాట్లాడారు. అంతరిక్షంపై విద్యార్థుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

# 67 మందిని రక్షించిన జాగిలం

## హిమాచల్ వరదల్లో వెలుగుచూసిన ఉదంతం

**సిమ్లా,జులై 8:** హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు సృష్టిస్తున్న విలయం మధ్య, ఓ మూగ జీవి 67మంది ప్రాణాలను కాపాడింది. పెంపుడు కుక్క అరవడంతో పెను ప్రమాదం నుంచి 20 కుటుంబాలు సురక్షితంగా బయటపడ్డాయి. కళ్ల ముందే తమ ఇళ్లు మట్టిలో కలిసిపోయినా, ప్రాణాలతో బయటపడ్డామని గ్రామస్థులు ఊరట చెందుతున్నారు. మండిజిల్లా ధర్మపూర్ ప్రాంతంలోని సియాతి గ్రామంలో జూన్ 30 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కురుస్తుండగా, నరేంద్ర అనే గ్రామస్థుడి ఇంట్లో నిద్రిస్తున్న కుక్క అర్ధరాత్రి సమయంలో గట్టిగా అరవడం, ఊళలు వేయడం ప్రారంభించింది. దాని అరుపులకు నాకు మెలకువ వచ్చింది. వెళ్లి చూడగా ఇంటి గోడకు పెద్ద పగులు కనిపించి, నీరు లోపలికి రావడం మొదలైంది. వెంటనే కుక్కతో పాటు కిందకు పరిగెత్తి, నా కుటుంబ సభ్యులను, ఆ తర్వాత గ్రామస్తులందరినీ నిద్రలేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పానని నరేంద్ర వివరించారు. వారు గ్రామాన్ని వీడిన కొద్దిసేపటికే కొండచరియలు విరిగిపడి పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. గ్రామం మొత్తం శిథిలాల కింద కూరుకుపోయింది. ప్రాణాలతో బయటపడిన వారంతా ప్రస్తుతం సమీపంలోని నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఘటనతో చాలామంది రక్తపోటు, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. ప్రభుత్వం వారికి రూ. 10,000 తక్షణ సాయం అందించింది. జూన్ 20న రుతుపవనాలు ప్రవేశించినప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష సంబంధిత ఘటనల వల్ల 50 మంది, రోడ్డు ప్రమాదాల్లో 28 మంది సహా మొత్తం 78 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 కొండచరియలు విరిగిపడటం, 19 మేఘ విస్ఫోటాలు, 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. అత్యధిక మరణాలు మండి జిల్లాలోనే నమోదయ్యాయి.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/9/2025 12:08 AM Page 1



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త**



నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం పట్టణములోని జిల్లా పరిషత్ అతిధి గృహంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 11 మంది లబ్దిదారులకు రూ 4లక్షల చెక్కులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని కూటమి ప్రభుత్వం హాయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, శేఖర్ పాల్గొన్నారు.

## సామూహిక మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త**



మండలంలోని షేక్ కిల్ పాలెం గ్రామంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవనానికి భూతం ఇస్తున్న ప్రభుత్వం రైతులకు మరింత ప్రోత్సాహం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సామూహిక మొక్కలు పెంపకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 13 రకాల పండ్ల రకాలకు ప్రాధాన్యత నేల స్వభావం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని మొక్కలను అందిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా 120 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్జిఎస్ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**కసింకోట, జూలై 8, ప్రభాతవార్త**

ఈనెల 3న కసింకోట లోని గ్రామీణ బ్యాంకు వద్ద జాతీయ రహదారిపై బైక్పై వెళ్తుండగా వెనుకనుండి టాటా ఏస్ ఢీకొన్న ప్రమాదంలో మండలంలోని తేగాడ గ్రామానికి చెందిన మామిడి బాబురావు(58) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని, అనంతరం అనకాపల్లిలోని ఉషా ప్రైమ్ ఆసుపత్రికి తరలించామని కసింకోట ఎస్సై కే లక్ష్మణరావు తెలిపారు. అక్కడ బాబురావు చికిత్స పొందుతూ 7 వ తేదీన రాత్రి చికిత్స పొందుతూ బాబురావు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు భార్య మామిడి చిన్ని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కసింకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## ఏపీఐఐసీ భూములు పరిశీలించిన బీడీఎల్ కంపెనీ అధికారులు

**మాకవరపాలెం జూలై 8 ప్రభాతవార్త**

రాచపల్లి రెవెన్యూ పరిధిలోని ఏపీఐఐసీ భూములను బీడీఎల్ కంపెనీ అధికారులు పరిశీలించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని రాచపల్లి ఏరియాలోని ఏపీఐఐసీ భూములను తాసిల్దార్ బి.వెంకటరమణ ఆధ్వర్యంలో అధికారులు భూములను పరిశీలించారు. భారీ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కంపెనీ అధికారులు వచ్చి భూములు పరిశీలించడంతో పరిశ్రమలు ఏర్పాటు తథ్యమన్న విషయం బలపడింది. అధికారులు రెవెన్యూ అధికారులతో టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు

**ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త**



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీపీ బోదుపు గోవింద. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద మాట్లాడుతూ జగన్ దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మహానేతను కోల్పోవడం మన అందరి దురదృష్టమని అన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగిన నిమిషాలలో 108 వాహనం వచ్చి ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించే ఏర్పాటుచేసిన మహా నేతని గుర్తు చేశారు. అటు రైతులకు గాని ఇటు ప్రజలకు మహిళలకు ఎన్నో అత్యున్నత పథకాలను ప్రవేశపెట్టిన నేత రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుతం నర కాలంలోనే ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని ఇప్పుడు ఇక్కడ ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రజలు ఉత్సాహం చూస్తుంటే రానున్న రోజుల్లో మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం పేదలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బోదుపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, కొల్లి త్రినాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొఠారు కొండబాబు, దాసరి కుమార్, దాసరి గణేష్, భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్త కళాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తాం: కలెక్టర్ విజయ్ కృష్ణన్

### - సాంకేతికంగానూ హస్త కళను అభివృద్ధి చేయాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త**



ఖండాంతర ఖ్యాతినార్జించిన ఏటికొప్పాక లక్క బొమ్మలను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సందర్శించారు. మంగళవారం ఏటికొప్పాక గ్రామంలో గల స్వర జయంతి గ్రామస్వరాజ్ యోజన హస్తకళల శిక్షణ ప్రదర్శనా కేంద్రంలో హస్తకళాకారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ హస్త కళాకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని, అంతేకాకుండా వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ హస్త కళాకారులు తమ హస్తకళలను సాంకేతికంగా అభివృద్ధి చేసుకోవాలని గత కొన్ని సంవత్సరాలుగా తాము చేతితోనే తయారు చేస్తుండడంతో వృద్ధాప్యం వచ్చేటప్పటికి అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి, కనుక వారు కూడా సాంకేతిక సాంకేతికంగా అభివృద్ధి చెందాలని ఆదే విధంగా తాను ఉన్నంతగా ఆలోచించి కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియపరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది సన్యాసినాయుడు,కాంగ్రెస్ చిరంజీవి, హస్త కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవరంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

**పాయకరావుపేట జూలై 8, ప్రభాతవార్త**

మండలంలోని సత్యవరంలో దివంగత మహానేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల వైసిపి అధ్యక్షులు,జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి దివంగత మహానేత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మహానేత వైయస్సార్ జన్మదిన కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన పార్టీ కార్యకర్తలు,అభిమానులకు అందజేశారు.

## ఆరిలోవలో సుపరిపాలన తొలి అడుగు

### - ముఖ్యఅతిథిగా విశాఖ ఎంపీ శ్రీభరత్

**ఆరిలోవ, జులై 8, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల 12వ వార్డులో గల గణబాబు నగర్, బి.టి. ఆర్‌నగర్, సూర్య తేజ నగర్ లో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీభరత్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా, పేదలకు అండగా సుపరిపాలన అందిస్తుందని ఎంపీ భరత్ అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పెన్షన్లు, టిట్కో ఇల్లు అర్హులకై అందుతున్నాయా.. లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృదే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ... ఆరిలోవ కొండ వాళ్ల ప్రాంతంలో సుమారు 6 కోట్లతో రిటైనింగ్ వాల్స్, డ్రైన్లు నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇండోర్ స్టేడియం నిర్మాణం, చంద్రన్న పట్టాలు రిజిస్ట్రేషన్ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో ఈట్ క్లీన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహణ

**విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త**




మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆధ్వర్యంలో మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈట్, క్లీన్ క్యాంపెయిన్ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి తెలిపారు. నగరంలో అనేక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు , ఇతర ఆహార పదార్థాలు విక్రయాలు ద్వారా ఆహారాన్ని ప్రజలు తింటున్నారని, చాలా వరకు ఆయా ఫుడ్ సెంటర్లు ఏవి నాణ్యమైన ఆహారము పరిశుభ్రత పాటించడం లేదని అందుకు జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆధ్వర్యంలో జీవీఎంసీ పరిధిలోని 8 జోన్ లలో ప్రతి జోన్ కు ఆహార పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టీమ్ లో వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శి, మహిళా పోలీసు, శానిటరీ సూపర్వైజర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉంటారని వీరు నగరంలో విక్రయిస్తున్న ఫుడ్ సెంటర్ల లోని తనిఖీలు నిర్వహించి, ఆహార నాణ్యత, శాంపిల్స్ సేకరణ, ప్రజలకు ఏ విధమైన మంచి ఆహారం అందించడం పై అవగాహనలు కల్పిస్తారని అందుకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆధ్వర్యంలో వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఏ ఐ ప్రతినిధులు జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు ,ఫుడ్ ఇన్స్పెక్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే బీచ్ బస్ స్టాప్ వద్ద మరుగుదొడ్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం జులై 8 ప్రభాతవార్త**



శాఖ నగరం బీచ్ పరిసరాలకు విహార, తీర్థ యాత్రికులు,ప్రజలు అధికంగా వస్తున్నందు నఆర్కే బీచ్ బస్ స్టాప్ వద్ద ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు అదనంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలం, అంచనాలు తయారు చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్కే బీచ్ ఎన్టీఆర్ బస్ స్టాప్ వద్ద ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఆర్కే బీచ్ కు టూరిస్టులు, పర్యాటకులు అధికంగా వస్తారని వారి అవసరాలకు తగిన విధంగా టాయిలెట్లను పెంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు ట్యాంకర్ల ద్వారా నీరు సప్లై అవుతుందని, అలా కాకుండా నేరుగా మరుగుదొడ్లకు పైపులైను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి ని ఆదేశించారు. జనాలు అధికంగా ఆర్కే బీచ్ కు వస్తారని వారి అవసరాలకు తగిన విధంగా మరుగుదొడ్లను పెంచవలసి ఉన్నందున అందుకు తగిన స్థలం పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల నుండి యుజిడి కనెక్షన్ లైన్ ఎస్టీపికి ఏ విధంగా వెళ్తున్నాయని అని పర్యవేక్షక ఇంజనీర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్కే బీచ్ బస్టాప్ వద్ద వ్యాపారం నిర్వహిస్తున్న వారితో మాట్లాడుతూ వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేయాలని, కొనుగోలుదారులకు వ్యర్థాలు రోడ్లపై వేయరాదని అవగాహన పరచి బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు పారవేయకుండా డస్ట్ బిన్లను ఉపయోగించాలని సూచించాలని వ్యాపారస్తులకు ఆదేశించారు.

## వైఎస్ ఆశయాలను కొనసాగించాలి

### - గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి దేవన్

**విశాఖపట్నం(ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగించాలని వైసీపీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్‌లో వైయస్ఆర్ విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంటు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారన్నారు. ఇప్పుడు కూడా దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు చేస్తున్నారంటే అందుకు వైయస్ఆర్ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు సుజాత, పల్లా చిన్నతల్లి, భూపతిరాజు శ్రీనివాస రాజు, పల్లా సురేష్, మంత్రి శంకర నారాయణ, కొయ్య భారతి, మొహమ్మద్ గౌస్, జీలకర్ర నాగేంద్ర, గొందేసి వెంకటరమణ రెడ్డి, కటికల కల్పన, ఇళ్లపు రాము, పల్లా పెంటరావు, దామోదర్, పూడి శాంతి, తిప్పల స్వాతి, దుర్గమ్మ పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణకు 10 లక్షల మంది అంచనాసమన్వయంతో విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**సింహాచలం, జూలై 8, ప్రభాతవార్త**



సింహాచలం గిరి ప్రదక్షిణకు గత ఏడాది 7 లక్షల మంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి 10 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేవస్థానం, పోలీస్, జీవీఎంసీ, రెవిన్యూ తదితర విభాగాలన్నీ సమన్వయంతో ముందుకు వెళ్లి.. గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు జరిపారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. సేవ చేస్తామని ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలని, భక్తుల పట్ల స్నేహపూర్వకంగా మెలిగేలా సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారి గిరి ప్రదక్షిణ రథం బయలుదేరి.. రాత్రి 11 గంటలకు సింహాచలం చేరుకుంటుందన్నారు. ఈసారి గిరి ప్రదక్షిణలో మంచినీరు.. టాయ్ లెట్ల బాధ్యతలను దేవస్థానం స్థానంలో జీవీఎంసీ చూస్తుందని చెప్పారు. అవసరాన్ని బట్టి 50 ఉచిత బస్సులు నడుపుతామని, కొత్త గోశాల, సింహపురి లే అవుట్, అప్పన్నపాలెం తదితర ప్రాంతాల్లో విశాలమైన పార్కింగ్ స్థలాలు సిద్ధం చేశామని వివరించారు. గత ఏడాది స్వామివారిని మొదటి రోజు 33 వేల మంది.. రెండో రోజు 55 వేల మంది దర్శించుకున్నారని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ కార్పొరేటర్ పి.వి.నరసింహం పాల్గొన్నారు.

## కిరాణా, పాన్ షాప్‌లలో మాదక ద్రవ్యాల విక్రయిస్తే కఠిన చర్యలు

### - సిఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరిక

**కసింకోట, జూలై 8, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కసింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు,పోలీసులు మంగళవారం రాత్రి కిరాణా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సీఐ స్వామి నాయుడు ఈ తనిఖీల్లో, పాఠశాలలకు సమీపంలో ఉన్న కిరాణా దుకాణాలు, పాన్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలల పరిసరాల్లో సిగరెట్లు, పాన్ మసాలాలు, గుట్కా, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించరాదని పోలీసులు దుకాణ యజమానులను గట్టిగా హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా వీటిని విక్రయించిన పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. విద్యార్థులను మాదక ద్రవ్యాల బారిన పడకుండా రక్షించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని సిఐ స్వామి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో రైటర్ సూర్యారావు, పోలీసు పాల్గొన్నారు.

## 17వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**ఎలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 17వ వార్డు రాంనగర్ లో సుపరిపాలనలో తొలిగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 17వ వార్డ్ అధ్యక్షుడు శ్రీమంతుల శ్రీను,క్లస్టర్ఇంచార్జ్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు 17 వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు బొద్దపు శ్రీనివాసరావు, కరెడ్ల వెంకట మల్లికార్జునరావు, యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, పడాల చంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత మహానేత వైఎస్సార్‌సేవలు చిరస్మరణీయం

### - మండల వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు

**పాయకరావుపేట జూలై 8, ప్రభాతవార్త**



దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మండల వైసిపి మండల అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చిక్కాల రామరావు అన్నారు. దివంగత మహానేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పట్టణంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న మహానేత వైయస్ఆర్ స్ఫూర్తి ఆరోగ్యశ్రీ పథకం అమలు ద్వారా దేశంలో ఎన్నో రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేసిన మహనీయులు వైయస్ఆర్ అని కొనియాడారు.ఈ సందర్భంగా వైసిపి నే తచిక్కాల రామరావు ఆ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన పలువురికి అందజేశారు.ఇందులో భాగంగా ఆదర్శ రైతులు దాడి తాతారావు, పోసిన అప్పారావు ల దంపతులను శాలువాతో సన్మానించి నూతన వస్త్రాలను అందజేశా రు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్యనారాయణ,ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు,సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, ఉప సర్పంచ్ జగత శ్రీనివాస్, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు దోమాడ సుందరరావు,రాష్ట్ర మహిళా విభాగ సభ్యురాలు సుందరీలత, వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు,ధనిశెట్టి మహేష్ సర్పంచ్ లు పన్నీరు పాపారావు, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, పందిరి ధర్మాజీ,ఎంపీటీసీ కొంతం నరేష్,పల్యాల లక్షమనరావు సహా ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు

## జనం మనసులో చిరస్మరణీయుడు

### - వైయస్ఆర్‌మండల వైసిపి మండల అధ్యక్షులు ఫణి శాంతారాం

**గొలుగొండ జూలై 8, ప్రభాతవార్త**



దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రా ప్రజల మనసుల్లో మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మండల వైసిపి మండల అధ్యక్షులు, కొరుప్రోలు ఫణి శాంతారాం అన్నారు. దివంగత మహానేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయ న వైసీపీ శ్రేణులతో కలిసి మండలంలో జోగుంపేట కూడలి, చీడిగుమ్మల, గొలుగొండ గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న మహానేత వైయస్ఆర్ స్ఫూర్తి ఆరోగ్యశ్రీ పథకం అమలు ద్వారా దేశంలో ఎన్నో రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేసిన మహనీయులు వైయస్ఆర్ అని కొనియాడారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన నాయకులకు పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సుర్ల వెంకటగిరి బాబు,, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, తోపాటు వైసీపీ సర్పంచులు,ఎంపీటీసీలు ముఖ్య నాయకులు సహా ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు

## పాఠశాలల పరిసరాల్లో మత్తు పదార్థాల అమ్మకాలు నిషేదం

### - రూరల్ ఎస్ఐ రవి కుమార్

**అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త**



పాఠశాలల పరిసరాల్లో మత్తు పదార్థాల అమ్మకాలు నిషేదమని అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జీ.రవి కుమార్ అన్నారు. మండలంలోని మామిడిపాలెం గ్రామంలో మంగళవారం పాఠశాలల పరిసరాల్లో గల పాన్ షాప్ లు, కిరాణా షాప్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గల పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలను విద్యాలయములుగా కీర్తిస్థారని, విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు పాఠశాలల పరిసరాల్లో వాటి అమ్మకాలను నిషేధించడము జరిగిందన్నారు. అందులో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో మూడు షాప్ లలో మత్తు పదార్థాలుగా సిగరెట్, కైని , గుట్కా అమ్మకాలు చేస్తున్న ముగ్గురు పై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్లకు రెండు బీపీ మెషిన్లను అందజేసిన లయన్స్ క్లబ్

**ఎలమంచిలి జూలై 8, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజుకు లైన్స్ క్లబ్ ప్రతినిధులు రెండు బీపీ మెషిన్లను అందజేశారు. వీటిని మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దపల్లి, సోమలింగపాలెం అర్బన్ హెల్త్ సెంటర్లకు సుమారు 6000 రూపాయలు విలువైన బీపీ మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఎలమంచిలి అధ్యక్షుడు సింహాద్రి నాయుడు, సెక్రెటరీ సుంకర గిరి, పూర్వ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కె శంకర్ గిరి, కే సుబ్రహ్మణ్యం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో మహా సమారాధన

**ఆరిలోవ, జులై 8, ప్రభాతవార్త**



స్థానిక 13వ వార్డు దీన దయాళపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి, పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గౌతమి గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఆయన చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యల్లమిల్లి సురేష్, కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, తెదేపా నాయకులు కెల్లా సత్యనారాయణ, పాత్రికొండ ధర్మారావు, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నర్సీపట్నంలో అభివృద్ధి యజ్ఞం అయ్యన్నతోనే సాధ్యం : చింతకాయల విజయ్

నర్సీపట్నం, జూలై 8, ప్రభాతవార్త

నర్సీపట్నం అభివృద్ధి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నాయకత్వంలోనే సాధ్యమైందని, ఒక్క సంవత్సరం కాలంలోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. నర్సీపట్నం టిడిపి కార్యాలయంలో సోమవారం నర్సీపట్నం అభివృద్ధిపై రూపొందించిన నాలుగు పేజీల కరపత్రాన్ని టిడిపి 8వ పేజీలో

# నేడే సింహాద్రినాధుని గిరి ప్రదక్షణ

**రథ ప్రదక్షణ ప్రారంభించనున్న అశోక గజపతిరాజు -లక్షలాది మంది భక్తుల రాక.. భారీగా ఏర్పాట్లు -రెండు రోజులపాటు ఆర్జిత సేవలు రద్దు : ఈఓ వేండ్ర త్రినాధరావు -కొండ చుట్టూ 38 స్టాల్స్ ఏర్పాటు -భక్తుల సౌకర్యార్థం 32 మెడికల్ క్యాంపులు -400 మొబైల్ టాయిలెట్లు**






8లో

# లోకేష్ బెంగుళూరు పర్యటన

# సూపర్ సక్సెస్

**సత్వా గ్రూప్ ప్రతినిధులతో చర్చలు -కొద్ది గంటలలోనే పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత -ఏఎన్ఎస్ఆర్ కంపెనీ కూడా గ్రీన్ సిగ్నల్ -ఒప్పందంపై సంతకాలు -ఒకేరోజు రెండు భారీ ప్రాజెక్టులతో రికార్డు సృష్టించిన లోకేష్**



8లో

## గోడ కడితే పడిపోద్ది..

# షెడ్ వేస్తే కూలిపోద్ది..

**ఇంత అస్తవ్యస్తం ఎప్పుడూ చూడలేదు -సింహాచలం ప్రతిష్ట మసకబారుతోంది.. జనం నవ్వుకుంటున్నారు -దేవస్థానం అధికారులపై గంటా ఫైర్**

సింహాచలం, జూలై 8, ప్రభాతవార్త

'గోడ కడితే పడిపోద్ది.. షెడ్ వేస్తే కూలిపోద్ది.. ఒక పద్ధతి పాడు లేకుండా ఇష్టాను సారంగా బదిలీలు చేస్తున్నారు.. దేవస్థానంలో ఇంత అస్తవ్యస్తం ఎప్పుడూ చూడలేదు.. ప్రజలకు అసలు ఏం మెసేజ్ ఇస్తున్నట్టు అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలం దేవస్థానం పనితీరుపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు వద్ద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై 8వ పేజీలో




# గిరి ప్రదక్షిణకు ట్రాఫిక్ ఆంక్షలు

**పోలీసుల సూచనలు పాటించి సహకరించండి -పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సింహాచలం గిరి ప్రదక్షిణకు పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తుతో పాటు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 9,10 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని.. ప్రజలు ఈ మార్పులను గమనించి సహకరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేశారు.

### పోలీసుల సూచనలు ఇవే ..

- గిరి ప్రదక్షిణ జరిగే ప్రాంతాల్లో 9,10 తేదీల్లో ప్రత్యమ్నాయ మార్గాల్లో ప్రయాణించాలి. ఈ నెల 9వ తేదీ 6 గంటలకు తొలిపావంచ నుండి ప్రారంభమై అడవివరం, హనుమంతువాక, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, వెంకోజి పాలెం, హెచ్బి కాలనీ, సీతమ్మ ధార, బాలయ్య శాస్త్రి లేఔట్, పోర్ట్ స్టేడియం వెనుక వైపు, నరసింహనగర్, డిఎల్బి క్వార్టర్స్, సిఐఎసిఎఫ్ బ్యారెక్స్, ఎన్జీఓ కాలనీ, మురళి నగర్, మాధవ ధార, మారిఎట్ హెూటల్, ఎన్ఎస్టీయేల్ గేట్, యెన్ఏడి ఫ్లైఓవర్, సుసర్ల కాలనీ, బాజీ జంక్షన్, సప్త గిరి జంక్షన్, గోపాలపట్నం బంకు జంక్షన్, కుమారి కళ్యాణమండపం, ప్రహ్లాదపురం, పాత గోశాల, సింహాచలం బస్టాండ్ మీదుగా తొలిపావంచ చేరి మొత్తం సుమారు 32 కిలోమీటర్ల వరకు గిరి ప్రదక్షిణ ముగియనుంది. 9వ తేదీ నుండి 10వ తేదీ ఉదయం 6 గంటల వరకు హనుమంతువాక జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వైపునకు, అదేవిదంగా ఆడివివరం నుండి హనుమంతువాక వైపునకు ఏటువంటి వాహనములను అనుమతించబడవు. ప్రత్యమ్నాయ మార్గమైన పీఎం పాలెం, ఆనందపురం మీదుగా ప్రయాణించవలెను. సత్యవరం (సత్తరువు) జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు, భక్తుల వాహనములను మాత్రమే అనుమతించబడును. అక్కడ నుండి హనుమంతువాక జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి పాత గోశాల జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. పెందుర్తి, పినగాడి మీదగా వేపగుంట జంక్షన్ వైపునకు ఎటువంటి బారీ వాహనములను అనుమతించబడవు. ఎన్ఏడి జంక్షన్ నుండి గోపాలపట్నం, వేపగుంట, పెందుర్తి వైపునకు ఎటువంటి బారీ వాహనములు అనుమతించబడవు. అనకాపల్లి నుండి విశాఖపట్నం సిటీ వైపునకు వచ్చు బారీ వాహనములు లంకెలపాలెం జంక్షన్ వద్ద నుండి సబ్బవరం మీదగా ప్రయాణం చేయవలెను. 9వ తేదీ ఉదయం 6 గంటల నుండి అడవివరం, గోపాలపట్నం పెట్రోల్ బంక్ మధ్య ఎటువంటి వాహనములను అనుమతించబడవు. ప్రత్యమ్నయంగా దువ్వపాలెం, అక్కిరెడ్డిపాలెం, పెందుర్తి, వేపగుంట జంక్షన్ మీదుగా ప్రయాణించవలెను. అడవివరం నుండి గిరిప్రదక్షిణ నిమిత్తం తొలిపావంచా వచ్చు భక్తులు వారి వాహనములను అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ నందు నిలుపుకొని

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. వైఎస్సార్

**ఏపీ సంక్షేమ పథకాలకు బ్రాండ్ నేమ్ వైఎస్సార్ -వైఎస్సార్ ఆశయాలను నేరవేర్చుతున్నది మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి : గాజువాక వైసీపీ ఇంచార్జ్ దేవన్ రెడ్డి**



8లో



# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



8లో

# వంతెన పనులు జాప్యంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త

టౌన్ కొత్త రోడ్డు ప్రధాన రహదారి కల్వర్టు పై వంతెన పనులు జాప్యంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వర్టు వంతెన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. రోజులు గడుస్తున్నా వంతెన పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులుకు ఆదేశించారు. ఇక్కడ వంతెన పనులు మెల్లగా సాగుతూ ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన మంగళవారం నిర్మాణం పనులను పరిశీలించారు. చాలా రోజుల నుంచి ఎక్కడ పనులు అక్కడే ఉన్నట్టు కనిపించడంతో వంశీకృష్ణ కాంట్రాక్టర్ పై అసహనం వ్యక్తం చేశారు. దగ్గరుండి పనులు పర్యవేక్షించాల్సిన అధికారులపై అసంతృప్తి వెళ్ళబుచ్చారు. రోజుల తరబడి పనులు చేస్తే ప్రజలు ఎలా ప్రయాణాలు చేస్తారని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది పడే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదే లేదని కాంట్రాక్టర్కు హెచ్చరించారు. కుంటి సాకులు చెప్పి రోజులు విడిచి పనిచేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కల్వర్టు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్రాండిక్స్ ఇండియా హౌస్ కీపింగ్ సిబ్బందితో ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ పార్క్-లోని అన్ని యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న హౌస్ కీపింగ్/ జానిటర్స్ సిబ్బందితో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. గత పదిహేను సంవత్సరాలుగా సంస్థకు అంకితభావంతో సేవలందిస్తున్న హౌస్ కీపింగ్ సిబ్బంది అందరూ ఇందులో పాల్గొన్నారు. బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి వారి యోగ క్షేమాలు, సంస్థ తరఫున అందుతున్న సౌకర్యాలు, వసతులు గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ వ్యక్తిగత అనుభవాలు, ఉద్యోగ ప్రయాణం, కుటుంబ నేపథ్యాలను పంచుకున్నారు. చాలామంది సిబ్బంది తమ పిల్లలను ఇంజినీరింగ్, ఎం.బి.ఏ., బి.ఫార్మసీ వంటి ఉన్నత విద్యారంగాలలో విజయవంతంగా చదివించగలుగుతున్న దానికి సంస్థ అందిస్తున్న సహాయాన్ని కొనియాడారు. అలాగే, సంస్థ సహకారంతో పిల్లల పెళ్లిళ్లు నిర్వహించి వారు ఆనందంగా జీవిస్తున్నారని గర్వంగా వివరించారు. సమావేశంలో భోజన వసతి, రవాణా సౌకర్యం, ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ సదుపాయాలపై కూడా చర్చ జరిగింది. ఈ సదుపాయాలు వారి జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. తమ పిల్లల విద్యాభివృద్ధి కోసం సంస్థ స్కాలర్‌షిప్ విధానాన్ని ప్రవేశపెట్టాలని వారు అభ్యర్థించారు. యాజమాన్యం దీనిపై సానుకూలంగా స్పందిస్తూ, తగిన విధానాన్ని సిద్ధం చేసి త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ ఆత్మీయ సమావేశం సంస్థ సిబ్బంది మధ్య ఉన్న పరస్పర విశ్వాసాన్ని మరింత బలపరిచింది. అలాగే హౌస్ కీపింగ్/ జానిటర్స్ సిబ్బందికి సంస్థ కల్పిస్తున్న సంక్షేమ దృక్పథాన్ని స్పష్టంగా ప్రతిబింబించిందని బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి వివరించారు. ఈ సమావేశంలో బ్రాండిక్స్ సంస్థ పరిపాలనా విభాగం ప్రతినిధులు శ్రీరామ్, నాయుడు, రాజు, రఘు, అబాన్స్ సంస్థ జనరల్ మేనేజర్, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

నర్సీపట్నం, జూలై 8, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో జర్నలిస్టులకు మాట ఇచ్చిన విధంగా వారి కోసం, వారి కుటుంబ సభ్యులు కోసం ఈనెల 13న నర్సీపట్నం జెడ్పీ పాఠశాలలో మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు వరకూ శిబిరంలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన సమస్యలను నిపుణులు అయిన వైద్యులు పర్యవేక్షణలో ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే వెరికోస్ వెయిన్స్ వాపులు వంటి సమస్యలను కూడా వైద్యులు చికిత్స అందిస్తారని, 3,500 విలువ గల డాప్లర్ స్కానింగ్ ఉచితంగా చేస్తారని తెలిపారు. జర్నలిస్టులు ఈ ఉచిత మెగా నేత్ర, వెరికోస్ వెయిన్స్ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9069142142 సంప్రదించాలని కోరారు.

# లోకేష్ బెంగుళూరు పర్యటన

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేష్ చేసిన బెంగుళూరు పర్యటన సూపర్ సక్సెస్ అయింది. సత్వా గ్రూపు ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపిన కొద్దిగంటల్లోనే ప్రముఖ రియాలిటీ సంస్థ సత్వ గ్రూపు ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది. సత్వా గ్రూపు ఆధ్వర్యాన విశాఖ నగరంలో 30ఎకరాల విస్తీర్ణంలో సత్వా వాంటేజ్ మిక్స్ డెవలప్ మెంట్ క్యాంపస్‌ను రూ.1500 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా 25వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. సత్వా గ్రూపు చేపట్టబోయే వాంటేజ్ ప్రాజెక్టులో గ్లోబల్ స్టాండర్డ్స్‌కి అనుగుణంగా గ్రేడ్ – ఎ ఆఫీసులు, ప్రీమియం రెసిడెన్షియల్ యూనిట్లు, స్మార్ట్ అర్బన్ సదుపాయాలు ఏర్పాటుచేస్తారు. అధునాతన సాంకేతికతలతో దూసుకెళ్తున్న విశాఖ మహానగర అభివృద్ధిలో సత్వా క్యాంపస్ మైలురాయి కానుంది. ఇదిలాఉండగా మంత్రి లోకేష్ బెంగుళూరు పర్యటనలోనే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో 10వేల ఉద్యోగాలు కల్పించే జిసిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఎపి ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చుకుంది. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖపట్నంలో జీసీసీ కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం సంస్థ మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు ఏఎన్ఎస్ఆర్ మద్దతునిస్తుంది. సంస్థ సిఇఓ లలిత్ అహూజా మాట్లాడుతూ ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుంది, విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్లలో ఎపిలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం, ఇందులో ఐటి, జిసిసి రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహా నగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్‌గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగుళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారుచేయాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జిసిసిలదే కీలకపాత్ర, కొద్దినెలల్లోనే మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జిసిసిలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టిసిఎస్, కాగ్నిజెంట్‌లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించాం. భారత్ లోని టాప్ -100 ఐటి కంపెనీలను ఎపికి రప్పించాలన్నదే మా లక్ష్యం. కేవలం ప్రోత్సహకాలు అందించడమే గాక ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. జిసిసిల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, క్లౌడ్, ఎఐ సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌ను బలోపేతం చేస్తూ టాలెంట్ పైప్ లైన్ కోసం పలు కంపెనీలతో కలసి పనిచేస్తున్నాం. విశాఖ నగరంపై ఇప్పటికే ప్రపంచస్థాయి సంస్థలు దృష్టి సారించాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారిగా అతిపెద్ద డాటా సెంటర్ ను నిర్మించబోతోంది. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సిటీని విశాఖలో అభివృద్ధి చేస్తున్నాం. ఇక్కడ హైపర్ స్కేల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు, ఎఐ ల్యాబ్‌లు, ఎనలిటిక్ హబ్‌లు, కంప్యూటింగ్ క్లస్టర్లతో కలసి ఉంటాయి. విశాఖ నగరం ప్రపంచంలోనే డిజిటల్ లీడర్ షిప్‌కు సిద్ధం ఉందనడానికి ఇదొక సంకేతం. మేము కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా ఫలితాలపై శ్రద్ధ వహిస్తున్నాం. టిసిఎస్, కాగ్నిజెంట్ రాకతో ఐటి, జిసిసి రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు సాధించాలన్న మా లక్ష్యంలో 12శాతం ఇప్పటికే నెరవేరింది. ఎమర్జింగ్ సిటీస్ ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా అమరావతి, తిరుపతి, అనంతపురం, కాకినాడ వంటి నగరాల్లో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రర్ అభివృద్ధి చేస్తున్నాం. గ్లోబల్ సిటీ విశాఖకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ కోసం భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. విశాఖ నగరాన్ని ప్రపంచ జిసిసి నూతన రాజధానిగా మార్చేందుకు మాతో కలసి పనిచేయండి. విశాఖలో నూతనాధ్యాయం కోసం మేం చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎపి ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. కాగా మంత్రి నారా లోకేష్ చర్చల ద్వారా ఒకేరోజు విశాఖపట్నంలో 35వేలమందికి ఉద్యోగాలు కల్పించే రెండు భారీప్రాజెక్టులను రప్పించి రికార్డు సృష్టించారు.

# వైఎస్ ఆశయాలను కొనసాగించాలి

## గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి దేవన్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయా లను కొనసాగిం చాలని వైసీపీ గాజువాక నియోజక వర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. వైయస్ రాజ శేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్‌లో వైయస్ఆర్ విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెం కటరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయిం బర్స్మెంటు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చా రన్నారు. ఇప్పుడు కూడా దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు చేస్తున్నారంటే అందుకు వైయస్ఆర్ కారణ మన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు సుజాత, పల్లా చిన్నతల్లి, భూపతిరాజు శ్రీనివాస రాజు, పల్లా సురేష్, మంత్రి శంకర నారాయణ, కొయ్య భారతి, మొహమ్మద్ గౌస్, జీలకర్ర నాగేంద్ర, గొందేసి వెంకటరమణ రెడ్డి, కటికల కల్పన, ఇళ్లపు రాము, పల్లా పెంటరావు, దామోదర్, పూడి శాంతి, తిప్పల స్వాతి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగులపాలెం, కృష్ణాపురం గ్రామాలలో సోలార్ గ్రిడ్‌కి సన్నాహాలు

పద్మనాభం, జూలై 8, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ఉన్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులకి విద్యుత్‌ను అందించడానికి సోలార్ గ్రిడ్‌ను ఏర్పాటు చేయడానికి విద్యుత్ శాఖ అధికారులు సన్నహాలు చేస్తున్నారు. పిఎం కుసుమ పథకంలో బాగంగా ఈ గ్రిడ్‌ల ఏర్పాటుకి అవసరమైన ప్రభుత్వ స్థలాల కోసం మంగళవారం విద్యుత్ శాక ఎస్.ఈఈ శ్యాంబాబు, డిఈఈ పి.శ్రీనివాసరావు, ఎడిఈ రాజశేఖర్, ఎఈఈలు జగన్మోహన్, అప్పలనాయుడు తహశీల్దారు ఆనందరావుతో మాట్లాడారు. ఈగ్రిడ్ ఏర్పాటుకి ఏనుగులపాలెంలో 14 ఎకరాలు, కృష్ణాపురం గ్రామంలో స్ప్రింగుఫీల్డ్ పాఠశాల వద్ద 14 ఎకరాల ప్రభుత్వ స్థలంను ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. దీంతో సోలార్ గ్రిడ్ ఏర్పాటుకి త్వరలో చర్యలు చేపడుతున్నట్లు వారు అన్నారు. ఈ గ్రడ్ ద్వారా మండలంలో ఉన్న 2471వ్యవసాయ విద్యుత్ బోర్లుకి విద్యుత్ సరఫరా అవుతుందని జగన్మోహన అన్నారు.

# గిరి ప్రదక్షిణకు ట్రాఫిక్ ఆంక్షలు

8వ పేజీలో

కాలినడకన రావి చెట్టు జంక్షన్ నుంచి గాంధీనగర్, కోనేరు మీదుగా కలశం జంక్షన్ చేరుకోవలెను. గిరిప్రదక్షిణ నిమిత్తం వేపగుంట, గోపాలపట్నం నుంచి వచ్చు భక్తులు సింహపురి కాలని వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశములు అయిన ఆర్టీసీ స్థలం, జీవీఎంసీ పార్క్, వివిమ్మర్టీయే స్థలములలో వాహనములను నిలుపుకొని కాలినడకన తొలి పావంచ వరకు చేరుకొనవలెను. గిరిప్రదక్షిణ నిమిత్తం, హనుమంతవాక వైపు నుండి వచ్చే బస్సులు అడవివరం డైరీ ఫారం జంక్షన్, టి.జి.ఓ., పాయింట్ అరిలోవ లాస్ట్ బస్సు స్టాప్ మీదుగా స్పిల్ డెవలప్మెంట్, డంపింగ్ యార్డ్ జంక్షన్ వద్ద మీ వాహనాలను పార్క్ చేసి అచ్చట దేవస్థానము వారు ఏర్పాటు చేసిన ఉచిత చిన్న బస్సులలో అడివివరం వద్ద గల బస్ స్టాప్/ప్రైవేట్ కాలనీ వరకు చేరుకొన వలెను. అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు ప్రైవేటు ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనదారులు విశాఖపట్నం సిటీలోనికి అనుమతించబడవు. వారు ప్రత్యామ్నాయంగా లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం గుండా ప్రయాణించవలెను. శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి అనకాపల్లి వైపు వచ్చు ప్రైవేటు ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహన దారులు నగరంలోకి రాకుండా ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి చేరుకోనవలెను. గిరిప్రదక్షిణ కు వచ్చు భక్తుల రద్దీ దృష్ట్యా విశాలాక్షి నగర్ బీచ్ రోడ్ జంక్షన్ నుండి కురుపాం బీచ్ రోడ్ జంక్షన్ వరకు ఎటువంటి వాహనములు అనుమతించబడవు. హనుమంతవాక జంక్షన్ మరియు వెంకోజీ పాలెం జంక్షన్ వద్ద భక్తులు రహదారి దాటుట వలన వాహనదారులకు కొద్దిపాటి అసౌకర్యం కలిగినప్పటికీ, జాతీయ రహదారి గుండా ప్రయాణించి, గమ్యస్థానం చేరుకొనవలెను. జోడుగుల్లపాలెం జంక్షన్ నుంచి హనుమంత వాక జంక్షన్ వైపునకు, హనుమంతవాక జంక్షన్ నుండి జోడుగుల్లపాలెం జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములు అనుమతించబడవు. ఆయా పరిసర ప్రాంతవాసులు విశాలాక్షి నగర్ మెయిన్ రోడ్డు గుండా ప్రయాణించి ఎన్నీఐ జంక్షన్ వద్ద జాతీయ రహదారిని చేరుకొనవలెను. సీతమ్మధార, అల్లూరి సీతారామరాజు స్టాట్యూ జంక్షన్ నుంచి వెంకోజీపాలెం జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. ఆరిలోవ హెల్త్ సిటీకి వెళ్ళవలసిన వారు ఉత్తమ్ నగర్, ఓల్డ్ డైరీ ఫార్మ్ జంక్షన్ వైపు నుండి ఆరిలోవ మీదుగా ప్రయాణించి, అచ్చట నుండి హెల్త్ సిటీకి చేరుకొనవలెను. వెంకోజీపాలెం జంక్షన్ నుండి అప్పుఘర్ జంక్షన్ వైపు వెళ్ళు అన్ని వాహనములను, భక్తుల రద్దీ దృష్ట్యా అనుమతించబడవు. అనకాపల్లి, రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ వెళ్ళవలసిన అన్ని ప్రైవేటు వాహనాలు, ప్రైవేట్ బస్సులు ఆనందపురం వద్ద మళ్ళించబడును. కావున తగు చర్యలు తీసుకోవలెను. ఇనార్బిట్ మాల్ దగ్గర నుండి కైలాసపురం, ఎన్జీవోస్ కాలనీ, మాధవధార ఉడా కాలనీ మీదుగా మారియట్ హోటల్ వరకూ (48 ఏ బస్సు రూటులో) ఎటువంటి వాహనములు అనుమతించబడవు. అలాగే మాధవధార జంక్షన్ నుండి మాధవ స్వామి గుడి వరకు, లేరు ప్రయాణం రోడ్డు నందు కూడా ఎటువంటి వాహనాలు అనుమతించబడవు.-జాతీయ రహదారి ఎన్హెచ్‌సైడ్ ప్రక్కన ఉన్న అమ్మ వంటిల్లు దగ్గర నుండి కుమారి కళ్యాణ మండపం వరకు ఎటువంటి వాహనాలకూ అనుమతి లేదు. విజయనగరం, శ్రీకాకుళం వైపు నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు, ఎయిర్పోర్టుకు, బస్ స్టేషన్‌కు, గాజువాక వైపు వెళ్ళు అన్ని వాహనములను ఆనందపురం నుండి పెందుర్తి మీదుగా చేరుకొనవలెను.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. వైఎస్సార్

గాజువాక,జూలై 8,ప్రభాతవార్త

ఏపీలో సంక్షేమ పథకాలకు బ్రాండ్ నేమ్ దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ అని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దగంట్యాడ జంక్షన్ వద్ద 75 వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 100మంది నిరుపేద మహిళలకు దేవన్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈసందర్భంగా దేవన్ మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 2003 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా నుండి ఇచ్ఛాపురం జిల్లా వరకు పాదయాత్ర చేసి ఈ యొక్క రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకొని ఒకసారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలు కోరడం జరిగింది. 2004లో ముఖ్యమంత్రిగా ప్రజా అవకాశం ఇచ్చారు నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో పెట్టలేని కూడా హామీలు నెరవేర్చి ద్వారా రుణమాఫీ గాని, వృద్ధులకి పెన్షన్లో, రెండు రూపాయలకే కిలో బియ్యం, ఫ్రీ పవర్ నిర్మాణాలకు 50% ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది, అలాగే కాంట్రాక్ట్ లేబర్ వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజల హృదయాల్లో నిలిచారు వాళ్ల తనయుడు 2019 నుండి 2024 వరకు ఈ ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏడాది పూర్తయినప్పటికీ ఈ రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి దుర్మార్గమైన రాక్షస పాలన పరిపాలన అందిస్తూ దాన్ని మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాజువాక నియోజవర్గం అన్ని వార్డులో కూడా ఇంటింటా ప్రచారం చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గొందేశి శ్రీనివాస్ రెడ్డి( బుజ్జి ), మరుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, గొం దేశ వెంకటరమణారెడ్డి, పెద్దరెడ్డి, వెంపాడ అప్పారావు, పెట్లా రెడ్డి, ములకలపల్లి వెంకటేష్,గొందేశి సుమన్ రెడ్డి టేకటి శ్రీను, వాసు అప్పల రెడ్డి, గేదల మధుసూదన్, నమ్మి సింహాద్రి, మొల్లి ఆనంద్, గొందేశి కొంచయ్య రెడ్డి, కోరుబిల్లి అప్పారావు,గొందేశి నాగిరెడ్డి,గొందేశి అప్పల రెడ్డి, వానపల్లి ప్రసాద్, పెద్దాడ కనకరాజు, కుర్రం దాస్ వంశీ , తిప్పల గురునాథ్, వెంపాడ ఆనంద్ రెడ్డి, వెంపాడ పెంటయ్య రెడ్డి, గెద్దాడ అప్పలరాజు, చెన్నారావు , తదితరులు పాల్గొన్నారు.

# నేడే సింహాద్రినాధుని గిరి ప్రదక్షణ

సింహాచలం, జూలై 8, ప్రభాతవార్త

సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 9న జరిగే గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలనీ ఈవో వేంద్ర త్రినాధరావు పిలుపునిచ్చారు. శ్రీ మహావిష్ణువు కొలువైయున్న పరమ పవిత్రమైన సింహగిరి చుట్టూ ప్రదక్షణ చేస్తే భూ ప్రదక్షణ పుణ్యం దక్కుతుందని ప్రతీతి ప్రకృతి సోయగాలతో సింహగిరి పున్నమి కాంతులతో కాలినడకన ప్రదక్షణ చేయడం ద్వారా ఆరోగ్యం కూడా పొందవచ్చునని పెద్దలు చెబుతారు. అంతటి విశిష్టమైన ఆషాడ పున్నమి వచ్చేసింది. భక్తి విశ్వాసాలతో భక్తజనులు 32 కిలోమీటర్లు ప్రదక్షణకి సన్నద్ధమవుతున్నారు. ఈసారి గత ఏడాదికంటే అధికంగా భక్తులు హాజరువుతారు అని అంచనాలతో జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాటులు సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మునుపన్నడు లేనివిధంగా దారి పొడవునా ప్రతి ఆరు కిలోమీటర్లకు ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లుస సమాచారం. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక విభాగాలతోపాటు, దేవస్థానం నుండి అధికారులను డిప్యూటేషన్‌పై నియమించారు. తొలి పావంచ వద్ద టెంకాయలు కొట్టెందుకు భక్తులు కోసం 55 క్యూలు ఏర్పాటు చేశారు. కొండ చుట్టూ 29 చోట్ల విశ్రాంతి కేంద్రాలు, ప్రతి చోట తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు వైద్య సదుపాయాలు కల్పిస్తు న్నారు. గిరి ప్రదక్షణకి వచ్చే భక్తులు సింహాచలం తొలిపావంచకు చేరుకొని మనసులో కోరికలను సింహాద్రినాధునికి నివేదించు కుంటారు. టెంకాయ కొట్టి గిరి ప్రదక్షణ ప్రారంభిస్తారు. స్వామివారి సింహగిరి ప్రదక్షణ కు లక్షలాది మంది భక్తుల తరలి వచ్చే అవకాశం ఉన్నందున.. ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు కాలినడకన సింహగిరిప్రదక్షిణ 32 కిలోమీటర్ల తిరుగునందున, 32 కిలోమీటర్ల మేర కిలోమీటర్ కి ఒక మెడికల్ క్యాంపు, డి ఎం, అండ్ హెచ్ఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం జీవీఎంసీ హెల్ప్ లైన్,టోల్ ఫ్రీ నెంబర్‌లను ఏర్పాటు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలియజేశారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో లక్షలాదిమంది భక్తులు 32 కిలోమీటర్లు ప్రదక్షణ చేస్తారని వారి సౌకర్యార్థం జీవీఎంసీ హెల్ప్ లైన్ నెంబర్ 0891-2507225, ఆపరేషన్ సెంటర్ ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 లను ఏర్పాటు చేసిందని తెలియ జేశారు. స్వచ్ఛంద సంస్థలు సహకారంతో కొండ చుట్టూ 38 స్టాల్స్ ఏర్పాటు చేసి మజ్జిగ,టీ,కాఫీ, పులిహార, ఫలహారాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేశారు. 9 మధ్యాహ్నం 2 గంటలకు కొండ దిగువన స్వామి వారి తొలి పాంచాల వద్ద నుండి స్వామివారి పుష్ప రథం ప్రారంభమవుతుందన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు కొబ్బరికాయ కొట్టి ఈ రథం ప్రారంభి స్తారని ఆలయ ఈవోవేంద్ర త్రినాధరావు తెలిపారు. వీటితో పాటు వివిధ ప్రాంతాల్లో జివిఎంసి వారి సహకా రంతో సుమారుగా 400 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైతే ఇంకా అదనంగా ఏర్పాటు చేసేందుకు ప్రయ త్నాలు చేస్తున్నామన్నారు. భక్తులకు కల్పించాల్సిన మెరుగైన ఏర్పాట్లకు సంబంధించి మంగళవారం ఈవో కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో భక్తులకు కల్పించవలసిన మెరుగైన ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో చర్చించారు. గిరి ప్రదర్శన సందర్భంగా ఈ నెల 9, 10 తేదీల్లో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ తెలిపారు. 9 తేదీన సింహగిరికి వచ్చే భక్తులకు రాత్రి 9 గంటల వరకు దర్శనము లభించునని తెలిపారు. 10న ఆషాడపౌర్ణమి తుది విడత చందన సమర్పణ సందర్భముగా తెల్లవారు జామున గం..2:00లకు స్వామి వారికి సుప్రభాతం, తదుపరి చందనం సమర్పణం అనంతరం ఆరాధన బాల భోగం మరియు రాజభోగం నివేదన అనంతరము ఉదయం 5.30ని..లకు భక్తులకు దర్శనములు లభించును.కొండ దిగువన తొలి పావంచ నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాతఅడవివరం, ముడసర్లోవ, హనుమంతవాక, జోడుగుల్లపాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు.

# గోడ కడితే పడిపోద్ది..

8వ పేజీలో

మంగళవారం సింహాచలంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ చందనోత్సవంలో గోడ కూలిపోయి అమాయకులైన ఏడుగురు భక్తులు మరణించిన సంఘటన జరిగి రెండు నెలలే అయ్యింది.. ఇంకా ఎవరూ మర్చిపోలేదు.. దాని తర్వాత జరిగే ఉత్సవ ఏర్పాట్ల విషయంలో ఎంత అప్రమత్తంగా ఉండాలి? షెడ్ నిర్మాణానికి వాడిన ఐరన్ రాడ్లు కూడా వంగిపోయి ఉన్నాయి.. ఎంతో నమ్మకంతో గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు మనం ఏరకమైన భరోసా ఇస్తున్నాం.. అంటూ ఒక రేంజ్ లో ఫైర్ అయ్యారు. సింహాచలం దేవస్థానం ఇమేజ్ మసకబారిపోతోందని, ప్రజలు నవ్వుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జ్ ఇ.ఓ. అని మీరు నిర్లక్ష్యంగా ఉంటున్నారా? ఇక్కడ పని చేయడానికి ఆసక్తి లేకపోతే మీ ఇష్టం.. అని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ని నిలదీశారు. షెడ్ నిర్మాణానికి ఇచ్చిన టెండర్ షెడ్యూల్.. కూలిన తర్వాత కాంట్రాక్టర్ ఇచ్చిన వివరణను తెలుసుకున్నారు. తొలి పావంచల దగ్గర గతంలో ఎప్పుడూ షామియానాలు వేసేవారు. ఈసారి షెడ్ ప్రతిపాదన ఎందుకు చేశారని ప్రశ్నించారు. అదృష్టవశాత్తు ముందే షెడ్ కూలిపోయింది కాబట్టి సరిపోయింది.. అదే గిరి ప్రదక్షిణ రోజు జరిగి ఉంటే ఏమయ్యేది? అన్నారు. కొబ్బరి కాయలు కొట్టే తొలి పావంచల దగ్గర ఒకేసారి వేలల్లో భక్తులు వస్తారని, తొక్కిసలాట జరగకుండా సిబ్బందిని నియమించడంతో పాటు ఎక్కువ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే దేవస్థానం, పోలీస్ సిబ్బంది విషయంలో కఠినంగా ఉండాలని అధికారులకు చెప్పారు. గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు మంచినీరు.. మజ్జిగ.. అల్పాహారాలు.. అందించే స్వచ్ఛంద సంస్థలను నిరాశపరిచే రీతిలో వ్యవహరించవద్దని గంటా తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలగనంత వరకూ ఆ సంస్థల శిబిరాలు వారు అడిగిన చోట ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. కొండ మెట్లు జారిపోకుండా శుభ్రంగా ఉంచాలని.. లక్షల మంది భక్తులు వస్తున్నందున వ్యాధులు ప్రబల కుండా శానిటేషన్ విషయంలో అధిక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ధృవీకరణ పత్రాల ఆధారంగా స్థానికుల రాకపోకలకు అనుమతి ఇవ్వాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం, ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏ.ఈ.ఓ. ఎన్.ఆనంద్ కుమార్, ఎస్.డి.సి. గీతాంజలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సిహెచ్.వెంకట రమణ, రాంబాబు, గుర్రాజు, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, YELLAPU ADI SURYA KUMARI W/O YELLAPU RAMA VENKATA SIVA, previously called YALLAPU SURYA KUMARI R/O 8-17, GRANDHALAYAM VEEDHI, MUNAGAPAKA, ANAKAPALLI, now changed my name from YALLAPU SURYA KUMARI to YELLAPU ADI SURYA KUMARI Henceforth I will be called as YELLAPU ADI SURYA KUMARI for all purposes.
(Ro.No.13385)

★ I, YELLAPU RAMA VENKATA SIVA S/O YELLAPU APPALANAIDU, previously called YALLAPU RAMA VENKATA SIVA R/O 8-17, GRANDHALAYAM VEEDHI, MUNAGAPAKA, ANAKAPALLI, now changed my name from YALLAPU RAMA VENKATA SIVA to YELLAPU RAMA VENKATA SIVA Henceforth I will be called as YELLAPU RAMA VENKATA SIVA for all purposes.
(Ro.No. 13387)

★ I, SANIVADA SWATI W/O SANIVADA VENKATA RAMANA MURTHY previously called SANIVADA SWATI RAMANA MURTHY R/O SF-G/H, ANAND PRASTHA APTS., CHANDRAMPALEM, MADHURAWADA, VIZAG now changed my name from SANIVADA SWATI RAMANA MURTHY to SANIVADA SWATI Henceforth I will be called as SANIVADA SWATI for all purposes.
(Ro.No.13389)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ కింతాడ గోవింద రావు, తండ్రి : కింతాడ తవుడు, ఫ్లాట్ నెం.116, నార్త్ బ్లాక్, వుడా అపార్ట్‌మెంట్స్, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం – 530046. శ్రీమతి సవలపురపు సువర్ణ, భర్త: కింతాడ గోవిందరావు, ఫ్లాట్ నెం.116, నార్త్ బ్లాక్, వుడా అపార్ట్‌మెంట్స్, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం – 530046.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.26-12-2024న జారీచేసిన మరియు తేది.18.01.2025న దినపత్రికలలో ప్రచురించబడిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.26-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.12,36,036/- (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై ఆరు వేల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.27.12.2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.21.03.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 26-03-2025న (వార్త: విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.26-12-2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా మరియు గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం వద్ద 72.42 చ॥గ॥లు లేదా 60.55 చ॥మీ॥ల మొత్తంలో 14.75 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు కామన్ ఏరియా స్థల విస్తీర్ణంతో గల భవనం 5వ అంతస్తు నందు 651.85 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఎలక్ట్రికల్ కరెంట్ మీటర్ నెం.1635, మున్సిపల్ పాత అసెస్మెంట్ నెం.520100108821310, కొత్త అసెస్మెంట్ నెం.1086349544, డి.నెం. 31-32-21/171తో గల ఫ్లాట్ నెం.LIG-I-515. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.ఎల్ఐజి-518, దక్షిణం : కామన్ ఓపెన్ టాట్ -లాట్ స్పేస్, పడమర : సిసి రోడ్డు, ఉత్తరం : ఉమ్మడి మెట్లు.

తేది: 08-07-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# నర్సీపట్నంలో అభివృద్ధి యజ్ఞం

నాయకులతో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఒక్క సంవత్సరం కాలంలోనే రూ.311 కోట్లతో నర్సీపట్నం అభివృద్ధి అయ్యన్న మార్క్ గా కొనసాగింది. ఇందులో రూ.42.29 కోట్లతో గుంతలేని రోడ్లు నిర్మించబడినవి. గత ప్రభుత్వంలో అధ్వానంగా వదిలేసిన రోడ్లతో ప్రస్తుత పరిస్థితి తేడాను ప్రజలు వీడియో రూపంలో చూడాలంటే కరపత్రంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయొచ్చు" అని వివరించారు.

ప్రధాన అభివృద్ధి పాయింట్లు..

తాండవ జలాశయానికి శోభాయమానమైన రూపం.. స్పీకర్ ఆధ్వర్యంలో రూ.2.10 కోట్లతో గేట్ల లీకేజీ నివారణ, పూడిక తీత, మరమ్మత్తులు, తదితర 18 రకాల పనులు పూర్తి. అదనంగా ఎడమ ప్రధాన కాలువలో 15 కిమీ మేర పూడికతీతతో రూ.1.5 కోట్ల పనులు. ఇందివల్ల 6050 ఎకరాలకు లబ్ధి కలిగింది. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రూ.21 కోట్లతో అభివృద్ధి పనులు. డ్వాక్రా మహిళలకు రూ.35 కోట్ల ఆర్థిక తోడ్పాటు. పెన్షన్ల పంపిణీ ప్రభుత్వ పథకంగా కాకుండా ప్రజాసేవగా భావించి ప్రతి నెల 1వ తేదీన 41,350 మందికి రూ.17.49 కోట్లు పంపిణీ. మండలాల వారీగా .. నర్సీపట్నం: 5154, మున్సిపాలిటీ: 6975, గొలుగొండ: 8381, నాతవరం: 10946, మాకవరపాలెం: 9894, 5132 కొత్త రేషన్ కార్డులు మంజూరు. తల్లికి వందనం పథకం... ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సహాయం. మొత్తం 27,229 మంది విద్యార్థులు లబ్ధిదారులు. మెప్మా ఆర్.పి.లకు టాబ్‌లు పంపిణీ.. 60 టాబ్‌లు (రూ.20.4 లక్షల విలువ) పంపిణీ. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 33 మందికి రూ.40 లక్షలు సాయం.నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్యానికి రూ.1.17 కోట్లతో వాహనాలు. రూ.2.96 కోట్లతో అభివృద్ధి పనులు.5 ఏళ్ల వైకాపా పాలనలో లేకపోయిన వీధిలైట్లు ఇప్పుడు రూ.8.66 లక్షలతో ఏర్పాటయ్యాయి. 3882 క్వింటాల విత్తనాలు - 43.37 లక్షల సబ్సిడీతో రైతులకు పంపిణీ. మండలాల వారీగా.. నర్సీపట్నం మండలం 2952 మంది రైతులకు 666 క్వింటాల విత్తనాలు.. 8.45 లక్షల రూపాయలు. గొలుగొండ మండలం 2953 మంది రైతులకు602 క్వింటాల విత్తనాలు 8.42 లక్షల రూపాయలు. మాకవరపాలెం మండలం 1820 మంది రైతులకు 910 క్వింటాల విత్తనాలు 9.10 లక్షల రూపాయలు. నాతవరం మండలం 3443 మంది రైతులకు 1704 క్వింటాల విత్తనాలు 17.40 లక్షల రూపాయలు. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తరిమికొట్టిన అభివృద్ధి పరంపర ఇది అని విజయ్ పేర్కొన్నారు. "అయ్యన్న అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే అయ్యన్న" అన్న నినాదం ప్రజల్లో మారుమోగిపోతుందని అన్నారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర, గొలుగొండ మండల పార్టీ ప్రెసిడెంట్ అడిగర్ల నాని బాబు, కౌన్సిలర్ ధరమిరెడ్డి మధు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు వైఎస్సార్

### చీరలు పంపిణీ చేసిన 42వ వార్డు అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్




విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ ప్రజలకు గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడని 42వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్ కొనియాడారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్ అమర్ రహే వైఎస్సార్ జోహార్ అంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అక్కయ్యపాలెం ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో, 42వ వార్డులో వృద్ధులకు, మహిళలకు సుమారు 100 చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యంతో ఎంతోమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన జననాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. 42 వార్డు వైఎస్ఆర్సిపి నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేసారు.

## జగన్నాథుని ఆదాయం రూ.90లక్షలు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



టౌన్ కొత్తరోడ్‌లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర ముగియడంతో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రధాన ఉత్సవ అధికారి టి.అన్నపూర్ణ, ఆలయ ఈఓ టి.రాజగోపాల్ రెడ్డి, విశాఖ జిల్లా తనిఖీదారు ఎం.శ్రీధర్, ఉత్సవ్ కమిటీ సభ్యులు, పోలీసు వారి సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించారు. రథయాత్ర పది రోజులకుగాను హుండీ ఆదాయం రూ.19,42,570 వచ్చినది. ఈ సంవత్సరం రథయాత్ర మహోత్సవాలలో హుండీలతో కలిపి మొత్తం రూ.90,42,113 ఆదాయం వచ్చినది. క్రిందటి సంవత్సరం కంటే రూ 4,90,445 అధికంగా వచ్చింది. ఈ నెల 14న దేవస్థానం వద్దనే మహా అన్నదానం కార్యక్రమం జరుగుతుంది. శ్రీ స్వామి వారి రథయాత్రకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఈఓ రాజగోపాల్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



పద్మనాభం, జూలై 8, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పద్మనాభం, మద్దిగ్రామం, చిన్నాపురం, అనంతవరం జంక్షను, పాండ్రంగి గామాల లో మంగళవారం ఎంపీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పద్మనాభం వైసీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి రాంబాబు, జెడ్పీటీసీ గిరిబాబు, నాయకులు ఆదిబాబు, శివరామకృష్ణ, ఈశ్వరరావు, మద్ది, అనంతవరం జంక్షనులలో ఉన్న విగ్రహాలకు సత్యనారాయణ, బి.శ్రీను, కె.రమేష్, కె శ్రీను పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారు కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో బంగారప్పుడు, చైతన్య, ఎం.అప్పారావు, కోనరమణ, పాల్గొన్నారు.

## రేవిడి గ్రామంలో ఘనంగా జెట్లమ్మతల్లి గ్రామ దేవత వారాల పండుగ

పద్మనాభం,జూలై 8, ప్రభాతవార్త



మండలంలో రేవిడి గ్రామంలో కొలువ దీరిన జెట్లమ్మతల్లి గ్రామ దేవత పండుగను మంగళవారం స్థానిక ఆటోస్టాండ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్టాండ్ సభ్యులు కుటుంబ సమేతంగా కోలాటం, తప్పెటగుళ్లు, తదితర సాంకేతిక కార్యక్రమాలతో అమ్మవారి ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి పసుపు కుంకమలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబం పోషణకోసం ఆటోలు నడుపుతున్న తమను, కుటుంబ సభ్యులను చల్లగా చూడడం వల్ల ప్రతి సంవత్సరం అమ్మవారి పండుగను చేస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు కోలాటం నేర్పే గురువుకి వారు సన్మానం చేసారు.

## గొందేశీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



గాజువాక, జూలై 8, ప్రభాతవార్త

పెద్దగంట్యాడ జంక్షన్ వద్ద 75వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 100మంది నిరుపేద మహిళలకు దేవన్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమకార్యక్రమాలను ప్రవేశ పెట్టారని, ఉచితవిద్య, పేదవిద్యార్థులకు ఉన్నత చదువులు, వృద్ధాప్యపింఛన్లు అందించిన మహోన్నత వ్యక్తి వైస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం మనమంతా కృషి చేయాలని ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి నాయకత్వంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మారెడ్డిపూడి పరదేశి, నక్క వెంకట రమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, పెద్దిరెడ్డి, వెంపాడ అప్పారావు, పెట్ల రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గొందేశి సుమన్ రెడ్డి బేకటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న గిరిప్రదక్షిణ విజయవంతం చేద్దాం

### ప్రణతోస్మి గిరిపౌర్ణమి ఆల్బమ్‌ను అవిష్కరించిన గ్రేటర్ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త

సింహాచలం శ్రీ వరాహా లక్ష్మి నృసింహా స్వామి గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని సమిష్టి గా విజయవంతం చేద్దామని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆకాంక్షించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అధ్వర్యంలో రూపొందించిన ప్రణతోస్మి గిరిపౌర్ణమి ఆల్బమ్ ను మంగళవారం గ్రేటర్ కమిషనర్ కేతన్ గార్గ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భక్తి భావముతో ముందుకు సాగుదామన్నారు. గిరిప్రదక్షిణ సందర్భంగా ప్రణతోస్మి గిరిపౌర్ణమి ప్రత్యేక ఆల్బమ్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి భక్తి గీతాలతో భక్తులలో మరింతగా భక్తి భావాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రహ్లాదుడు రక్షణార్ధం సింహగిరి పై వెలిసిన సింహాద్రినాధుడు అత్యంత మహిమాన్వితుడన్నారు. సింహగిరి ప్రదక్షిణ భూపల ప్రదక్షిణ తో సమానమన్నారు. తన చిన్న నాటి నుంచి అనేక ఏళ్ళుగా గిరిప్రదక్షిణ ఉత్సవం లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆల్బమ్ కు రచన, స్వరకల్పన చేసిన జయప్రభ శర్మ మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా అప్పన్న ఉత్సవాలకు సంబంధించిన పాటలను సమకూర్చే అవకాశం కలగడం స్వామి అనుగ్రహం గా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ భక్తి గీతానికి అఖిల, సత్య శ్రీ గానం చేయగా శ్రీ వరాహా లక్ష్మి నృసింహా స్వామి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుడివాడ శ్రీనివాసరావు, భక్తులు కేతినీడి సాయి కుమార్, భోకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ఎస్.వి.ఎన్.ఎస్ భక్తి చానల్ ద్వారా ఈ ప్రత్యేక భక్తి గీతాన్ని విడుదల చేసారు.



## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి



మాధవధార, జూలై 8, ప్రభాతవార్త

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అన్నారు. 51వ వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి రెయ్యి వెంకటరమణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పుడా కాలనీలో ఉన్న కేర్ అండ్ లవ్ లో ఉన్న దివ్యాంగులకు అల్పాహారం అందించారు. అనంతరం రెయ్యి వెంకటరమణ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో అధికారం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పేదలు, బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని, రైతులకు ఉచిత కరెంటు, జలయజ్ఞం ద్వారా అనేకమైన ప్రాజెక్టులు చేపోరని, పోలవరం ప్రాజెక్టులకు అనుమతులు తీసుకొచ్చిన నేత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడడానికి 108ను తీసుకువచ్చిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.తిరుమలరావు, వరలక్ష్మి, ధర్మారావు, రాణి, వరహాల రావు, భాను చందర్, గణేష్, పైడి రాజు, జగన్, పైడి రాజు, అప్పలరాజు, పైడి రాజు, వెంకటరమణ, అప్పారావు, రామారావు, ఎర్రిబాబు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా మాధవధార గ్రామ దేవత కుంచుమాంబ అమ్మవారి పండుగ

మాధవధార, జూలై 8, ప్రభాతవార్త



మాధవధారలో కుంచమాంబ అమ్మవారు పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి అమ్మవారికీ మూర్రాటలు సమర్పించి మొక్కలు తీర్చుకొని దర్శనం చేసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చారు. ఎండ ప్రభావం ఎక్కువ ఉన్న దృష్యా భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిటీవారు విద్యుత్ అలంకరణతో వివిధ రకాల పూలతో దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామ దేవత పండుగ అవ్వడంతో గ్రామం అంతా హడావిడి నెలకొంది. మాధవధార కళింగ యూత్ అసోసియేషన్, మానవసేవే మాధవ సేవ అసోసియేషన్, వివిధ రకాల పలు సేవా సంఘాల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. నేల వేషాలు స్టేజ్ డాన్సులతో, కాళీ వేషాలుతో కలిసి ఊరిగింపుగా మాధవధార పుర వీధులు గుండా అమ్మవార్ల పూజరులు కంచరాణ కుటుంబ సభ్యులు అమ్మవారి ఘటాలను ఊరేగిస్తూ పండుగను గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సేవా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### -పేదలకు చీరలు పంపిణి



జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

స్నేహ జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్.సి. ఎం. ఏ.జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వన్ టౌన్ వివేకానంద సంస్థలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రివర్యులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా దక్షిణ నియోజకవర్గం 39వ వార్డులో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేద ప్రజలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందించారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలకు అందించి, ఎన్నో వేల కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందించిన ఆరోగ్య ప్రదాత రాజశేఖర్ రెడ్డి. ఆంధ్ర రాష్ట్రానికి, ప్రజలకు ఎనలేని సేవలను అందించారని ఆయన కొనియాడారు.

## గిరి ప్రదక్షణ సమన్వయంతో విజయవంతం చేద్దాం : గంటా శ్రీనివాసరావు

సింహాచలం, జూలై 8, ప్రభాతవార్త



సింహాచలం గిరి ప్రదక్షిణకు గత ఏడాది 7 లక్షల మంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి 10 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేవస్థానం, పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ తదితర విభాగాలన్నీ సమన్వయంతో ముందుకు వెళ్లి.. గిరి ప్రదక్షిణ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు జరిపారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. సేవ చేస్తామని ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలని, భక్తుల పట్ల స్నేహపూర్వకంగా మెలిగేలా సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారి గిరి ప్రదక్షిణ రథం బయలుదేరి.. రాత్రి 11 గంటలకు సింహాచలం చేరుకుంటుందన్నారు. ఈసారి గిరి ప్రదక్షిణలో మంచినీరు.. టాయ్ లెట్ల బాధ్యతలను దేవస్థానం స్థానంలో జీవీఎంసీ చూస్తుందని చెప్పారు. అవసరాన్ని బట్టి 50 ఉచిత బస్సులు నడుపుతామని, కొత్త గోశాల, సింహపురి లే అవుట్, అప్పన్నపాలెం తదితర ప్రాంతాల్లో విశాలమైన పార్కింగ్ స్థలాలు సిద్ధం చేశామని వివరించారు. గత ఏడాది స్వామివారిని మొదటి రోజు 33 వేల మంది.. రెండో రోజు 55 వేల మంది దర్శించుకున్నారని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ కార్పొరేటర్ పి.వి.నరసింహం పాల్గొన్నారు.

## మాజీ సిఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

గాజువాక,జూలై 8, ప్రభాతవార్త




జీవీఎంసీ 68వ వార్డ్ మిందిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ సి ఎం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,గుడివాడ అప్పల రామ్మూర్తి, గుడివాడ లతీష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం మనమంతా కృషి చేయాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంద్రన్ నూకరాజు, నేలపాటి సత్యవతి, శ్యాంబాబు, గొంతున శ్రీనివాస రావు, శ్రీనివాస్ రెడ్డి, గుర్రం త్రినాధ్, పాలూరు రాజు, రొక్కం వెంకట్రావు, పోలవరపు శ్రీహరి, వాకపల్లి శేఖరు, శాంత కుమారి, శశిభూషణ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గీతంలో సైన్స్ విద్యార్థులకు పరిశోధనా అవకాశం

### బిఎస్సీతో పాటు సామాజిక శాస్త్రాలు, బిజినెస్ కోర్సులు చదివే సదుపాయం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న నాలుగు సంవత్సరాల బిఎస్సీ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులు ఎటువంటి అదనపు రుసము చెల్లించకుండా మేనేజ్‌మెంట్, సామాజిక శాస్త్రాలకు సంబంధించిన సబ్జెక్టులను మైనర్ సబ్జెక్టులుగా ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె దీనికి సంబంధిచిన వివరాలను వెల్లడిరచారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు, 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. భౌతిక శాస్త్రంలో క్వాంటమ్ ఫిజిక్స్ వంటివి ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్ టెక్నాలజి వంటివి, బిసిఎ లో కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటివి ప్రవేశపెట్టామని తెలిపారు. నాలుగు సంవత్సరాల బిఎస్సీ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులు రెండు, మూడు సంవత్సరాలలో పరిశోధన ప్రాజెక్టులను చేపట్టే విధంగా ఇంటర్న్‌షిప్‌లతో ప్రోత్సహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. దీనికి సంబంధించి ప్రయోగశాలలను ఆధునీకీకరించినట్లు పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న వారిని ప్రాంగణ నియామకాలలో ఎంపిక చేసుకోవడానికి 46 సంస్థలు ముందుకు వచ్చాయని 85 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని వెల్లడిరచారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందగోరేవారు వివరాల కోసం గీతం వెబ్‌సైట్ ను సంప్రదించవచ్చునని సైన్స్ అడ్మిషన్ల కోఆర్డినేటర్ డాక్టర్ మాదవప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో లైఫ్ సైన్స్ విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, మేథ్స్ విభాగం అధిపతి డాక్టర్ వి.శిరీష, కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ టి.ఉమాదేవి, ఫిజిక్స్ అధిపతి ప్రొఫెసర్ సి.కవిత, ప్లేస్‌మెంట్ అధికారి ప్రభామహంతి తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రజల కోసం పుట్టి...ప్రజల పక్షాన నిలిచిన మహనీయుడు డా.వైఎస్సార్

గాజువాక, జూలై 8, ప్రభాతవార్త



ప్రజల కోసం పుట్టి.. ప్రజల పక్షాన నిలిచి..చివరి క్షణం వరకు ప్రజలే శ్వాసగా చేసుకున్న జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎం డి రజియా బేగం అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎం డి రజియా బేగం ఆధ్వర్యంలో ఏపీ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 62 వ వార్డ్ అల్లూరి సీతారామరాజు కాలనీ దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. అనంతరం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించిన మహోన్నత వ్యక్తి వైస్సార్ అని కొనియాడారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, డీసీసీ అధ్యక్షులు హాసిని వర్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమం లో సోడాదాస్ సుదాకర్,దాకారపు నూకరాజు, రమణ, ఎర్రయ్య, శ్రీను,అశ్రఫ్ షరీఫ్, దేవా, సుశీల్, హసన్ షరీఫ్ ,యూసుఫ్ సయ్యద్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు జీవీఎంసీ ఏర్పాట్లు సర్వం సిద్ధం

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

మహా విశాఖ నగరంలో నేడు జరగనున్న సింహాచలం శ్రీ వరలక్ష్మి నరసింహస్వామి గిరి ప్రదక్షిణకు జీవీఎంసీ చేపట్టిన ఏర్పాట్లు సర్వం సిద్ధం చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో లక్షలాదిమంది భక్తులు 32 కిలోమీటర్ల మేర ప్రదక్షిణలో పాల్గొంటారని తెలిపారు. వారి సౌకర్యార్థమై గత పది రోజుల నుండి గిరి ప్రదర్శన రోడ్డును పరిశీలించి భక్తులకు అవసరమయ్యే మౌలిక సౌకర్యాలపై కావలసిన ప్రణాళికలను అధికారులు సిద్ధం సిద్ధం చేసి ఆయా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. భక్తుల నడక మార్గంలో తొలి పావంచ నుండి అడివి వరం, పైనాపిల్ కాలనీ, బి ఆర్ టి ఎస్ రోడ్డు, చిన్న గదిలి, హనుమంతు వాక, తెన్నేటి పార్కు, లుంబిని పార్కు, వెంకోజీ పాలెం, సీతమ్మధార, కైలాసపురం రోడ్డు, మురళి నగర్, మాధవధార, మారియట్ హొటల్, ఎన్ ఎస్ టి ఎల్, లక్ష్మి నగర్, పాత గోశాల మీదుగా అవసరమైన మౌలిక సదుపాయాల కొరకు ఆయా ప్రాంతాలను గుర్తించి పలు ఏర్పాట్లు చేసామన్నారు. జీవీఎంసీ గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తుల దాహార్తిని తీర్చేందుకు మొత్తం 132 ప్రాంతాలలో 13400 వాటర్ బబుల్ క్యాన్ ల ద్వారా మంచినీరును అందించడం జరుగుతుందన్నారు. 177 శాశ్వత మరుగుదొడ్లకు అదనంగా మరో 500 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి రెండు టాయిలెట్స్‌కు ఒక పారిశుద్ధ్య కార్మికుడు చొప్పున మూడు షిఫ్ట్‌లలో 750 మందిని నియమించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనుల నిమిత్తం ఎప్పటి వ్యర్థాలు అప్పుడే వెలికి తీసేందుకు షిఫ్ట్‌కు 640 మంది చొప్పున మూడు సిట్లలో 1920 మంది పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయడమైనది అన్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం జీవీఎంసీ హెల్ప్ లైన్ నెంబర్ 0891- 2507225, కమాండ్ కంట్రోల్ నెంబర్ ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1800- 4250- 0009 భక్తులకు అందుబాటులో ఉంచడమైనది అన్నారు. భక్తుల కొరకు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కు సంబంధించి ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాస్లు, కవర్లు, స్పూన్లు, ఫోర్కు మొదలైన వినియోగించకుండా పర్యావరణ హితమైన వస్తువుల ద్వారా ప్రసాద వితరణ చేయాలని కమిషనర్ సూచించారు. భక్తులు నడిచే దైవ మార్గంలో అడుగడుగునా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున భక్తులు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని, తాము తీసుకున్న ప్రసాదం యొక్క కవర్లను ప్లేట్లను సమీపంలో ఉన్న డస్ట్ బిన్ లో వేయాలని కమిషనర్ ప్రజలకు, భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఎం.ఎస్.ఆర్.లేఔట్ పార్కును పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 8 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ 2 పరిధిలో గల ఎం.ఎస్.ఆర్ లేఔట్ పార్కుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన రెండవ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావు తో కలిసి ఎం.ఎస్.ఆర్.లేఔట్ పార్కును పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా కమిషనర్ మాట్లాడుతూ కొత్తగా నిర్మాణం చేపట్టిన ఎమ్మెస్సార్ లేఔట్ పార్కులో ఓపెన్ ఆడిటోరియం, జిమ్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ,వాకింగ్ ట్రాక్, లైటింగ్, బౌండరీ వాల్, హార్టికల్చర్ పనులను పరిశీలించి, ఆ పార్కును ఎప్పుడు, ఎంత నిధులతో అభివృద్ధిపరిచారని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన సచివాలయ కార్యదర్శులను వెంటనే విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని, ఖాళీలు ఉన్నచోట ఇన్చార్జ్ ప్రక్రియను నిర్వహించాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మికి కమిషనర్ ఆదేశించారు. అనంతరం సమీపంలో గల అపార్ట్మెంట్ సెల్లార్ ఫ్లోర్లో ఉన్న డస్ట్ బిన్లను పరిశీలించి, అందులో ఎన్నో రోజుల నుండి ఉండిపోయిన చెత్తను జీవీఎంసీ వాహనాలకు ఎందుకు అందించలేదని నివాసితులను ఆరా తీసి వారికి జరిమానాలను విధించమని సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్ కిషోర్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. అలాగే ఎదురుగా నూతనంగా నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ కు గ్రీన్ నెట్ కప్పి నిర్మాణం చేపట్టనందున , బిల్డింగ్ మెటీరియల్ రోడ్డుపై వేసి నిర్మాణం చేపడుతున్నందున వారికి నోటీసులు జారీ చేయాలని, అలాగే కొత్తగా నిర్మాణం చేపడుతున్న నిర్మాణాలకు తప్పనిసరిగా గ్రీన్ నెట్ కప్పి నిర్మాణాలు చేపట్టాలని భవన నిర్మాణదారులకు ఆదేశాలు జారీ చేయాలని వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి.ఎమ్.ఆర్.డి.ఎ -చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జీవీఎంసీ సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి తిరుపతిరావు, ఎస్టేట్ ఆఫీసర్ పి.ఎస్. నాయుడు, ఏపీడి శ్రీరామ్, మధురవాడ తహసిల్దార్ పాల్ కిరణ్, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో అరుదైన ఘనత సాధించిన కోరాడ సుమన్






గాజువాక, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ కరాటే శిక్షకుడు సుమన్ కరాటే విద్యలో అరుదైన ఘనత దక్కించుకున్నాడు. గాజువాకకు చెందిన కోరాడ సుమన్ జూలై 2 నుంచి 6వ తేదీ వరకు శ్రీలంక దేశంలో కొలంబోలో సుగతదాస ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. సౌత్ ఏషియన్ కరాటే డు ఫెడరేషన్ ఆధ్వర్యంలో 9వ క్యాడేట్, జూనియర్, అండర్ 21, సీనియర్ సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్ షిప్ ఒకటవ అండర్ 14 సౌత్ ఆసియా కరాటే కప్, ఎకెఎఫ్ రిఫరీ అండ్ కోర్స్ ఎగ్జామినేషన్స్ పోటీలలో భారతదేశం నుంచి 48 మంది మరియు వివిధ దేశాల నుండి 187 మంది మాస్టర్స్ పాల్గొన్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విశాఖ సీనియర్ కరాటే మాస్టర్ గాజువాకకు చెందిన కోరాడ సుమన్ అర్హత సాధించి సర్టిఫికెట్‌ను పొందారు. ఏషియన్ కరాటే ఫెడరేషన్ విభాగాలలో కుమిటి, కాటా విభాగాల్లో న్యాయ నిర్ణేతగా డిప్లమో పొందిన ఏకైక తెలుగు వ్యక్తిగా సుమన్ నిలిచారు. ఈ ఘనత సాధించిన సుమన్ ను పలు క్రీడా సంఘాలు, కరాటే కోచ్‌లు పలువురు క్రీడాకారులు అభినందిచారు.

## తూర్పులో వైఎస్సార్‌కు ఘన నివాళి

ఆరిలోవ, జులై 8, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 10, 13వ వార్డుల్లో జయంతిని ఘనంగా నిర్వహించారు. 13వ వార్డులో పార్టీ సీనియర్ నాయకులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వార్డ్‌లో ఉన్నటువంటి పేదలకు, మహిళలకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి విక్టర్, వానపల్లి ఈశ్వరరావు, సత్యాల సాగరిక, శిరీష, బేతా దుర్గారావు, కాకర గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### 10వ వార్డులో...

శాంతినగర్ కొండవల ప్రాంతంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పతివాడ కనకరాజు వెంకటలక్ష్మి, తులసీరామ్, చింత శీను ఒమ్మి పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/9/2025 12:07 AM Page 1






# పూర్తిస్థాయిలో నిర్వాసితులకు న్యాయం చేయండి..

- అప్పుడే పనులు ప్రారంభించండి :ఆర్డీవో "వివి రమణ" ఎదుట నిర్వాసితులు మొర.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పరిశ్రమల కోసం ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేయాలని ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని, అప్పుడే పనులు ప్రారంభించాలని ఆర్డీవో వివి రమణకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నిర్వాసితులు ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు తల్లా భార్గవ్, గంట తిరుపతిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం .అప్పలరాజు, ఎం. రాజేష్‌లు సమక్షంలో ఆర్డీవో వివి రమణకు మొరపెట్టుకున్నారు. ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కుటుంబంలో వేరైనా ప్రతి ఒక్కరికి వర్తించాలని ప్రతి ఒక్కరికి సంబంధించి వ్యక్తిగత అకౌంట్లోకి వారి పరిహారం జమ కావాలని అర్హులైన అందరికీ పరిహారం అందజేయాలని మరో మారు నిర్వాసితుల సమక్షంలోనే పూర్తిస్థాయిలో సర్వే చేయాలని ఆయనను కోరారు. మొదటి విడత మొత్తం పూర్తి చేసిన తర్వాతే రెండో విడత మొదలు పెట్టాలని అంతవరకు పనులు చేపట్టొద్దని ,చేపడితే ఆందోళన తప్పదని వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు కలిసి తెలియజేశారు. అనంతరం వారి సమస్యలపై స్పందించిన ఆర్డీవో వివి రమణ నిర్వాసితులకు ఎటువంటి సౌకర్యాలు జరుగుతున్నాయి ఏ విధంగా ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుంది. గ్రామం నుంచి కేటాయించిన రియాబిటేషన్ కాలనీ ఏర్పాటు ప్రాంతంలో విద్య, వైద్యం ,అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుతోపాటు గ్రామంలో ఏ విధమైన ముఖ్యమైన ప్రదేశాలు పోతున్నాయో అవన్నీ అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని మ్యాప్ ద్వారా తెలియజేశారు. ఏ ఒక్కరికి అన్యాయం జరగదని ,ఇప్పటికే ఎనిమిది లక్షల పరిహారం జిల్లా కలెక్టర్ స్పందించి దాదాపు తొమ్మిది లక్షల వరకు పెంచడం జరిగిందని వివరించారు. మీరు ముందుకు రావడం ఆలస్యమని, మేము అన్ని సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్డిఒ తెలిపారు. లాటరీ ద్వారా ఏ గ్రామానికి ఆ గ్రామమే



ఒకే చోట ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాసితులకు వివరించారు. ఇప్పటికే లే అవుట్ అన్ని అంగులతో సిద్ధమవుతుందని, ఆసక్తి ఉన్నవారు ఒకసారి పర్యవేక్షించవచ్చని సూచించారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అప్పలరాజు నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ విషయంలో పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డిఓ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏఒక్కరికి అన్యాయం జరగదని చెప్పారు. ఆర్డీవోని కలిసిన వారిలో రాజయ్యపేట, బుచ్చిరాజు పేట, చందనాడ ఎన్. నరసాపురం, తమ్మయ్యపేట, పాటిమీద గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఉన్నారు. ఉప తాసిల్దార్ నారాయణరావు, వైకాపా నాయకులు గొర్ల గోవిందు, కొవ్వూరి రమణ, గొడుగుల బంగార్రాజు పిక్కి తాతీలు, తల్లా అప్పలస్వామి లు ఉన్నారు.

## సమ్మె జయప్రదం చేయాలంటూ సీఐటీయూ బైక్ ర్యాలీ

**చోడవరం, జూలై 8, ప్రభాతవార్త**



ఉద్యోగులు, కార్మికులకు నష్టం చేసే కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని జూలై 9న జరుగు సమ్మెను కార్మికులు యాజమాన్యంది పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు బైక్ ర్యాలీ చోడవరం కోఆపరేటివ్ కాలనీ నుంచి కాలేజ్ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్, వినాయకుడి గుడి మీదుగా కొత్తూరు జంక్షన్ వరకు పురవీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకే కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత, అసంఘటిత తరగా కార్మికులకు సమగ్ర చట్టం, ప్రభుత్వ రంగ పరిరక్షణ వంటి డిమాండ్లపై దేశంలో కోట్లాది మంది జులై 9న సమ్మె నిర్వహిస్తున్నారని, ఈ ప్రభుత్వాలు దిగి రాకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కళ్యాణ, వై లోవరాజు, అప్పారావు, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు మజ్జి శంకర్, సత్యారావు, గణేష్, ప్రేమచంద్రశేఖర్ తదితరులు నాయకత్వం వహించారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**పాయకరావుపేట రూరల్, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని వెంకట నగరంలో ఘనంగా నిర్వహించారు. వెంకటనగరం గ్రామ పంచాయతీ సర్పంచ్, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బోడిపిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం బోడిపిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటనగరం, రాజానగరం గ్రామాలకు చెందిన వైకాపా కార్యకర్తలు వంకా దేవుడు, పాలిక నాగేశ్వరావు, సూరాడ శ్రీను, అర్జిల్లి పిట్టబాబు, బోడిపిల్లి సత్తిబాబు, మేడిశెట్టి ఆనంద్, యజ్జల పరమేష్, సూరాడ శ్రీ కృష్ణ, బోడిపిల్లి దేవుడు, గంగి రాజు, ఎరిపిల్లి యల్లారి, సూరాడ శివ, కోడా అప్పలరాజు, వంకా నాగరాజు, మేరుగు ధనరాజు, వంకా వరహాలు, అర్జిల్లి భూలోకయ్య, పాలిక నగేష్, అర్జిల్లి దేవుడు, కోడా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పాన్ షాపులు తనిఖీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నక్కపల్లి, ఎస్ .రాయవరం సర్కిల్ పరిధిలో ఉన్న కళాశాల పాఠశాలలకు వంద మీటర్ల ఉన్న పాన్ షాపులను సిఐ కె. కుమార స్వామి ,ఎల్. రామకృష్ణ ల ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు తోపాటు పలువురు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పొగాకు సంబంధించిన అమ్ముతున్న వంటి షాపుల్లో నిషేధించిన పదార్థాలను అమ్ముతున్నట్లు గుర్తించడంతో అటువంటి షాపులపై అపరాధ రుసుము విధించారు. నక్కపల్లిలో నేరుగా సిఐ కే కుమారస్వామి షాపులను తనిఖీ చేశారు. నిషేధించిన పదార్థాలను అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఆయనతోపాటు ఎఎస్ఐ సత్యనారాయణ, హెచ్ సి లు వెంకటరావు ,కిషోర్, కానిస్టేబుల్ చంద్రమోళి ,రమేష్, బంగారి లతోపాటు హోంగార్డులు ఉన్నారు.

## పాయకరావుపేట పిఎసిఎస్ ఛైర్మన్‌గా దేవవరపు రాజుబాబు నియామకం

**పాయకరావుపేట రూరల్, జులై 8, ప్రభాతవార్త**



పాయకరావుపేట పిఎసిఎస్ ఛైర్మన్ గా మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త దేవవరపు రాజుబాబు (అప్పారావు) నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజుబాబు హైదరాబాదులో నియోటెక్ రబ్బర్ ఇండస్ట్రీ స్థాపించి పలువురు యువకులకు ఉపాధి కల్పించారు. హైదరాబాదులోని పరిశ్రమలకు చెందిన టెక్నో క్రాట్స్ అసోసియేషన్ కోశాధికారిగా పనిచేస్తున్నారు. అలాగే హైదరాబాదులోని కూకట్ పల్లి నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ సభ్యులుగా ఉన్నారు. గతంలో రాజుబాబు తెలుగుదేశం పార్టీలో చేసిన సేవలను గుర్తించి మండలం లోని శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్‌గా గత టిడిపి ప్రభుత్వంలో నియమించారు. రాజుబాబు ఆధ్వర్యంలో పీహెచ్ సీ ఎంతగానో అభివృద్ధి చెందింది. రాజుబాబు నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రాజుబాబు మాట్లాడుతూ తనకు పదవి కల్పించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్

**మాకవరపాలెం, జూలై 8, ప్రభాతవార్త**



బడుగు బలహీన వర్గాల హృదయాల్లో శిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వైకాపా అధ్యక్షులు చిటికెల వెంకటరమణ అన్నారు. ఈ మేరకు రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినోత్సవం కొండలఅగ్రహారంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు( సర్వం) ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమాలలో ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా కొండఅగ్రహారంలో వైయస్సార్ పార్టీ జెండాను ఎగరవేసి ఉత్సాహంగా నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా తీసుకుని కట్ చేసి వైయస్సార్ నినాదాలు చేస్తూ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఇమ్మానియేల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంచారు. అదేవిధంగా తామర గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు గొంతిన హరిబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండలఅగ్రహారంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు రుత్తల వాసు, పెట్ల భద్రాచలం పోలిరెడ్డి వెంకటరమణ, వబ్బులరెడ్డి రమణ, గవిరెడ్డి ప్రసాద్,రుత్తల రాజు, పోతల వెంకయ్య నాయుడు, పాసేపు నాగేశ్వరరావు, అర్జ అప్పారావు,రుత్తల శ్రీను, పిల్లా శ్రీను నాయకులు కార్యకర్తలు, హాజరయ్యారు.

## కొబ్బరి మొక్క నాటిన ఎమ్మెల్యే సుందరపు

**రాంబిల్లి ప్రభాతవార్త**



మామిడివాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవనానికి ఊతమిస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కొబ్బరి మొక్క నాటడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 రకాల పండ్ల జాతులకు ప్రాధాన్యం ఇవ్వగా నేల స్వభావం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను అందిస్తున్నామన్నారు, అనంతరం 110 మొక్కలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు మోటూరు శ్రావణి, సర్పంచ్ మట్ట అప్పలనరస,లీదీవీ జయ మాధవి, నివీళిదీ రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వారికి ప్రత్యేక పూజలు

**అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త**



దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు భాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ బేడ మండపం చుట్టూ స్వామివారి ఉత్సవ విగ్రహాలతో బేడా సేవా కార్యక్రమం భక్తులతో నిర్వహించారు. జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.ఎల్ సుధారాణి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెను ఆలయ కమిటీ సభ్యులు, ఈవో ఘనంగా సత్కరించారు. అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని సంస్థ సభ్యులచే సంకీర్తనలు, జానపద నృత్యాలు భక్తులు ఆకట్టుకున్న. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి మురళీకృష్ణ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు గోలి మురళి దిబీ నూకరాజు వేదుల సూర్య ప్రభ, కొణతాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు వరుసలో ఉంటాది

- రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా

**అగనంపూడి, ప్రభాతవార్త**



ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరం సందర్భంగా తొలి అడుగు కార్యక్రమం 85వ వార్డు దెదిబ్బ పాలెంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, రైతు భరోసా, గుంతలు లేని రోడ్లు, అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. రానా రోజుల్లో ప్రతి పేదవాడికి కూడా సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. గాజువాక నియోజవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ ఇ ల్లపు వరలక్ష్మి ప్రసాదు, వార్డ్ అధ్యక్షుడు కర్ర దశంద్ర, నాయకులు గంతకో రు అప్పారావు, కసిపల్లి శ్రీను, చందు రమేష్, పలక అచ్చుతూ, ముచిరాజు, అండి బోయిన మంగరాజు, చి త్తా కనకరాజు, చిత్త గణేశు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, గురుమూర్తి, ఈగల పో లీ నాయుడు, కత్తి తిలక్, ఈగల నరసింహారావు, తలారి శ్రీను, తలారి రమణ, శి రంశెట్టి బాబ్జి,మహిళలు గంతకూర సత్యవతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు - పేదలకు వస్త్రాలు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని ఉపమాకలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంద మంది పేద మహిళలకు జడ్పిటిసి గోశల కాసులమ్మ, రాష్ట్ర బీసీ నాయకులు గొర్ల బాబురావు, ఎంపీటీసీ బుజ్జి, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు తదితరులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తిని అన్నారు. తన ఆశయాలతో నెరవేర్చేందుకు ముందడుగు వేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఎంతో సంతోషింపచేసేయని,ఈనాటికీ ఆ పథకాలను మర్చిపోలేకపోయారని, అటువంటి వ్యక్తి ని ప్రజలు ఎంత వేగంగా ముఖ్యమంత్రి స్థాయిలో చూస్తామంటూ ఎదురుచూస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో దేవుళ్ళు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధ బత్తుల కృష్ణ, మన బాల తాతారావు, ఎరుపల్లి నాగేష్, కొప్పిశెట్టి వెంకటరమణ, గొర్ల నాగ అప్పలరాజు, మెరుగు కొర్లయ్య, కొవ్వూరు రమణ, సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటివేత

**కసింకోట, జూలై 8, ప్రభాతవార్త**



మండలంలోని ఉగ్గినపాలెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు భూములలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కసింకోట మండలం సంబంధించిన 42 రైతులకు 30 ఎకరాలలో పండ్ల తోటలు పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలకు ఎకరానికి 94,000 వస్తాయి అని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం డిప్యూటీ పవన్ కళ్యాణ్ సీ.ఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారము అన్ని మండలాల్లో చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా కసింకోట మండలంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, నాయకులు కాయల మురళి, ఉగ్గన రమణ మూర్తి,కలగా స్వామేశ్వరరావు, బలిజ ముసిలినాయుడు, కలగా గోవిందా, ఎంపీపీ కలగా లక్ష్మీగునయ్య నాయుడు, సోమేశ్వరరావు కలగ గోవింద, అధికారులు క్లస్టర్ ఏ.పి.డి మణికుమార్, ఎంపీడీవో రవికుమార్, ఈ.వో.పీ.ఆర్డి వెంకటలక్ష్మి, ఉపాధి హామీ పథకం ఏ.పీ ఓ మల్లశ్రీనివాసరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కామేష్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ చిన్నారి పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని బంగారమ్మపేట అంగన్వాడి కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు హాజరు వారికి తయారుచేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. కేంద్ర నిర్వహణ చూసి సంతోషం వ్యక్తం చేశారు ఈ ఓ ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరం

- ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్

**రాజుచోడవరం, జులై 8, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టంగా తీసుకున్న ప్రతి నెల 8 తేదీన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా చోడవరం మండలం రాయపు రాజుపేట, కొత్తకోట గ్రామంలో మంగళవారం చోడవరం నియోజవర్గ శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లె పచ్చగా ఉండాలంటే మొక్కలు పెరగాలని తద్వారా పరిసరాలు అహ్లాదకరంగా ఉండడం చక్కని వాతావరణం ఏర్పడి కలుషితం లేని వాయువును ఆస్వాదించవచ్చని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి ప్రతినెల 8వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకున్నారని కాబట్టి ప్రతి కార్యకర్త తమ గ్రామాల్లో మొక్కలు పెంచాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంల మండల పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, రాయపు రాజుపేట సర్పంచ్ రాము నాయుడు, వెంకన్నపాలెం సర్పంచ్, మోల్లు ఈశ్వరరావు అధికారులు, నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడుపమ్మకు వెండి ఆభరణాలు బహూకరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయానికి మంగళవారం కాకినాడ జిల్లా నాగులాపల్లి కి చెందిన అనిశెట్టి సుబ్బిరెడ్డి సునీత కుమారి, సత్యానంద రెడ్డి,ఈశ్వరి దంపతులు సుమారు రూ. లక్ష విలువైన వెండి ఆభరణాలు అందజేశారు.అమ్మవారికి వెండి త్రిశూలం, కుంకుమ భరిణి తయారు చేయించి ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు కు అందజేశారు.పూజా కార్యక్రమం అనంతరం వాటిని అమ్మవారికి అలంకరించారు. అనేక ప్రాంతాలకు చెందిన భక్తులు రేబాక గూడుపమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు.సాయంత్రం వరకూ భక్తుల రద్దీ తో ఆలయం కిటకిటలాడింది.మరి కొందరు భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడే వంటలు చేసుకుని సందడి గా గడిపారు. రమణయ్యపేట భజన సమాజం గాయకులు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శానాపతి విజయ్ కుమార్,నడిగట్ల చిన్నబ్బాయి,గూడుపు రాజులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో ఈనాటికీ చెక్కుచెదరని వ్యక్తి వైఎస్ఆర్ "కంబాల, వీసం"


**నక్కపల్లి ప్రభాతవార్త**



భారతదేశ చరిత్రలోనే కాకుండా ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ప్రజల గుండెల్లో ఈనాటికి చెక్కుచెదరని ముద్ర వేసుకున్న తివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం వీసం రామకృష్ణ నాయకత్వంలో పెద్ద ఎత్తున విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వ్యక్తి రాజకీయ చరిత్రలో నిలిచిపోయారని ప్రజా సేవకుడు అంటే రాజశేఖర్ రెడ్డి లాంటి వ్యక్తి ఉండాలి అటువంటి వ్యక్తిని కోల్పోయామంటూ ఈనాటికీ బాధపడుతున్నారని అన్నారు. పేద ప్రజల పక్షాన ఆనాడు రాజశేఖరరెడ్డి ప్రణాళికలు రూపొందిస్తే ఈనాడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఊహించని పథకాలు పెట్టి పేదలకు అండగా నిలిచారని, అటువంటి పరిపాలన ఎన్నటికీ చూడలేమని, భవిష్యత్తులో ఆ నాయకుడి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని కంబాల జోగులు, వీసం రామకృష్ణులు అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల పార్టీ నాయకులు ఏనుగుపల్లి రత్నం, గోసల కాసులమ్మ, అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు ,వీసం రాజు, ఎల్లెటి సత్యనారాయణ, గంట తిరుపతిరావు ,తల్లా భార్గవ్, గొర్ల గోవిందు ,కొలనాటి బుజ్జి ,గొడుగులు బంగార్రాజు, దేవరపు వెంకట సత్తయ్య, కొప్పిశెట్టి హరిబాబు అల్లాడ కొండబాబు, కాకర వెంకటరావు, కరణం ఈశ్వరరావు, మన బాల తాతారావు, సూరకాసుల గోవిందు, నల్లల రామకృష్ణ, కొవ్వూరి రమణ, ముద్దా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## కంపెనీ తెరవాలని రెండవ రోజు ఉద్యోగులు, కార్మికులు నిరసన

**కసింకోట, జూలై 8, ప్రభాతవార్త**



మండలంలోని తీగాడ లోని క్లబ్స్ కంపెనీ తెరవాలని రెండవ రోజు మంగళవారం విశాఖపట్నంలో గల కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం వద్ద క్రబ్స్ కార్మికులు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కంపెనీ మీదే వందల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, కంపెనీ మూసేయడం వలన జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో బ్రతకడం కష్టతరమైందని ఆందోళన చెందారు. తక్షణమే కాలుష్యం నియంత్రణ మండలి అధికారులు జోక్యం చేసుకొని కంపెనీ తెరవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## వైఎస్ హయాం స్వర్ణ యుగం

**అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం స్వర్ణ యుగం అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, అరకు నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మంగళవారం మునగపాకలో బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో వైస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/9/2025 12:08 AM Page 1






## మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**పాడేరు, జూలై 8, ప్రభాతవార్త**

మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి, రాష్ట్రంలో మనజిల్లాలో మాత్రమే 33శాతం మొక్కలు నాటే కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం తన పర్యటనలో భాగంగా పాడేరు మండలం ఇరడాపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఒక లక్ష మొక్కలు నాటే లక్ష్యం కాగా అందులో అల్లూరి సీతారామ రాజు జిల్లాలో మాత్రం 35 వేల మొక్కలు నాటాలని అన్నారు. ఉద్యాన శాఖ, ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా చేపడుతున్న ఈ మొక్కలు నాటే కార్యక్రకమం ద్వారా సుమారు లక్ష, ఏడు వేల రూపాయలు ప్రతీ ఒక్కరికి ఆర్థిక లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులతో సంప్రదించడం జరిగిందని మొక్కలు సిల్వర్ మొక్కలు గాలివానలకు పడిపోతున్నాయని రైతులు చెప్పడం జరిగిందని, అందుకు సంబంధించి శాఖలతో చర్చించడం జరిగిందని అందుకే 64 శాతం సిల్వర్ మొక్కలు, 36 శాతం నేరేడు, పనస, నిమ్మ మొక్కలు నాటడం ద్వారా వాతావరణం సమతుల్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పథక సంచాకలకులు విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు, జనసేన పార్టీ ఇన్చార్జి వంపూరు గంగులయ్య, మాజీ జెడ్పిటిసి, ఎంపిపి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలి: డా.. నాగార్జున

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**



ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్న రీత్యా ఆశ వర్కర్లు అప్రమత్తంగా ఉండాలని జడ్డంగి పి. హెచ్. సి డా. నాగార్జున ఆశ వర్కర్స్, వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్.సిలో ఆశ వర్కర్స్, వైద్య సిబ్బందితో సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా. నాగార్జున మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను చేయాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ ఇంటింటా సర్వే లో జ్వరాలుతో ఎవరున్నా వెంటనే రక్తపూత పరీక్షలను చేసి పి. హెచ్. సి కి వచ్చి వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు. దోమ తెరలు వినియోగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. నాగార్జున, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, యం. టి. ఎస్ సోమరాజు రెడ్డి, హెచ్. వి. లు నీలాద్రి లక్ష్మి, బి. రమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, కోండ్ల రాజబాబు, యం. ఎల్. హెచ్. పిలు మురళి, భవాని, రమ్య, ఆశవర్కర్స్, ఏ. ఎన్. యం. లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి ఎస్సీ కమ్యూనిటీ భవన నందు అల్లూరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏమ్మార్పియస్ జెండాను బుజ్జి ఎగుర వేశారు. ఈసందర్భంగా బుజ్జి మాట్లాడుతూ సుమారు 31 సంవత్సరాల క్రితం తన జాతి కోసం తన యవ్వన ప్రాయం, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ఎన్నో త్యాగాలు చేసిన మందకృష్ణ మాదిగను ఎవ్వరూ మరువరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో ఈదిమూడి అనే గ్రామంలో 1994 జూలై 7న ఈ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్) ని ప్రారంభించడం జరిగింది. అప్పటి నుండి ఒక పోరాట యోధుడిలా అలుపెరగని పోరాటం చేసి ఎన్నో సార్లు జైలు జీవితాన్ని గడిపి, లాఠీ దెబ్బలు, అవమానాలకు లోనై చివరకు ఎస్సీ వర్గీకరణ అనే ఫలాలను తన జాతికి అంకితం చేసిన ఆయన గొప్ప తనాన్ని గుర్తు చేసుకున్నారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయినవల్లి తాతారావు, బోడపాటి కామరాజు, నూకరాజు, అయినవెల్లి అనిల్, పెద్దాడ నూకరాజు మహిళలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సొమ్ములు కోసం రెండు నెలలుగా ఎదురుచూపు

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాల యం. పరిధిలో గత రెండు నెలలుగా ఉపాధిహామీ పనిచేసినందుకు 5 వేల మంది వేతనదారులకు సొమ్ములు నేటికీ అందక ఎదురు చూస్తున్నారు. ఈవిష యంపై ఏ.పి. ఓ శ్రీనివాసరావును వివరణ కోరగా సొమ్ములు రావాల్సి ఉందన్నారు.

## ఘనంగా దివంగత నేత వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు

**కూనవరం, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను అల్లూరి జిల్లా కూనవరంలో వైయస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల జడ్పిటిసి అధ్యక్షురాలు గుజ్జా విజయ, ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మలు మాట్లాడారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం అందించి ప్రవేశపెట్టిన దివంగత నేత తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో వైయస్సార్ చిరస్మరణీయుడన్నారు. అనంతరం స్థానిక హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జా బాబు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆవుల మరియాదాస్, రైతు నాయకులు నోముల కొండలరావు, దీకొండ గంగాధరరావు, అరవ దివాకర్ రావు, కొమ్మని మోహన్ రావు, కొమ్మని సునీత, వీరాజు, అభిరామ్, కారం పార్వతి తదితరులు పాల్గొన్నారు. నర్సింగపేట, కావవరం గ్రామాలలో.. మండలంలోని నర్సింగ పేట, కావవరం గ్రామాలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల మరియాదాస్, మధు, ఆలూరి కోటయ్య, దీకొండ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటలు పెంపకంతో ఆర్థికాభివృద్ధి చెందాలి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, జూలై 08, ప్రభాతవార్త**



ఉపాధి హామీ సహకారంతో గిరిజన రైతులు పండ్ల తోటలు సాగుకు అందించే తోడ్పాటుతో ఆర్థికాభివృద్ధి చెందాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు అన్నారు. మంగళవారం దూసరపాము గ్రామ పంచాయితీ ఎర్రంపాడు గ్రామంలో చింతల నరసింహామూర్తి పొలంలో పండ్ల తోటలు పెంపకం లో భాగంగా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన జరిగింది. కొబ్బరి మొక్కలను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు రైతుతో కలిసి నాటారు. పంటల పరిరక్షణకు సాగునీరు అవసరమని, వ్యవసాయ బోరు ఏర్పాటు కు సహకారం అందించాలని రైతు నరసింహామూర్తి ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, పెద్దిరాజు వారిని కోరారు. కొబ్బరి మొక్కలను జాగ్రత్తగా పెంచాలని ఏ.పి.ఓ శ్రీనివాసరావు రైతుకు సూచించారు. ఏ. పి. ఓ శ్రీనివాసరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది 16 పంచాయితీల్లో 450 ఎకరాల్లో జీడిమామిడి, కొబ్బరి, జామ వంటి పండ్ల తోటల సాగుకు ఉపాధిహామీ ద్వారా గిరిజన రైతును ప్రోత్సహించడం జరుగుతుందని, ప్రస్తుతం 30 ఎకరాల్లో మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ది రాజు, ఎంపిటి సి నల్లా సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.పి.ఓ శ్రీనివాస రావు, ఇ.సి రాజబాబు, టి. ఏ తులసి తేజస్వని, వార్డు మెంబర్ కుంజం అర్జమ్మ, మంతెన ముసలయ్య, జెట్టి మధు, కనిగిరి సుబ్రమణ్యం, ఫీల్డ్ అసిస్టెంట్ కనిగిరి వీరబాబు పాల్గొన్నారు.

## అరకులోయలో నేల కొరిగిన భారీ వృక్షం

**- తప్పిన పెను ప్రమాదం ఎంపీటీసీ ఆనంద్ కారు, ఇంటి పై పడిన భారీ నీలగిరి చెట్టు**

**అరకలోయ, జూలై 8, ప్రభాతవార్త**



అరకులోయ లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం వేకువ జామున జననవాసాల మధ్య ఇళ్లపై భారీ వృక్షం పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఏమీ కానప్పటికీ ఆస్తి నష్టం జరిగింది. అరకు లోయ పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో నివాసం ఉంటున్న స్థానిక ఎంపీటీసీ దురియా ఆనంద్ కు చెందిన కారు, ఇంటిపై భారీ వృక్షం పడింది. వేకువ జామున సుమారుగా నాలుగున్నర గంటల సమయంలో నీలగిరి భారీ వృక్షం వేర్లుతో సహా నేల కొరిగింది. అయితే ఈ సంఘటనలో అదృష్టవశాస్తు ఎటువంటి ప్రాణ హాని జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో జననివాసాల మధ్య 40 నుండి 50 ఏళ్ల వయసు ఉన్న కొన్ని భారీ నీలగిరి వృక్షాలు ప్రమాద కరంగా మారాయని, అటవీ శాఖ అధికారులు స్పందించి ఎటువంటి ఘోర సంఘటనలు జరగక ముందే వాటిని తొలగించే చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసు, ప్రజలు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాలు వాడకంపై విద్యార్థులకు ఎస్పీ అవగాహన

**పాడేరు, జూలై 8, ప్రభాతవార్త**



ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మంగళవారం పాడేరు ప్రభుత్వ డీగ్రీ కాలేజీని సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాడకం వలన కలిగే దుస్ప్రభావాల పై ఎస్పీ విద్యార్థుల్లో అవగహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లుకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని ఉన్నత స్థానానికి వెళ్లి వారి తల్లిదండ్రులుకు మరియు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ కే. ధీరజ్,పాడేరు డీఎస్పి సహబాజ్ అహమ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ డా. చిట్టి అబ్బాయి, పాడేరు ఇన్స్పెక్టర్ డీ. దీనబంధు, ఎస్ఐ. ఎల్. సురేష్, ఎన్ సి సి జిల్లా కో ఆర్డినేటర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## ప్రజలు గుండెల్లో ఉండే మహనీయుడు వై.ఎస్.ఆర్

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**



ప్రజల గుండెల్లో ఉండే మహనీయులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి అని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు రాజవొమ్మంగి లో మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. గాంధీ బొమ్మసెంటర్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, పార్టీ శ్రేణులుతో కలిసి పూలమాలలను వేసారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. జడ్డంగి గ్రామంలో సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలను వేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీ కృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మీ, సవిరాల చంద్రుడు, కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, అడపా కామేశ్వరరావు, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, బొడ్డు వెంకటరమణ, ఆద్య రమేష్, చింతలపూడి వెంకటరమణ, బొడ్డు వెంకట రమణ, సింగిరెడ్డి రవి, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి వీరబాబు, బారీగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దూమపానం జోలికి పోవద్దు: సిఐ సన్యాసినాయుడు

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**



విద్యార్థులు దూమపానం డ్రగ్స్ జోలికి వెళ్ళవద్దని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు అవగాహన కల్పించారు. మంగళవారం జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. ఎం. ప్రసన్నకుమారి అధ్యక్షత న జడ్డంగి ఎస్. ఐ. చిన్నబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుట్కా, సిగరెట్టు త్రాగడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను సి. ఐ. వివరించారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. ఎం రమేష్ బాబు అధ్యక్షతన విద్యార్థులకు సి. ఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు, హెచ్. ఎం. లు ప్రసన్నకుమారి, రమేష్ బాబు, ఉపాధ్యాయులు చోడి శ్రీనివాస్, గుమ్మడి నానాజీ, పుట్టపల్లి దేవుడు, చీడి దేవుడమ్మ, లింగేటి సింహాద్రి, వసంత కుమారి, హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి హోంగార్డులు చిన్నరావు, సింహాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు.. పేదల సంక్షేమానికి ముందడుగు

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

**చింతూరు, జూలై 8, ప్రభాతవార్త**



రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ వైపుగా దూసుకుపోతూ సుపరిపాలనకు తొలి అడుగు వేస్తూ పేదల సంక్షేమానికి ముంద దుగు వేస్తుందని రంప చోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి బహిరంగ సభలో అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమామలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఎమ్మెల్యే శిరీష దేవి గత రెండు రోజులుగా విలీన మండలాల్లో పర్యటిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూన్నారు. మంగళవారం చింతూరు మండలం చేరుకున్నారు. నిమ్మలగూడెం గ్రామంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం నాయకులైన మహమ్మద్ జమాల్ ఖాన్ ఏర్పాటుచేసిన బహిరంగ సభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సభకు టీ డి పి సీనియర్ నాయకులు యండి జహంగీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు. తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఎంతో ప్రాముఖ్యతతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీపం పథకం ఇతర ప్రభుత్వ పథకాలు సబ్సిడీ డబ్బులు పోస్టల్ డిపార్ట్మెంట్లో ఖాతాలల్లో పడుతున్నాయని సబ్సిడీ డబ్బులు పడటం లేదని పలువురు ఆరోపణ చేస్తున్నారని పోస్టల్ ఖాతాలను పరిశీలించుకోవాలన్నారు. తల్లికి వందనం పథకంలో కుటుంబంలో ఉన్న చదువుకుంటున్న విద్యార్థులందరికీ తమ ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం కేవలం 1 లేదా ఇద్దరికీ మాత్రమే డబ్బులు చెల్లించి గొప్పలు చెప్పుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం టిడిపి ప్రభుత్వం ప్రవేశపడుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ తెలుగుదేశం నాయకులు తివారి మధుసూదనరావు ఇటీవల మృతి చెందడంతో బాధ్యతగా కుటుంబానికి శిరీష దేవి, జమాల్ ఖాన్ టిడిపి నాయకులు వెళ్లి పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చి తామున్న మని భరోసా కల్పించారు. ఎస్టీ కాలనీలో ముత్యాలమ్మ గద్దె వద్దకు వెళ్లి కుంకుమ తిలుకుమా సమర్పించి హారతి ఇచ్చారు. ఎస్టీ కాలనీ ప్రజలతో ఆమె సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎంపీటీసీ దొంతమంగేశ్వరరావు, ముప్వ శ్రీనివాసరావు, ఓబులేనేని రామారావు చౌదరి, చందు, పూట్టి రమేష్, కిలారి వెంకన్న, గడేసుల రంజిత్ కుమార్, మల్లెల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి లక్ష్మణ్, అనింగి చంద్రయ్య, చిన్న ముత్తయ్య, రియాజ్, మంగ వేణి పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను వేగవంతం చేయాలి

**- అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ శశికుమార్**

**రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్. యం. ఆదిలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. చదువు మధ్యలో ఆపేసిన వారి కోసం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా, దూరవిద్య విధానం ద్వారా మళ్లీ చదువుకునే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై ప్రసారం నిర్వహించి అవగాహన కల్పించి అడ్మిషన్లు పెంచాలని ప్రభుత్వ కార్యాల యాల్లోనూ, గ్రామ వార్డు సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రసారం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకృష్ణ, బొజ్జియ్య, విగ్నేష్, ప్రశాంతి, రేష్మ, పాలు బాబు, ఉదయ్, సత్తిబాబు, సింహాచలం, హరిశ్చంద్రప్రసాద్, జయలక్ష్మీ, అప్పారావు, హరినాథ్, ఏసుకుమారి, పుష్పలత, సుజన్ దొర పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కృషిచేసిన మహానేత వైఎస్ఆర్

**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగడ నరసింహారావు**

**ఎటపాక, జులై 8, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రాజుపేట గ్రామంలో డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మంత్రి ప్రగడ నరసింహారావు విచ్చేసి దివంగత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి మిఠాలు పంచారు. ఈ సందర్భంగా మంత్రి ప్రగఢ మాట్లాడుతూ .....ప్రజా సంక్షేమానికి అనునిత్యం కృషి చేసిన నేత వైయస్సార్ అని ఆర్థిక అసమానతలు తొలగించి పేదవారి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో మరుపురాని నేతగా నిలిచిపోయారని అన్నారు అదేవిధంగా నేటి రాజకీయ యువతరానికి వైయస్సార్ జీవిత చరిత్ర ఆదర్శ నియమని శివ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శీలం లక్ష్మి, గ్రామ కమిటీ సభ్యులు మాచర్ల బాబురావు, పెద్దలు సజ్జా సింహాచలం, మండల ఎస్టీ సెల్ నాయకులు ముర్రం ముత్తయ్య పెనుబల్లి మంజు, యువజన విభాగం సభ్యులు బట్ట రవికుమార్, గోలి సురేష్, పల్లంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులో అవినీతిపై విచారణ

**డుంబ్రిగుడరూరల్, జూలై 8, ప్రభాతవార్త**



మండలంలోని గసభ, సొవ్వా వీవోల పరిధి గిరిజన గ్రామాల్లో జరిగిన వెలుగు అవినీతిపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ పంచాయతీ అధికారి కుమార్ నేతృత్వాన విచారణ చేపట్టారు. ఆయా వీవోల పరిధిలోని గసభ, మొర్రిగుడ, లోగిలి, జంగిడివలస, అద్రగుడ గ్రామాల డ్వాక్రా సంఘ మహిళలు జిల్లా కలెక్టర్ దినేష్కుమార్కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణ అధికారిగా డీఎల్పీవో కుమార్ను నియమించారు. డ్వాక్రా సంఘల మహిళలు తీసుకున్న రుణాల చెల్లింపుపై పూర్తి విచారణ చేపట్టారు. 201419లో ఎస్టీ , సబ్ ప్లాన్, స్త్రీనిధి, వీఓఆర్ఎఫ్ ద్వారా రూ.20వేల నుంచి రూ.50వేలు రుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలను నెలవారి వాయిదాలుగా వెలుగు సీసీలకు చెల్లించారు. రసీదును పొంది రుణాలను చెల్లించారు. ఆయా వీవోల పరిధిలోని వెలుగు సీసీలు డ్వాక్రా సంఘాల మహిళల నుంచి తీసుకున్న నగదును మండల మహిళ సమాఖ్య ఖాతాకు జమ చేయలేదు. గతేడాది రుణాలు చెల్లించాలని డ్వాక్రా సంఘాల మహిళలకు నోటీసులను జారీ చేశారు. తీసుకున్న రుణాలను వాయిదాలుగా పూర్తి చెల్లించి రసీదులను పొందడం జరిగిందని వెలుగు ఏపీవోకు ఫిర్యాదు చేశారు. మండల స్థాయిలో విచారణ చేపట్టగా సుమారు రూ.12 లక్షలు అవినీతి జరిగిందని నిర్ధారించారు. రుణాలను చెల్లించిన తాము మళ్లీ చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ను మహిళలు ఆశ్రయించారు. డీఎల్పీవో విచారణలో అవినీతి మొరపెట్టుకోవడం జరిగిందని అవినీతికి పాల్పడిన సీసీలపై చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు.

## పేదల దేవుడు వైయస్సార్

**చింతపల్లి జూలై 8, ప్రభాతవార్త**



వైయస్ రాజశేఖర్రెడ్డి పేదల దేవుడని వైకాపా చింతపల్లి మండల అధ్యక్షులు పాంగి గణబాబు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ సర్పంచ్ దురియా పుష్పలతలు అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలను చింతపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమానులు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం చింతపల్లి ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరి హృదయాలలో గూడు కట్టుకున్న మహనీయుడు అన్నారు. సంక్షేమ పథకాల నిర్మాణానికి వైయస్సార్ ఆధ్వర్యంలో భారతదేశ రాజకీయ చరిత్రని మలుపు తిప్పేలా ఆయన పాలనను అందించగలిగారన్నారు. అందుకే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో ఎప్పుడూ బ్రతికే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హలియా రాణి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**- రాష్ట్ర జిసిసి చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,జూలై8, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఉన్న జిసిసి కార్యాలయంలో జిసిసి అధికారులు ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి సి సి చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని మొక్కలను నాటరు ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చెప్పటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవడం జరుగుతుందని సిల్వర్ మొక్కలు నాటడం వల్ల కాఫీలు మిరియాలు వేసుకోవటం వల్ల ఆదాయం కూడా వస్తుందని మొక్కలు వల్ల ఆక్సిజన్ అందుతుందని ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా అలవాటు చేసుకోవాలని దిని ద్వారా ప్రజా ఆరోగ్యం కాపాడుకొంటామని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జి సి సి డిఎమ్ కృష్ణప్రసాద్, టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, శోభకోట సర్పంచ్ శశి భూషణ్, ఎంపిటిసి కొమ్మ రామ, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అచ్చి బాబు, జగదీష్, జి సి సి సూపర్డెంట్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**పాడేరు,జూలై8, ప్రభాతవార్త**



స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో నిర్వహించారు. పాడేరు పాత బస్టాండ్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, సర్పంచులు వనుగు బసవన్న దొరా, వంతాల రాంబాబు, గబ్బడి చిట్టిబాబు, గొల్లోరి నీలకంఠం, మాజీ సర్పంచ్ పాంగి నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లకే రామ సత్యవతి, మాజీ సర్పంచ్ నాయకులు కిల్లు కోటిబాబు, వంతాల నరేష్. మహిళా సీనియర్ నాయకు రాలు లకే రత్నబాయి, కూడా సుబ్రమణ్యం, బాబూరావు, బూర మహేష్, డిపి రాంబాబు, రాష్ట్ర వాలంటీర్ విభాగం సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు, కొమ్మ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం. 2067/2015/ఎ1, తే: 07.07.2025

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయనగరం.

## బహిరంగ వేలంపాట నోటీసు

విజయనగరం నగరపాలక సంస్థ అధీనములో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు నూతనముగా నిర్మించిన షాపులు, ఓల్డ్.ఐ.డి.యస్.ఎం.టి.నందు ఖాళీగా యున్న గ్రౌండ్ ఫ్లోర్ షాపులు, మొదటి అంతస్తు నందు ఖాళీగా యున్న పోర్షనులు,న్యూ.ఐ.డి.యస్.ఎం.టి.గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నందు గల ఖాళీగా యున్న షాపుల యొక్క వేలములు వేయుటకు గౌరవ కార్పోరేషన్ వారి తీర్మానం నెంబరు.48, తేది: 25.09.2024, తీర్మానం నెంబరు.49, తేది: 25.09.2024 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం.56, తేది: 02.05.2011 ప్రకారము తే : 23.07.2025 ది బుధవారం ఉదయం గం.10.00 లకు నుండి సాయంత్రం గం 5.00 ల వరకు దిగువ తెలియజేయబడిన వివరములు ప్రకారము బహిరంగ వేలములు నిర్వహించబడును కావున ఆసక్తి గల వారు విజయనగరం జిల్లా గజిట్ నోటిఫికేషన్ నెం.02/2025/ఎ8, తే:07.01.2025 దిలో ఉదహరించిన వేలం షరతులులకు లోబడి పాటలో పాల్గొన వలసినదిగా కోరడమైనది.

బహిరంగ వేలము షాపులు వివరములు :-

1) రాజీవ్ స్పోర్ట్స్ షాపింగ్ కాంప్లెక్స్ :-

| వ.నెం | ఫ్లోర్స్ | షాపురూము వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | దరావత్తు సొమ్ము | సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (అప్ సెట్ ప్రైస్) | బ్యాంకు గ్యారంటీ | లీజు కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రౌండ్ ఫ్లోర్ | రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏరియా నందు షాపులు 1) షెడ్యూల్ తెగల (ఉమెన్స్) వారికి షాపు నెం. 8 | 126 చ.అడుగులు | రూ. 25,000/-లు | రూ. 3,087/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |

2) న్యూ ఐ.డి.ఎస్.ఎం.టి.షాపింగ్ కాంప్లెక్స్ :-

| వ.నెం | ఫ్లోర్స్ | షాపు రూము వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | దరావత్తు సొమ్ము | సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (అప్ సెట్ ప్రైస్) | బ్యాంకు గ్యారంటీ | లీజ్ కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి గ్రౌండ్ ఫ్లోర్ | షాపు నెం.1/2,1/3 | 62 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 7,176/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 2 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి గ్రౌండ్ ఫ్లోర్ | షాపు నెం. 11,16,17,22, | 220 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 25,462/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 3 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి మొదటి అంతస్తు | షాపు నెం. 1,3,4,5,9,11, 14,15,20, 21,22, 23 | 220 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 10,694/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 4 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి మొదటి అంతస్తు | షెడ్యూల్ కులముల వారికి షాపు నెం 2, 7 | 220 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 10,694/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 5 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి మొదటి అంతస్తు | షెడ్యూల్ తెగల వారికి షాపు నెం. 8 | 220 | రూ. 25,000/- లు | రూ. 10,694/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 6 | న్యూ ఐ.డి.యస్.ఎం.టి మొదటి అంతస్తు | వికలాంగుల షాపు నెం. 6 | 220 | రూ. 25,000/- లు | రూ. 10,694/- లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |

3) కొత్తపేట వాటర్ ట్యాంక్ షాపు :-

| వ.నెం | ఫ్లోర్స్ | షాపు రూము వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | దరావత్తు సొమ్ము | సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (అప్ సెట్ ప్రైస్) | బ్యాంకు గ్యారంటీ | లీజ్ కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కొత్తపేట వాటర్ ట్యాంక్ | షాపు నెం.01 | 127.44 | రూ. 25,000/-లు | రూ. 5,286/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |

4) ఓల్డ్ ఐ.డి.ఎస్.ఎం.టి.షాపింగ్ కాంప్లెక్స్ :-

| వ.నెం | ఫ్లోర్స్ | షాపు రూము వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | దరావత్తు సొమ్ము | సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (అప్ సెట్ ప్రైస్) | బ్యాంకు గ్యారంటీ | లీజ్ కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | పాత ఐ.డి.ఎస్.ఎం.టి షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ | షాపు నెంబరు. 3, | 220 | రూ. 25,000/-లు | రూ. 16,836/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 2 | పాత ఐ.డి.ఎస్.ఎం.టి షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ | షాపు నెంబరు. 36, 65 | 220 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 19,617/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| 3 | పాత ఐ.డి.ఎస్.ఎం.టి షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు గల ఎ,బి,డి బ్లాకుల నందు గల పోర్షనులు | A బ్లాక్ రూము నెం. 7,9, 10, 50, 51, 52, 53 గలవి ఖాళీ యున్నవి. B బ్లాక్ రూము నెం .11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20 గలవి ఖాళీయున్నవి | 220 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 9,900/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |

5) జనతా బజార్ షాపింగ్ కాంప్లెక్స్ :-

| వ.నెం | ఫ్లోర్స్ | షాపు రూము వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | దరావత్తు సొమ్ము | సర్కారు వారి పాట ప్రకారము అద్దె విలువ (అప్ సెట్ ప్రైస్) | బ్యాంకు గ్యారంటీ | లీజ్ కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జనతా బజార్ గ్రౌండ్ ఫ్లోర్ | షాపు నెం.26,27,28,30,39,40,42,44, 45,59 | 70 (ఒక్కొక్క షాపునకు) | రూ. 25,000/-లు | రూ. 2,310/-లు | రూ. 1,00,000/-లు | పాట ఆమోదించిన తేది నుండి 3 సం.లు |
| ప్రభుత్వ కార్యాలయములకు కావలసిన యెడల ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి రేటు నిర్ణయించబడును | | | | | | | |

కావున ఆసక్తి గల పాటదారులు పై తెలియజేసిన షాపు రూములకు ఒక్కొక్క షాపునకు సంబంధిత పట్టికలో చూపిన దరావత్తును రూ.25,000/- లు కమీషనరు, విజయనగరం నగరపాలక సంస్థ వారి పేరు మీద తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను / మునిసిపల్ ట్రెజరీ నగదు చలానా కాపీ గాని సమర్పించి బహిరంగ వేలములో పాల్గొనవలయును. ఏ కారణం చేతనైనా హెచ్చు పాట దారులు తమకు కేటాయించిన షాపు రూమును వద్దనుకున్న పక్షములో వారు చెల్లించిన దరావత్తు సొమ్ము, బ్యాంకు గ్యారంటీ తిరిగి చెల్లించబడదు. పై పేర్కొనిన షాపులును నిబంధనలకు లోబడి కేటాయించబడినంత వరకు ప్రతి నెల 5 వ తేదిన శెలవు దినమైనట్లయిన తదుపరి దినము నగరపాలక సంస్థ కార్యాలయం నందు బహిరంగ వేలములు నిర్వహించబడును.

నోటు :- ఇది వరకు గుత్తలు సక్రమముగా చెల్లించనివారు, లోగడ బకాయిలను చెల్లించనివారు, మరియు వారి కుటుంబ సభ్యులు

వేలము నందు పాల్గొనుటకు అనర్హులు ఇంకను పై విషయములో వివరములు పొందగోరు వారు కార్యాలయం పని

వేళల్లో రెవిన్యూ అధికారి/ కార్యాలయ రెవిన్యూ విభాగము వారిని సంప్రదించవలెను.

కమీషనరు
విజయనగరం నగరపాలక సంస్థ

కు
ఈ కార్యాలయ నోటీసు బోర్డునకు,
శ్రీయుత కలెక్టరు, ఆర్.డి.ఓ, తహశీల్దార్ ప్రభుత్వ కార్యాలయ నోటీసు బోర్డులకు.
1) నకలు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వారికి పై షాపుల బహిరంగ వేలము నిర్వహించుటకు ఏర్పాట్లు చేయుటకు మరియు
సదరు బహిరంగ వేలము సమాచారమును ప్రచారము చేయుటకు గాను, తగు ప్రచారమును మైకు ద్వారా ప్రచారము పత్రిక ప్రకటన మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఫ్లెక్సింగ్ ద్వారా తెలియపరుచుటకు గాను ఆదేశించడమైనది.
2) నకలు సహాయక కమీషనరు/ రెవిన్యూఅధికారి / ఎ1 వారి మేజా బల్లకు.
3) యిందు ప్రతి గౌరవ మేయర్ / గౌరవ డిప్యూటీ మేయర్ -1 & 2 వారి మేజా బల్లలకు సమాచారము నిమిత్తము సమర్పించడమైనది.

# వాడవాడలా వైఎస్ జయంతి వేడుకలు



**బొబ్బిలి, జూలై 8, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని బొబ్బిలి పట్టణంలో గల అమ్మిగారి కోనేరు వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బొబ్బిలి మాజీ శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు వైసీపీ నాయకులు,కార్యకర్తలుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. ఎమ్మెల్యే సోదరులు విజయనగరం జిల్లా అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు,రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తూముల అచ్యుతవల్లి, మాజీ మున్సిపల్ చైర్పన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎంపీపీ శంబంగి లక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు, ఇంటి గోపాలరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు వివిధ గ్రామ సర్పంచులు,కౌన్సిలర్లు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు పట్టణంలో గల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల ఆధ్యుడు వైఎస్సార్: బొత్స అప్పల నరసయ్య



**గజపతినగరం, జూలై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల సృష్టికర్త అని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వై.యస్.విగ్రహానికి అప్పల నరసయ్య నివాళులర్పించారు. జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాథరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, కర్రి రామనాయుడు పాల్గొన్నారు.

### 'సంక్షేమ పథకాల సారథి డాక్టర్ వైఎస్సార్'



**గరివిడి, జూలై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాలు సారధి, విద్యార్థుల పాలిట ఆరాధ్య దైవమని గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. మండల వైకాపా అధ్యక్షుడు మీసాల మాట్లాడుతూ దేశానికే ఆయన పథకాలు మార్గదర్శకాలుగా నిలిచాయని పేర్కొన్నారు. మాజీ ఎంపిపి కొనిసి కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు గుడివాడ శ్రీరాములు నాయుడు, రామకృష్ణ రాజు, నాయకులు లెంక శ్రీరాములు నాయుడు, ఎలకల అప్పలనాయుడు, పొన్నాడ కుమార్, పి.కుమార్, బొంపల్లి వెంకట రావు,శివుకు కాంతారావు, బమ్మిడి కార్తీక్, టోంపలి సంజీవ్, యడ్ల సూర్యారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కురుపాంలో వైఎస్సార్ జయంతి



**కురుపాం, జూలై 8, ప్రభాతవార్త:** కురుపాంలో రావాడ కూడలి వద్ద ఉన్న వైఎస్ విగ్రహం వద్ద వైయస్సార్ జయంతి వేడుకలు కురుపాం మండల కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్రావు జడ్పిటిసి సుజాత,కురుపాం వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్ ,ఎంపిటిసిలు స్వామి, బంగారు నాయుడు ,సంతోషి పాల్గొన్నారు.

### 'పేదల ఆశాజ్యోతి వైఎస్సార్'



**గుర్ల, జూలై 8. ప్రభాతవార్త :** పేద ప్రజల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. గుర్ల లోగల కెల్ల జంక్షన్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 76వ జయంతి వేడుకలు మండల వైసిపి పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి కే.వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) , జెడ్పిటిసి శీర అప్పలనాయుడు, బెల్లాన బంగారునాయుడు, వరద ఈశ్వర్‌రావు, బోళ్ల మణి, తోట తిరుపతిరావు, అట్టాడ రామకృష్ణ, రెడ్డి భాస్కరరావు, జమ్ము స్వామినాయుడు, కెంగువ మధుసూధనరావు, వెంపటాపు సూర్యనారాయణ, రెడ్డప్ప నరశయ్య,అట్టాడ అప్పలరాజు, లక్ష్మీనాయుడు, వివిధ గ్రామాల గ్రామాల సర్పంచ్‌లు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా వైఎస్ జయంతి



**దత్తిరాజేరు, జూలై 8, ప్రభాతవార్త:** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను రామచంద్రపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గేదెల సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యులు రౌతు రాజేశ్వరి వైస్ ఎంపిపి మిత్తి రెడ్డి రమేష్ నాయుడు, వైసిపి సర్పంచులు ఎంపిటీసీలు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.

### సంక్షేమ పథకాల రూపకర్త వైఎస్సార్ : ఎంపీపీ శ్రీనివాసరావు



**లక్కవరపుకోట, జూలై 8 ప్రభాతవార్త:** పేద మధ్యతరగతి ప్రజలకు. మేలు చేసే అనేక సంక్షేమ పథకాల రూపకర్త దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. ఎల్. కోట మండలంలోని చందులూరు గ్రామం సచివాలయం ఆవరణలో గల డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు స్థానిక ఎంపీటీసీ యడ్ల కిషోర్ కుమార్ ఇతర వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి మంగళవారం నివాళులు అర్పించారు. కొట్యాడ సర్పంచ్ దేవి మహేష్, పోతంపేట ఎంపీటీసీ భూమిరెడ్డి, స్వామి నాయుడు, రేగ ఎంపీటీసీ బొడ్డు గణపతి రంగాపురం సర్పంచ్ ఆవాల సత్యనారాయణ, మళ్ళి వీడు సర్పంచ్ ఆదిరెడ్డి అర్జునుడు, మండల యూత్ అధ్యక్షులు తూర్పాటి అప్పలరాజు, మండల యూత్ ఉపాధ్యక్షులు పిల్లల జ్యోతి రామ్, మాజీ ఎంపీటీసీ మార్లపల్లి సన్ని బాబు ఇతర సీనియర్ నాయకులు ఎడ్ల సత్యారావు, కొట్యాడ శ్రీనివాసరావు, చందులూరు ఉప సర్పంచ్ మాచవరపు రామారావు , చందులూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### 'ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైఎస్సార్'



**సాలూరు, జూలై 8, ప్రభాతవార్త :** పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్ర హానికి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ అప్పలనాయుడు, గిరి రఘు, దండి శ్రీను వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పేదల పెన్నిధి వైఎస్సార్: పొట్నూరు



**వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త :** పేదల పెన్నిధి, అందరికీ ఆరాధ్య దైవం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైకాపా సీనియర్ నేత, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. తెట్టంగిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. తెట్టంగి ఉప సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు తదితరులు ఉన్నారు.

### సంతబొమ్మాళిలో వైఎస్ జయంతి



**సంతబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు మంగళవారం సంతబొమ్మాళిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ఆవరణలో, నౌపడ, హనుమంతుపురంలో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైకాపా శ్రేణులు పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు పిఎసియస్ మాజీ అధ్యక్షులు కెల్లి జగన్నాయుకులు (గోవింద్),మండల పార్టీ అధ్యక్షులు బుద్ధా మోహనరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమరావు, ఏ ఎం సి మాజీ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి,పిలకా రవికుమార్ రెడ్డి, కోత ఇందిరా, జోగి రాములమ్మ, మార్పు నాగభూషణం, చింతాడ చిన్నారావు, పరపటి మేనకేతనరెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వం మోసపూరిత పాలన: జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను



**చీపురుపల్లి, జూలై 8, ప్రభాతవార్త :** మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి పాలకులు ప్రజలకు మోసపూరితమైన పరిపాలన అందజేస్తున్నారని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చీపురుపల్లిలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంగళవారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రతి పేదవాని గుండెల్లో గుర్తుండిపోతాయని ఆయన అన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కెవి సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, బెల్లాన వంశీ, పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథ్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వంతోనే సుపరిపాలన: ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని ఒమ్మి, తంగుడుబిల్లి, ఏటి అగ్రహారం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలకు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా గ్రామాలలో రవి శేఖర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, బొంతు వెంకటరమణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గురాన చక్రి, ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు ,టిడిపి నాయకులు పోతల రాజప్పన్న, తాడ్డి సత్యనారాయణ, రెడ్డి సత్యం, దన్నాన రామ్మూర్తి, రెడ్డి నారాయణరావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జగదీశ్వరి జన్మదిన వేడుకలు



**కొమరాడ, జూలై 8, ప్రభాతవార్త:** కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కొమరాడ మండల తెదేపా కన్వీనర్ యస్. ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో 31 గ్రామపంచాయతీల నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజాంలో పాన్‌షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం, జూలై 8, ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా రాజాంలో టౌన్, రూరల్ పోలీసులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో భాగంగా పాన్ షాపులలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. విద్యా సంస్థలకు దగ్గర్లో సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మేవారికి హెచ్చరికలు జారీ చేస్తూ ఫైన్ వేశారు. 18 సంవత్సరాలలోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రగ్స్, గంజాయి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ రాఘవులు తెలిపారు. చుట్టు పక్కల ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# విజయనగరం వార్త పార్వతీపురం మన్యం

## రాష్ట్రం నుంచి జగన్‌ను మహిళలు తరిమివేయాలి: ఎమ్మెల్యే 'కూన'



**ఆమదాలవలస, జూలై 8, ప్రభాతవార్త:** మహిళల పట్ల పలకనగా మాట్లాడుతున్న వైకాపా నాయ కులను, వారి అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రం నుండి తరిమివేయాలని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమూరి ప్రశాంత రెడ్డిపై ఆ మహిళ ఏమి మాట్లాడినా లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత వైకాపా హయాంలో కూడా మహిళలను అవహేళనగా మాట్లాడే వారిని నేడు టిడిపి ప్రభుత్వంలో కూడా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం చూస్తుంటే వైకాపా నాయకులకు మహిళల పట్ల గౌరవం లేదని అర్థమవుతుందని అన్నారు. ప్రజలు జగన్ రెడ్డిని 11 సీట్లకి పరిమితం చేశారని అన్నారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మహిళలు జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రము నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు. మహిళల పట్ల అవహేళనగా మాట్లాడిన వైకాపా నాయకులు ఈ రాష్ట్రంలో ఉండడానికి అనర్హులని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి పుట్టినరోజు వేడుక



**కురుపాం, జూలై 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరుచర్ల వీరేష్ చంద్ర దేవ్ ఎమ్మెల్యే జగదీశ్వరికి శాలువాతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సహకార బ్యాంకుల బలోపేతానికి చర్యలు: డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున



**రామభద్రపురం, జూలై 8, ప్రభాతవార్త:** జిల్లాలో సహకార కేంద్ర బ్యాంకుల బలోపేతానికి చర్యలు తీసుకుంటామని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. మంగళవారం రామభద్రపురం డీసీసీబీ బ్రాంచ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 24 బ్రాంచ్‌లను ఆధునీకరించనున్నట్లు చెప్పారు. జాతీయ, కార్పొరేట్ స్థాయి బ్యాంకులకు ధీటుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ గంట చంద్రమోహన్ నాయుడు మరియు అసిస్టెంట్ మేనేజర్ పి.క్రాంతికుమార్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత మరియు స స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ...మోసం గ్యారంటీ'



**పార్వతీపురం, జూలై 8, ప్రభాతవార్త:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పరీక్షిత్తు రాజు, మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ అనే కార్యక్రమం ద్వారా గత ఏడాది కాలంగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను తెలియజేయడమే కాకుండా ఇస్తామన్నా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ఎలా ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు మోసాల వల్ల ప్రజలకు కలిగిన నష్టం ఎంత అన్నది నియోజకవర్గ ప్రజలు అందరికీ వివరించాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు.

## 'ప్రజలు 11 సీట్లకు దించినా వైకాపా నేతల తప్పుడు వ్యాఖ్యలు తగదు' : టిడిపి నేతలు

**దత్తిరాజేరు, జూలై 8 ప్రభాతవార్త:** వైసిపి పార్టీని ప్రజలు 11 సీట్లకి తెచ్చిన అధికార పార్టీ మరియు అభివృద్ధి చేసిన నాయకుల మీద బురద జల్లడం మానుకోవాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో గల టిడిపి కార్యకర్త ఇంటిలో స్థానిక పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. పి 4 అంటే



ధనవంతులు దారిద్ర్య రేఖ దిగి ఉన్న కుటుంబాలను దత్తత తీసుకోవడమే పి4 యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అది వైయస్సార్ నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సమస్యల ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. జిల్లాలో కొండపల్లి కుటుంబ చరిత్ర ప్రజలందరికీ తెలుసన్నారు. గజపతినగరం నియోజకవర్గానికి ఎప్పుడు రాని మజ్జి శ్రీనివాసరావు తన ఉనికిని కాపాడుకునేందుకు అసత్యపు వాఖ్యలు చేశారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఎంపిటిసి వంగపండు కృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి గౌరునాయుడు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన డీసీఎంఎస్ చైర్మన్



**శృంగవరపుకోట, జూలై 8 ప్రభాతవార్త:** మంగళగిరిలో టీడీపీ కార్యాలయంలో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ పాల్గొన్నారు. టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కారించారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' పాలనలోనే అభివృద్ధి: యుగంధర్

**పాచిపెంట, జూలై 8, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో సుపరి పాలన అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు



జి.యుగంధర్ అన్నారు. తొలి అడుగు, కార్యక్రమంలో మండలంలో మిర్తివలస గ్రామ పంచాయితీ పరిధిలో తోటవలస గ్రామంలో మంగళవారం ఉదయం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను కరపత్రాల ద్వారా తెలియజేశారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, మండల టిడిపి ఉపాధ్యక్షులు కొత్తల పోలినాయుడు, సర్పంచ్ కె.సత్యవతి, సీనియర్ దేశం పార్టీ నాయకులు పి నర్సింగరావు నీటి సంఘం కన్వీనర్ ఎం.బలరాం, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు డి.మోహనరావు, కర్రివలస మాజీ వైస్ ప్రెసిడెంట్ బ్రాహ్మణ కేసలి మిర్తి తోటవలస కోనవలస విశ్వనాధపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీకి రూ.కోటి నిధులు సాధించాలి

**వేపాడ, జూలై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో గ్రామాలను అభివృద్ధి చేసుకొని కోటి రూపాయల నిధులు సాధించుకోవాలని ఎంపీడీవో సి హెచ్ సూర్యనారాయణ కోరారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక అనే అంశంపై శిక్షణ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో పాల్గొన్నారు.

## 'రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు'

**కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త:** అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు సిద్ధంగా ఉన్నాయని టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ కె. జగన్మోహన్‌రావు అన్నారు. మంగళవారం చిట్టేవలస లో పొలం పిలుస్తోందిలో పాల్గొన్నారు. మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ చేతులు మీదుగా రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. మండల వ్యవసాయశాఖాదికారి ఎస్. గోవిందరావు, వీఏఏ టి.లావణ్య, రైతులు పాల్గొన్నారు.



# ఇబలపై దాడి చేస్తే ఊరుకోం

## రమాదేవిపై దాడిని ఖండించిన మంత్రి సురేఖ

**హైదరాబాద్,జూలై 8, ప్రభాతవార్త:** ఎండోమెంట్ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడతామని మంత్రి సురేఖ పేర్కొన్నారు. భద్రాచలం రామా లయ భూములను పురుషోత్తపట్నం (ఏపీ)లో కబ్జా కి గురవుతుండగా అడ్డుకున్న ఇఒ రమాదేవిపై దాడి చేయడం సహేతుకంకాదని మంత్రి ఖండించారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కారించాలని మంత్రి అభ్యర్థించారు. భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామికి పురుషోత్తపట్నంలో భూములున్న విషయం విదితమే. ఆ భూమిలో అనుమతి లేకుండా భవననిర్మాణ పనులు చేపడుతు ద టంతో భద్రాచలం టెంపుల్ సిబ్బంది దాన్ని అడ్డుకునే క్రమంలో ఆ గ్రామస్తులతో తరచూ ఘర్షణ జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో భద్రాద్రిరాముడికి సుమారు 1,300 ఎకరాల భూమి ఉండగా అందులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్టంగా 889.5 ఎకరాలు ఉంది. పురుషోత్తపట్నంలోని భూమి ఎక్కువ భాగం ఆక్రమణకు గురైంది.కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయి. వీటిని పురుషోత్తపట్నంవాసులు పరిగణ నలోకి తీసుకోవటం లేదు. పురుషోత్త పట్నంలోకి ప్రవేశించే మార్గంలో పిల్లర్లతో నిర్మాణ పనులు చేపడుతున్నారనే సమాచారం అందుకున్న ఆలయ సిబ్బంది అక్కడికి వెళ్లి అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేయవద్దని,ఇవి పూర్తిగా ఆలయ భూమిలని వివరించారు.కోర్టు తీర్పులతో దేవుడి పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నా యని వెల్లడించారు. అయితే, ఇఒ అభ్యంతరాలు వినకుండా స్థానికులు దాడి చేయడంతో ఆమె స్పృహ కోల్పోయిన పరిస్థితి నెలకొంది.

# రూ.303 కోట్లతో కంటోన్మెంట్ అభివృద్ధి

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూలై 8 ప్రభాతవార్త:** ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు సికింద్రాబాద్ ప్యాట్నీ జె.ఎస్.నుంచి శామీర్‌పేట్ వరకు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కంటోన్మెంట్ బోర్డు, రక్షణశాఖ స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన 303 కోట్ల రూపా యలను రక్షణశాఖ నిధికి వెళ్లకుండా కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం అమోదం తెలిపిందని మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ తెలిపారు. మంగళవారం బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన రోడ్ల విస్తరణలో కంటోన్మెంట్ బోర్డు స్థలాలపై వచ్చిన 303 కోట్లను కేంద్ర ప్రభుత్వ నిధులకు వెల్లకుండా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకే ఖర్చుపెట్టే విధంగా ఆమోదం తెలిపిందన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల చొరవలతో కేంద్ర ప్రభుత్వ నిధికి వెల్లకుండా మలి ్లంచడం జరిగిందన్నారు. ఈ నిధులను భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ నాలా, పార్కుల సుందరీ కరణ వంటి అభివృద్ధి కార్యక్ర మాలు, మౌలిక సదుపాయాలు మెరుగపర్చడానికి నిధులు కేటా యించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ నిధులతో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించడానికి కూడా వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు సూపరిండెంట్లు ఎం.దేవేం దర్, ఏ. మహేందర్, సి.హెచ్.ఉమా శంకర్, బిజెపి నేతలు పిట్ల నాగేశ్, బి.ఎన్.శ్రీనివాసస్, నర్సింగ్‌రావ్, కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ప్రజావాణిలో 297 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 8,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 297దరఖాస్తులు అం దాయి.వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 69దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 48దరఖాస్తులు,విద్యుత్ శాఖకు సంబంధించి 33దరఖాస్తులు, పౌరస రఫరాల శాఖకు సంబంధించి 07దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 45దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 95దం ఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణీ ఇంచార్జి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లు దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.మైనారిటీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ సమస్యలు పరిష్కారం కావడంతో వారంతా ప్రజాభవన్‌కు వచ్చి చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలియజేసారు.

## ఎంపిడబ్ల్యూ వర్కర్ల వేతనం రూ.150 కోట్లు విడుదల

**హైదరాబాద్,జూలై 8, ప్రభాతవార్త:** తెలంగాణ లోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల(ఎంపిడబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 3నెలల(ఏప్రిల్,మే,జూన్)గా ఎదురు చూస్తున్న జీతాలను విడుదల చేస్తూ రూ.150 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులను గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయనుండటంతో, 53వేలమందికి పైగా ఊరట లభించనుంది. సకాలంలో జీతాలు అందక ఇబ్బందులు పడిన కార్మికులకు ఈ నిర్ణయం ఉపశమనం కలిగి స్తుంది. ఒండు లేదా మూడు రోజుల్లో వారి అకౌంట్లో మూడు నెల జీతం జమ కానుంది.

## ఆషాఢం బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నం: ఎమ్మెల్సీ కోదండరాం

### జీహెచ్ఎంసీ కార్మికుల బోనాల వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు, డిప్యూటీ మేయర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జూలై 8, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం ఆషాడ మాస బోనాలని తెలంగాణ జనసమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాడని, కార్మికులకు 26వేల రూపాయల వేతనం చేయటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ జీహెచ్ఎంసీలోని కార్మిక సంఘా లన్నీ ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూని యన్ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళా కార్మికులు భారీగా తరలి వచ్చి, బోనాలు చెల్లించారు. ఈ


మంగళవారం జీహెచ్ఎంసీ కార్మికుల బోనాల వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీకోదండరాం తదితరులు

అన్నారు. మంగళవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయం వద్ద జీహెచ్ఎంసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూని యన్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై కోదండరాం మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనాల పెంపుదల, తదితర సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీ.హనుమంతరావు మాట్లాడుతూ సోనియాగాంధీ నాయకత్వంలో రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో తెలంగాణ జనసమితి నగర అధ్యక్షులు ఎం.నర్సయ్య, నాయకులు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మి, పల్లె వినయ్, సలీం పాషా, అరుణ్‌కుమార్, రాంచందర్, జైపాల్‌రెడ్డి, సుధాకర్, టి.ఆర్.ఎస్. నాయకులు ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు, బాలకృష్ణ, ఔట్‌సోర్సింగ్ ఎంప్లా యీస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు యాదగిరి, ఫయాజ్, బి.రాజు, జె.డి.కుమార్, బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిని సందర్శించిన మధ్యప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్ల బృందం

**బేగంపేట జులై 8,ప్రభాతవార్త:** జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రవాసీ ప్రజావాణీని మధ్య ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల బృందం సందర్శించింది.సీఎం ప్రజావాణీ ప్రవాసీ ప్రజావాణీ పనితీరు చాలా బాగుందని ఇలాంటి విధానాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు తమ రాష్ట్ర ఉన్నత అధికా రులకు సిఫార్సు చేస్తామని డిప్యూటీ కలెక్టర్లు తెలిపారు.ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్లు సీఎం ప్రజావాణీ ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లతో భేటి అయ్యారు.
సీఎం ప్రజావాణీ గురించి వారు డిప్యూటీ కలెక్టర్లకు వివరించారు. సీఎం ప్రజావాణీ సమస్యల పరిష్కార వేదిక అని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమం అని మధ్యప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్లు పేర్కొన్నారు.

## వైఎస్ఆర్ పేరు మీద అభ్యుదయ రైతు అవార్డులు

### ఆయన అంటే గుర్తుకు వచ్చేది వ్యవసాయం,ప్రాజెక్ట్‌లే: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ (పంజగుట్ట), జూలై 8 ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ రెడ్డి గుర్తుగా అభ్యుదయ రైతులకు అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పంజగుట్ట, బంజారాహిల్స్‌లో ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ వైఎస్ఆర్ పేరుమీద ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి వచ్చే వర్ధంతి కల్లా ఒక కార్యక్ర మాన్ని రూపకల్పన చేసి వ్యవసాయరంగంలో నిష్ణాతులైనవారిని,వ్యవసాయంపై రీసెర్చ్ చేస్తున్న వారిని ఈ ప్రాంత అభివృద్ధికి వ్యవసాయరం గానికి దోహదపడుతున్న వారిని గుర్తించి వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు ఇవ్వనున్నాని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ అంటే గుర్తుకు వచ్చేది వ్యవసాయం ప్రాజెక్ట్‌లేనని ఆయన గుర్తు చేశారు. వైఎస్ఆర్ లేనిలోటు రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని ఆయన వ్యాఖ్యానించా రారు. ఈ కార్యక్రమాలలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, పాండి చ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీ రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు, మధుయాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 8జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలు

**హైదరాబాద్, జూలై 8, ప్రభాతవార్త:** తెలంగాణ లోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందిం చింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధి కంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యాంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబా బాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.

# జిఓ నెం.49ను రద్దు చేయాలి

## గవర్నర్‌ను కలిసిన సోయం బాపూరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై8:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరిట జారీచేసిన జీవో నెం.49 ఆదివాసీ హక్కులకు విఘాతం కలిగిస్తుందని, ఈ జీవో అమలు అయితే ఆదివాసీ గిరిజనుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని మాజీ ఎంపీ, ఆదివాసీ సంఘాల ఉద్యమ నేత సోయం బాపూరావు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆదివాసీ సంఘాల నేతలు రాజ్‌భవన్‌లో కలిసి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.49ను రద్దు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. కొమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్లను ఏకపక్షంగా టైగర్ కన్జర్వేషన్‌లో కలపడం వల్ల అటవీ భూములను నమ్ముకొని బతికే గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లుతుందని సోయం బాపూరావు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలను సాను కూలంగా పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న క్రమంలో జీవో నెం.49 జారీ చేయడం తగదని సూచించారు.

ఇప్పటికే ఈ జిల్లాలో ఆ జీవోను రద్దు చేయాలని ఆందోళనలు చేస్తున్నారని, ఏకపక్షంగా జారీ చేసిన జీవో వల్ల ఈ జిల్లాలోని 339 ప్రభావిత గ్రామాల్లో గిరిజన, గిరిజనే తరులు ఆందోళన చెందుతున్నారన్నారు.

## స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం ఇవ్వాలి

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్,జులై 8, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు దివ్యాంగుల ఫించన్లు పెంచుతామని హామీ ఇచ్చిందని,కానీ అమలు చేయకుండా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్షాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని,అందుకే తాము ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమైనట్టు చెప్పారు.ఇందులో భాగంగా అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి మద్దతు కోరుతున్నట్టు తెలిపారు.ఈ క్రమంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఈ నెల 13 నుండి దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సమావేశాలు జిల్లాల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఎల్‌బిస్టేడియంలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

## బిజెపి సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన రామచందర్‌రావు

**హైదరాబాద్,జులై 8, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ అధికార ప్రతినిధులదే కీలకపాత్ర అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు తెలిపారు.మంగళవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టే కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బిజెపి పోరాటాలను సమర్ధంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.తాను కూడా గతంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్య తలు నిర్వహించానని గుర్తు చేసిన రాంచందర్ రావు తాను కూడా గతంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేసిన రాంచందర్ రావు గారు, ఆ అనుభవం తమ భుజాలపై ఉన్న బాధ్యత ప్రాముఖ్యతను మరింత లోతుగా అర్థం చేసుకునేలా చేసిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు ,రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్. ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ టాక్స్ ఆఫీసర్

**గచ్చిబౌలి, జూలై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లంచాసురులపై ఏసీబీ క్రమం తప్పకుండా దాడులు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా మం గళవారం నాంపల్లి గగన్ విహార్‌లో జరిగిన ఆపరే షన్‌లో మాదాపూర్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుధ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ కంపెనీకి సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయ డంలో సహకరించాలంటే రూ.8,000 లంచం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు వ్యవహరించి, లంచం తీసుకుంటున్న సమయంలోనే అధికారిని పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

లంచాలపై ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు ఇచ్చినా, కొంతమంది అధికారుల తీరు మారక పోవడం ఆందోళన కలిగిస్తోంది.


పట్టుబడ్డ సుధ

# గురుకులాల టైం టేబుల్ మార్పు చేయాలి

### అన్ని గురుకులాలకు ఒకే టైం టేబుల్ ఉండాలి

### గురుకుల సొసైటీల కార్యదర్శులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకులాలన్నింటికీ ఒకే టైం టేబుల్ ఉండాలని కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ మంగవారం బిసి, ఎస్సీ గురుకుల సొసైటీల కార్యదర్శులకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లోని టైం టేబుల్‌ను పునఃసమీక్షిస్తూ నూతన టైం టేబుల్‌ను అమలు చేయాలని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మంగళవారం మసాబ్ ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన గురుకు లాల సెక్రటరీ సైదులు, సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గురుకులాల సమయ సారిని గూర్చి గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేసిన సందర్భంలో అన్ని గురుకులాల కార్యదర్శుల పరిశీలనకు పంపించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారని.. ఇదే విషయాన్ని ట్రైబ్ చైర్మన్ సైదులు, సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ అలుగు వర్షిని దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు. వారు సానుకూలంగా స్పందిస్తూ తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేసినట్టు ఎమ్మెల్సీ చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాలలో కామన్ స్టాఫ్ ప్యాట్రన్ అమలు చేయాలని, కామన్ ప్రమోషన్ ఛానెల్ ఉండేలా చూడాలని ప్రాతినిధ్యం చేయగా అందుకు ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ సానుకులంగా స్పందించినట్టు ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు.

## మీ టికెట్ యాప్‌తో తెలంగాణ పురావస్తు మ్యూజియం పర్యటనలకు కొత్త శకం

### మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జులై 8, ప్రభాతవార్త :** మీ టికెట్ మొబైల్ యాప్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పురావస్తు మ్యూజియమ్‌లను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సందర్శన అనుభవాన్ని మార్చేసిందని ఐటి ,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఒక ప్రకనలో తెలిపారు. కరీంనగర్‌లోని గాంధీ సెంటెనరీ మ్యూజియం, హైదరాబాద్‌లోని కులీ కుతుబ్ షాహీ సమాధి వంటి కొత్త ఆకర్షణలు యాప్‌లో చేరినట్లు తెలిపారు.ఈ సంవత్సరం జనవరి 8, 2025న ప్రారంభమైన ఈ యాప్ 80,000కి పైగా డౌన్‌లోడ్‌లు,1.7 కోట్లకు పైగా లావాదేవీలు సాధించినట్లు తెలిపారు.ఈ యాప్ నగదు రహిత,క్యూలు లేని టికెటింగ్ అనుభవాన్నిఅందిస్తుందన్నారు.వరంగల్,నల్గొం డలోని జిల్లా పురావస్తు మ్యూజియమ్‌లు, జోగులాంబ గద్వాల్‌లోని ఆలంపూర్ సైట్ మ్యూజియం, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పురావస్తు మ్యూజియం కూడా యాప్‌లో చేరినట్లు తెలిపారు.యూజర్లు మ్యూజియం వివరాలు, సమయాలు తెలుసుకొని, ముందస్తు టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు.ఈ యాప్‌తెలం గాణ సంపన్న పురావస్తు వారసత్వాన్ని సులభతరం చేస్తుందని,మరిన్ని ఆకర్షణలు త్వరలో జోడిస్తామన్నారు.ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిధిలోని సలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, గోల్కొండ కోట, వరంగల్ కోట యాప్‌లో చేరనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం,బాసర, యాదాద్రివంటి ఆధ్యాత్మిక సర్క్యూట్‌ల కోసం తెలంగాణ టూరిజం ప్యాకేజీలు కూడా ప్లాన్ చేస్తున్నామన్నారు.మీ టికెట్ సాంస్కృతిక అన్వేషణను మెరుగు పరుస్తుందని,తెలంగాణలో ప్రజా సేవల యాక్సెస్‌ను విస్తరించడమే దీని లక్ష్యమన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించండి

## ట్రస్ట్ బ్యాంక్ ప్రతిపాదన విరమించుకోవాలి:ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాలేజీ కోర్సుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు చెల్లించాలని, ట్రస్ట్ బ్యాంక్ ప్రతిపాదన విరమించుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రికి ఆర్. కృష్ణయ్య లేఖ రాశాడు. విద్యార్థుల ఫీజు రియం బర్స్‌మెంట్ స్కీమ్ ఎత్తివేయాలనే కుట్రపన్నుతు న్నారని ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగా టెస్ట్ బ్యాంక్ నిధి అనే సరికొత్త ప్రతిపాదన కాలేజీ యజమాన్యాల ద్వారా తెలుస్తుంది. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. దీనిపై తెగించి పోరాడుతామని,స్కీమును రక్షించుకుం టామని ఆయన సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.





# తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ సభ్యుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై8:** మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యేల బృందం మంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో మేఘాలయ రాష్ట్ర బృందానికి పిఎసి చైర్మన్ ఆర్కేపూడి గాంధీతో కలిసి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారితో సమావేశమై తెలంగాణ,రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల గురించి సభ్యులకు వివరించారు. అసెంబ్లీ నిర్వహించే విధానంతో పాటు, అసెంబ్లీ లో ప్రజా సమస్యల్ని పరిష్కరించడానికి చేసే చట్టాలను రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వారికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి ఆయన వివరించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో "విద్యా నిధి" ఏర్పాటు, మహబూబ్ నగర్ ఫస్ట్ లక్ష్యాల ను, నిరుద్యోగ యువతకు ఇచ్చే ఉచిత కోచింగ్, నైపుణ్య శిక్షణ సెంటర్ గురించి కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందం అసెంబ్లీ సమావేశాల గురించి, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి, మహబూబ్ నగర్ విద్యా నిధి గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ చార్లెస్ పిన్గ్రోప్, ఎమ్మెల్యేలులహెప్మాన్ రింబుల్, రూపా లీ. మార్క్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి నర్సింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక ఫ్యాషన్‌లు అలంకార సోయగాలు



తరాలు మారిన కొద్దీ ఫ్యాషన్లు కూడా మారుతు న్నాయి, కొన్ని సందర్భాల్లో వెర్రి పోకడలు కూడా సంతరించుకుంటున్నాయి. ప్రతి ఒక్కరు తమ ఫ్యాషన్ భావాలను వ్యక్తీకరించడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని ఎంచుకుంటారు. ఒక్కొక్కరి వస్త్రధారణ ఒక్కో విధంగా ఉంటుంది. కులాలు, మతాలు, జాతులు, దేశాలు, ప్రాంతాలను బట్టి ఫ్యాషన్స్ మారుతుంటాయి. ఒక్కో జాతికి ఒక రకమైన విలక్షణ వస్త్రధారణ పద్ధతులు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచం, పరిశ్రమ చాలా పెద్దది. ఫ్యాషన్ టెక్నాలజీ క్షణక్షణం మారుతోంది. . ప్రపంచ మానవాళి దృష్టిని తమ ఫ్యాషన్ల వైపుకు మరల్చడానికి, ప్రత్యేక సౌందర్య భావాలను వ్యక్తం చేయడానికి, వారి వారి విభిన్న దుస్తులు లేదా ఉపకరణాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ప్రతి ఏటా జూలై 9న అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డే)" పాటించడం 2016 నుంచి ఆనవాయితీగా మారింది.

**ఫ్యాషన్ ప్రపంచం చాలా పెద్దది:** ఫ్యాషన్ రంగం చాలా పెద్దది. నేడు ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ/మార్కెట్ దాదాపు 1.84 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచ మానవ జనాభా 8 బిలియన్లకు సాలీనా దాదాపు 100 బిలియన్ల వరకు దుస్తులు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి ఒక్కరికి సగటున ఒక ఏడాదికి 12 14 దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా చైనా తొలి స్థానాన్ని ఆక్రమించింది. ఫ్యాషన్ పరిశ్రమ ద్వారా సృజన, ఆవిష్కరణ, సంస్కృతి, వేషధారణ, పలు రకాలు దుస్తులు, కేశాలంకరణ, అలంకరణ, ఆభరణాలు లాంటి పలు అంశాలు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో వ్యక్తులు, డిజైనర్లు, క్రియేటర్స్, మోడల్స్, స్టైలిస్ట్స్, ఇన్నొవేటర్స్, ట్రెండ్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా పలు రకాల ఫ్యాషన్స్ పుట్టుకొస్తున్నాయి, మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. నిన్నటి ఫ్యాషన్ నేడు పాతబడిపోయి, నేటి ఫ్యాషన్స్ కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. **ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదని, ఇది ఒక హద్దులు లేని వింత ప్రపంచమని అర్థం అవుతున్నది. ఫ్యాషన్ రంగం అంటేనే సృజనశీలత, ఆవిష్కరణ, సంస్కృతికి వైవిధ్యం, ప్రత్యేక గుర్తింపు లాంటి అంశాలకు పుట్టిల్లు. సామాజిక మార్పులు, కళలకు అపూర్వ వేదికగా అంతర్జాతీయ ఫ్యాషన్ దినం ఉపయోగపడుతున్నది.**

**ఫ్యాషన్ టెక్నాలజీ ఫ్యాషన్ డిజైనర్స్:**
ఫ్యాషన్ డిజైన్ అంటే దుస్తులు, కొన్ని వస్తువులను అందంగా, వినూత్నంగా తీర్చి దిద్దే కళ అని తెలుసుకోవాలి. దీనిలో అవలంభించే పద్ధతుల సమాహారాన్ని ఫ్యాషన్ టెక్నాలజీ అని పిలుస్తాం. మానవ అభిరుచులను బట్టి దుస్తులు, అలంకార వస్తువులను తయారు చేసే నిపుణులను ఫ్యాషన్ డిజైనర్స్ అంటాం. దుస్తులు, ఉపకరణాల రూపకల్పన, ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడాన్ని ఫ్యాషన్ టెక్నాలజీగా పిలుస్తున్నాం. ఫ్యాషన్ టెక్నాలజీలో ఫ్యాషన్ డిజైన్స్, వస్త్ర సాంకేతికత, ఫ్యాషన్ ఉత్పత్తులు, ఫ్యాషన్ మార్కెట్, రిటైల్ లాంటి పలు రంగాలు ఉంటాయి. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్‌సహాయ ఉత్పత్తి/డిజైన్స్, 3డి ప్రింటింగ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి పరిజ్ఞానాలు వాడబడుతున్నాయి. ఇవి ఫ్యాషన్ ప్రపంచ పరిశ్రమను మరింత సమర్థవంతంగా, సుస్థిరంగా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయంగా మార్చడంలో సహాయపడుతున్నది.



**అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవ వేడుకలు:**
ఆధునిక పౌర సమాజ అభిరుచులకు అద్దం పడుతున్నది నేటి ఫ్యాషన్ పరిశ్రమ. మారుతున్న కాలంతో పాటు ఫ్యాషన్లు కూడా అత్యంత వేగంగా మారుతున్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్ దినం వేదికగా ప్రదర్శనలు, పోటీలు, సామాజిక మాధ్యమ అవగాహనలు, నూతన బ్రాండ్ల ప్రదర్శనలు, డిస్కౌంట్స్, స్థానిక బ్రాండ్ల ప్రోత్సాహం, కొత్త బ్రాండ్ల ప్రారంభం, ఫ్యాషన్ టెక్నాలజీ సృజనకారుల గుర్తింపు లాంటి కార్యక్రమాలను నిర్వహించ వచ్చు. మానవ జాతి పుట్టుక నుంచి నేటి వరకు ఫ్యాషన్ రంగం కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నది. ఇదో వింత, విచిత్ర ప్రపంచం. పౌర సమాజంతో విడదీయరాని సంబంధం కలిగిన ఫ్యాషన్ ప్రపంచం నిన్నటి, నేటి, రేపటి తరాలకు తగిన విధంగా తమ ఉత్పత్తులను విడుదల చేస్తూనే ఉన్నాయి. ఫ్యాషన్ టెక్నాలజీ పెరగడంశుభ సూచకమే అయినప్పటికీ ఫ్యాషన్ల వెర్రితలలు వేయకూడదు, మన సాంస్కృతిక మూలాలను మరిచి పోకూడదు. మన ప్రాంత వాతావరణాన్ని, అవసరాలను, సందర్భాలను బట్టి మన వేషధారణ ఉండాలి. ఫ్యాషన్ పేరుతో అసహ్యకర రూపును పొందరాదని గమనించాలి.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కోబ్రాను పట్టిన సాహస వనిత



ఎదురుగా ఓ చిన్న పాము కనిపిస్తే చాలు.. ముచ్చెమటలు పడతాయి. వెంటనే పరుగు లంకించుకుంటాం. అలాంటిది కింగ్ కోబ్రా, కొండ చిలువ.. వంటి ప్రమాదకర పాములైతే..? ఇక చెప్పే పనే లేదు. పై ప్రాణాలు పైనే పోతాయి? కానీ రోషిణి ఇలా భయపడదు. పరిగెత్తదు. వాటిని పట్టుకిని సురక్షిత ప్రాంతాల్లో వదలేస్తుంటుంది. అలా ఒకటి కాదు, రెండు కాదు.. ఇప్పటివరకు కొన్ని వందల పాముల్ని కాపాడిందామె. వృత్తిరీత్యా అటవీ అధికారిణి అయిన రోషిణి.. ఇటీవలే ఓ కింగ్ కోబ్రాను పట్టుకొని వార్తల్లో నిలిచింది. ఈ సాహస వనిత గూర్చి తెలుసుకుందాం..


**మూగజీవాలపై ప్రేమతో..!** రోషిణిది కేరళలోని తిరువనంతపురం.ఆమె చిన్నతనం నుంచే ధైర్యశాలి. మూగజీవాలు, వాటి సంరక్షణ కోసం ఏదో ఒకటి చేయాలి పరితపించేది. ఈ ఆసక్తే ఆమెను 2017లో అటవీ శాఖాలో చేరేలా చేసింది. 'బిట్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధుల్లో చేరిన.. 2019లో ఆ రాష్ట్ర ప్రభుత్వ శాఖ నిర్వహించిన శిక్షణలో ఆమె హాజరైంది. ఇందులో భాగంగా పాముల్ని సురక్షి తంగా ఎలా పట్టుకోవాలో మెలకువలు నేర్చుకుంది. ప్రస్తుతం పరుథిపల్లి అటవీ చెందిన 'ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్'లో సభ్యురాలిగా పనిచేస్తోంది రోషిణి. ఇలా ఈ ఆరేళ్లలో సుమారు 800లకు పైగా విషపూరితమైన, విషపూరితం కాని పాముల్ని పట్టుకొని.. సురక్షిత ప్రాంతాల్లో వదిలేసిందామె. జనావాసాల్లో వన్యప్రాణులు సంచరించినప్పుడు ప్రజలకు, వారి పంటలకు హాని కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఆటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దీనికి పరిష్కారంగా కేరళ రాష్ట్ర శాఖ ప్రజల భద్రత కోసం ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం జనావాసాల్లోకి వచ్చిన వన్యప్రాణులను సురక్షితంగా పట్టుకోవడమే కాకుండా, వాటిని తిరిగి అడవిలో విడిచిపెడుతుంది.

**'కొండ చిలువ'తో సాహసం!**
ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యురాలిగా జనావాస ప్రాంతాలను సంచరించే వన్యప్రాణులను సంరక్షించడం ఆమె బాధ్యత. ఆమె ఎక్కువగా పాముల్ని పట్టిందట. ఇలా ఆమె పట్టుకున్న తొలి పాము కొండ చిలువ, కల్లర్ అనే ప్రాంతంలో దీన్ని పట్టుకొని అక్కడికి దగ్గర్లోని ఆటవీ ప్రాంతంలో వదిలేసిందామె. ఇప్పటి వరకు ఆమె పట్టుకున్న పాముల్లో కింగ్ కోబ్రా, నల్లత్రాచు, కొండ చిలువ.. వంటి ప్రమాదకర మైన



ఎక్కువట! అటవీ శాఖలో చేరినప్పట్నుంచి పాముల్ని పట్టు కోవడం, ఇతర మూగజీవాల సంరక్షణే నా జీవనశైలిగా మారిపోయింది. జానా ఆసాల్లో సంచరించే పాముల్ని పసిగట్ట పట్ట ఓవడమంటే పెద్ద సవాలే! ఈ క్రమంలో శరీరం పైనా ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా కొండ చిలువ వంటి భారీ పాముల్నిఒడిసిపట్టినప్పుడు చేతులు, భుజాల్లో విపరీతమైననొప్పి వేధిస్తుంటుంది. అంతేకాదు దీని పట్టకు వెంటనే ఇది మూత్ర, మల విసర్జన చేస్తుంది. ఆ దుర్వాసనకు అక్కడ ఒక్క క్షణమైనా నిలబడలేం. ఎంత శుభ్రం చేసుకున్నా, ఎన్నిసార్లు స్నానం చేసినా ఆ దుర్గంధం వదలదు నేనైతే అన్నం తినకుండా ఉన్న సందర్భాలెన్నో ఉన్నాయి. అంటోన్న రోషిణి తన వృత్తిలో భాగంగా ముళ్లపందులు, జింకలు వంటి ఇతర మూగజీవాల్నీ పట్టుకొని సురక్షిత ప్రాంతానికి చేర్చింది. ఆ పద్ధతి పాటిస్తా ! పాముల్ని పట్టుకోవడమంటే అంత ఆషామాషీ విషయం కాదు. ఓవైపు తనను తాను కాపాడుకుంటూనే మరోవైపే ఆ ప్రాణికి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసువాల్సి ఉంటుంది. ఇందు కోసం తాను 'బ్యాగ్ అండ్ పైప్' అనే పద్ధతిని పాటి స్తానంటోంది రోషిణి. పామువల్ల నాకు, నా వల్ల పాముకు ఎలాంటి హాని జరగకుండా చూసుకుంటూ ఈ క్రమంలో వాటి తోకను అందుకొని బ్యాగ్ లేదా పైపులోకి పాకేలా చేసి వాటిని మూసేస్తా. పాము ఎముకలు సున్నితంగా ఉంటాయి.నఅందుకే వాటిని తోకనదగ్గర పట్టుకుంటా.. అంటోన్న ఈ ఫారెస్ట్ ఆఫీసర్. ఆ ప్రక్రియలో తన అనుభవాలన్నిటినీ ఓ డైరీలో నోట్ చేసుకోవడంతో పాటు వాటి వీడియో లను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంటోంది. ఆమె ధైర్యానికి అటు నెటిజన్లు,ఇటు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ▫

# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?



తమ పిల్లలు ఎత్తుగా ఉండాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి. అని తల్లిదండ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపిస్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతావరణం. వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. మరి, ఏంటా వర్కవుట్లు? మనమూ తెలుసుకుందాం..



**స్ట్రెచింగ్ వ్యాయామాలు ...** స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లలు ఎత్తు పెరగడానికి ఎంతో ప్రభావవంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కాళ్లు ముందుకు చాపి కూర్చొని చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంటి వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుంది.

**వేలాడితే మంచిదే!...** పిల్లల ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పులప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి.

**యోగాసనాలతో...** కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తుంది. ఇక చక్రాసనం వల్లభుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతోపాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**స్కిప్పింగ్-స్విమ్మింగ్...** స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృడత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. సులభంగా సాగేలా తయారవుతాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. ఇక ఈత కొట్టే క్రమంలో కూడా శరీరాన్ని ముందుకు సాగదీస్తాం. తద్వారా వెన్నెముకకు చక్కటి వ్యాయామం అందుతుంది. ఇది కూడా ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.

**ఇవి కూడా!..** ◆. మన శరీరంలో హెచ్‌జిహెచ్ అనే పెరుగుదల ప్రేరేపించే హార్మోన్ ఉంటుంది. ఇది పిల్లల్లో నిద్రపోయినప్పుడు మాత్రమే విడుదలవుతుందట! అందుకే చిన్నారులు ఎంత చక్కగా నిద్రపోతే అంతగా పెరుగుతారంటారు.

◆ విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు పేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరిస్తుంది. ఇందు కోసం రోజూ కాసేపు ఎండలో నిలబడడం.. చేపలు పుట్టగొడగులు, గుడ గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా ఉండే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేడం మంచిది.

◆ పిల్లలకు అందించే ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఇలా అనినన పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం సీజనల్ పండ్లు అన్ని రకాల కాయకూరలు దుంపలు ఆకుకూరలు వంటివన్నీ వీరి ఆహారంలో చేర్చాలి. ▫

# ఇరుగూ పొరుగూ చూసుకోవాలి..



**మనం ఎప్పుడైనా ఇల్లుమారాలనుకున్నప్పుడు ఇరుగూ పొరుగూ చేసుకోవాలని పెద్దవాళ్లు చెబుతుంటారు కదా!** అందుకు కారణమేదైనా..తాజాగా బోస్టన్‌మెడికల్ సెంటర్ చేసిన పరిశోధనలు మాత్రం ఆ మాటలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మన చుట్టూ ఉండే వాతావరణం పిల్లలు తెలివితేటలపై ప్రభావం చూపిస్తుందట. అందులోనూ చదువుకున్నవాళ్లు మన పక్కింట్లో ఉంటే.. పిల్లల్లో భాషా నైపుణ్యాలతోపాటు కాగ్నిటివ్ సామర్థ్యాలూ ఎరుగుతాయట. ఆ మార్పు వారిలో శిశువుగా ఉన్నప్పటినుంచి మొదలవుతుందట. అందుకోసం పరిశోధకులు బోస్టన్, లాస్ ఏంజెలెస్ ప్రాంతాల్లోని 65 మంది శిశువులపై ప్రయోగం చేశారట. ఇందుకు రకరకాల వాతావరణాల్లో పెరిగే 6 నుంచి 12 నెలల పిల్లల్ని ఎంచుకున్నారు ఎలక్ట్రోఎన్ సెఫలోగ్రఫీ (ఈఈజి) ద్వారా వారి మెదడు పనితీరును క్షుణ్ణంగా పరిక్షించారట. పిల్లల్లో కాగ్నిటివ్ డెవలప్‌మెంట్‌ను ముల్లెన్ స్కేల్స్ ఆఫ్ ఎర్లీ లెర్నింగ్ (ఎమ్ఎస్ఇఎల్) విధానంలో .. అంటే రకరకాల ఆటల ద్వారా, అంచనా వేశారు. చుట్టూ చదువుకున్న వ్యక్తులు ఉంటే, ఆ పిల్లల్లో మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఎందుకంటే వాళ్ల నుంచి చిన్నారులు నేర్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే మనం నివసించే ప్రదేశాన్ని ఒకటికి రెండు సార్లు ఆలోచించుకుని ఎంచుకోవాలి. ▫

# జుట్టుకు అవిసె గింజలు..



**అధిక బరువును** తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆహారంలో భాగం చేసుకుంటారు చాలా మంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతే కాదు.. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజల హెయిర్‌ప్యాక్ ట్రై చేయండి..

**కావాల్సినవి :** అవిసె గింజలు : ఒక కప్పు, నీళ్లు: ఆరు కప్పులు, కొబ్బరి నూనె: ఐదు టీస్పూన్‌లు.

**తయారీ :** ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్ల సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరినూనెను చేర్చాలి.

**ఎలావాడాలి:** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా ముని వేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగడానికి తోడనపడటమే కాకుండా హెయిర్ కండిషన్‌గానూ ఉపయోగపడుతుంది. ▫

# అనర్సా మిఠాయి

ఝార్ఖండ్ రాష్ట్ర ప్రత్యేక మిఠాయి అనర్సా. ఇది చేయడానికి ఏమేం కావాలంటే.. బియ్యం కప్పున్నర, గోధుమపిండి అర కప్పు, బెల్లం పొడి కప్పు, పావు కప్పు పాల, 3 చెంచాల వెన్న, చెంచా గసగసాలు, పావు కప్పు నువ్వులు, పావు చెంచా యాలకుల పొడి, వేయించడానికి సరిపడా నూనె అవసరమవుతాయి. తయారీ చాలా సులువే..నువ్వులు, గసగసాలను కలిపి ఒక పళ్లెంలో పోయాలి. బియ్యం ముందు రోజు రాత్రి నానబెట్టి,ఉదయం ఆ నీళ్ల తీసేసి.. గ్రైండ్ చేయాలి. ఆ బియ్యప్పిండిని ఒక పాత్రలోని తీసుకుని.. గోధుమపిండి, నెయ్యి, యాలకుల పొడి, బెల్లంపొడి, పాలు, వెన్న జతచేసి బాగా కలపాలి. ఈ పిండిని నిమ్మకాయంత భాగాలుగా తీసుకుని, అరచేతులతో బూరెల్లా చేసి.. నువ్వులు,గసగసాల్లో ముంచి తీసి..కాగుతున్న నూనెలో వేయించాలి. బంగారు రంగులోకి మారగానే టిష్యూ పేపర్ మీదకి తీస్తే సరి. ఘుమఘుమలాడే అనర్సా రెడీ. ఈ తియ్యటి స్వీటు ఎంతో శక్తి కూడా. ▫



# జలదాన మహిమ !

ఒకసారి యమధర్మరాజు దానధర్మాలు చేసి పేరు తెచ్చుకున్న భగీరధుడుని కలిసాడు. మీరు దాన ధర్మములు చేయడంలో అపరభగీరథుడుగా ఇంత మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషం.



ఈ దానఫలం గురించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సంతోషం. ఈ దానఫలం గరించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సందేహంగా, అందుకు భగీరదుడు వినయపూర్వకంగా నమస్కరించి. 'యమధర్మరాజా! మీకు తెలియని ధర్మం వుండా! దానం అంటే ధనం, ధాన్యరాశులు దానం చేయడం మాత్రమే కాదు. జలదానం కూడా గొప్పది. జలం పవిత్రమైనది జలం దానం చేయడం కూడా పుణ్యప్రదం అని చెప్పాలి. సకల జనులకు జీవనాధారం. ఈ జలమే. పూర్వకాలంలో చెరువులు, తటాకాలు తవ్వించడం ద్వారా వేసవి దాహం తీర్చిన వారు కావడం వలన సమస్త పాపాలు నశించి అనంతపుణ్య ఫలం పొందగలరు. అని యమలోకాధిపతికి భగీరదుడుకి ఈ విషయం తెలియ జేసాడు. జలదానంలో అంతటి ఫలం ఉన్నదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసాడు యమధర్మరాజు. అవును ధర్మరాజా! మండువేసవిలో చల్లటి నీరు ఇచ్చి దాహం తీర్చిన వారికి కూడా ఈ పుణ్య ఫలం విశేషంగా దక్కుతుంది. అంటూ వివరించాడు భగీరధుడు. అయితే మేముకూడా ఈ విషయంపై పరిశీలించి జలదాన మహిమతో కూడిన పాపపుణ్యములు పరిగణనలోకి తీసుకోగలము. అని యముడు తన లోకానికి తిరిగి వెళ్లి పోయాడు. అందుకే మనం జలమును వృధా చేయరాదు. జలమును సద్వినియోగం చేసుకోవాలి. జలమును గౌరవించాలి. సకల ప్రాణ కోటికి జలమే జీవనాధారం. అని అందరూ గ్రహించాలి.

-ఎల్.ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# ఇది దివ్య ఔషధం

**నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, వికారం, వేడిచేయడం, అరికాళ్ల మంటలు..ఇలా ఎన్నిటికో దివ్య ఔషధం కొబ్బరిబొండం. ఇందులో ఏమేం సుగుణాలున్నాయో చూద్దాం..**

కొబ్బరి నీళ్లలో ప్రొటీన్లు, పీచు, చక్కెర, కాల్షియం, పొటాషియం, మెగ్నీసియం, సోడియం, భాస్వరం ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. కొబ్బరి నీళ్ల తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ఖనిజాలు, యాంటాక్సిడెంట్లు శరీరాన్నిన ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల పనితీరు మెరుగవుతుంది.



ఎముకలు, దంతాలు పటిష్టంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ సజావుగా ఉంటుంది. డీ హైడ్రేషన్ సమస్య తలెత్తదు. చర్మం పొడిబారదు, నేవళంగా ఉంటుంది. ఊబకాయం రాదు. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. అన్నిటినీ మించి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. తియ్యటి కొబ్బరినీళ్లని ఎక్కువమంది అలాగే తాగుతారు. భిన్నమైన రుచి కావాలనుకునేవాళ్లు.. పండ్లరసాలు లేదా నిమ్మరసం కలిపి తాగొచ్చు. ▫

# ఆగస్టులో 'టిఎన్ఐటి మీడియా అవార్డ్స్'

ది న్యూఇండియన్ టైమ్స్ విజువల్ మీడియా రంగంలో తనదైన ముద్ర వేసుకుంది. నేతృత్వంలో సీఈఓ రఘు భట్ ప్రతీసంవత్సరం టిఎన్ఐటి మీడియా అవార్డ్స్‌ను అత్యంత ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. మీడియా పట్ల ఉన్న ప్యాషన్‌తో మొదలైన ఈ అవార్డ్స్ వేడుక... ఇప్పుడు సక్సెస్ ఫుల్‌గా 8వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ఈ ఏడాది టిఎన్ఐటి మీడియా అవార్డ్స్ ఈవెంట్‌ని ఆగస్టు 23న బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో సిఈవో రఘు బట్ మాట్లాడుతూ, శుభలేఖ సుధాకర్‌కి, ఉత్తేజ్, మా తెలుగు జ్యూరీ ప్రభుకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ అవార్డులను ప్రారంభించి ఇది ఎనిమిదవ సంవత్సరం. మలయాళం, తెలుగు, కన్నడ, తమిళ భాషల నుండి నామినేషన్లను స్వీకరిస్తున్నాం. ప్రతి మీడియా ఛానల్ మా టీంకు అప్లికేషన్లు సమర్పించమని కోరుతున్నాం. ఈ గొప్ప కార్యక్రమానికి మీ అందరి సహకారం కోరుతున్నాం. అందరికీ ధన్యవాదాలుఅన్నారు. మార్కెటింగ్ హెడ్ ఖుషీ మాట్లాడుతూ, రఘు విజన్‌తో సౌత్ ఇండియా మొత్తానికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రతి ఛానల్‌కు నామినేషన్ ఫారంలు పంపిస్తాం. వారు పూర్తి చేసి మాకు తిరిగిపంపాలి. తర్వాత జ్యూరీపరిశీలించి విజేతలను ఎంపిక చేస్తుంది. నటీనటులకు ఐఫా, సైమా లాంటి అవార్డ్స్ ఉన్నట్లే, మీడియాకి కూడా అంతే స్థాయిలో గుర్తింపు రావాలని మేము ఆశిస్తున్నాం. మీడియా రాత్రిపగలు కష్టపడుతూ సమాజానికి సమాచారం అందిస్తున్నారు. వారిని గుర్తించి గౌరవించడం గౌరవంగా భావిస్తున్నాం. ఈ ప్రయత్నానికి మీ అందరి మద్దతు కావాలి అన్నారు. జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఒకప్పుడు మీడియా అంటే కేవలం ప్రింట్‌మీడియానే. ఇప్పుడు టీవీ,వెబ్, యూట్యూబ్ ఇలా అనేక ప్లాట్‌ఫారాలుగా విస్తరించింది. మీడియాలో ప్రతి విభాగానికి ప్రత్యేకంగా అవార్డులు ఇవ్వాలన్న ఆలోచన చాలా ప్రత్యేకమైనది. గత ఏడు సంవత్సరాలుగా విజయవంతంగా ఈ అవార్డ్స్ నిర్వహిస్తూ, ఈఏడాది నాలుగు రాష్ట్రాలని సమన్వయం చేస్తూ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం గొప్ప విషయం.




# 'పోలీస్ వారి హెచ్చరిక' ట్రైలర్ లాంచ్

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్థన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన "పోలీస్ వారి హెచ్చరిక" ట్రైలర్‌ను ప్రముఖ సినీ పెద్దల సమక్షంలో లాంచ్ చేయడం జరిగింది. ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్‌గా పనిచేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రానికి ఎడిటింగ్ వర్క్ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మనమంతా ఇక్కడికి వచ్చామంటే కారణం బాబ్జి మీద ఉన్న గౌరవం. చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్.





అలాగే ఆర్మీ నుండి వచ్చిన నిర్మాత జనార్ధన్‌తో కలిసి క్రమశిక్షణతో ఈ సినిమాను చేసి ఉంటారు అనుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. నేను ఈ ఈవెంట్‌కు బాబ్జి కోసం ఈ కార్యక్రమానికి వచ్చాను. నా ప్రతి పుట్టిన రోజుకు నన్ను విష్ చేసే సుధాకర్‌కి ధన్యవాదాలు. జనార్ధన్ గారికి ఈ సినిమాతో మంచి విజయం రావాలి అని కోరుకుంటున్నాను. సినిమా విజయం సాధించేందుకు మీడియా వారు అండగా నిలబడాలని కోరుకుంటున్నాను అన్నారు. నటుడు శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ, ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం. సాధారణంగా చిన్ననాటి నుండి మనల్ని పెద్దవారు ఏదో ఒక విషయంలో హెచ్చరిస్తూ ఉంటారు. ఈ సినిమాకు అందరి ఆశీస్సులు ఉండాలి. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి ఒక ఆదరణ లభిస్తుందని కోరుకుంటున్నాను. సినిమాలో చాలా మంచి ఆర్టిస్టులు నటించారు. మంచి కథతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు బాబ్జి. జులై 18వ తేదీన ప్రేక్షకులుముందుకు రానుంది.




# 31న 'కింగ్‌డమ్' విడుదల

తెలుగులో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో కింగ్‌డమ్ ఒకటి. విజయ్ దేవరకొండ, సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. కింగ్‌డమ్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, హృదయం లోపల గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. కింగ్‌డమ్ విడుదల కోసం విజయ్ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. కింగ్‌డమ్ చిత్రం జులై 31, 2025న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక ప్రోమోను విడుదల చేసింది. ఈ ప్రోమో సినిమాపై అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది. యాక్షన్, హీరోయిజం, డ్రామాల సమ్మేళనంగా శక్తివంతమైన చిత్రంగా కింగ్‌డమ్ రూపుదిద్దు కుంటోంది. ప్రోమోలో యుద్ధ సన్నివేశాలు, భావోద్వేగాలు, విజు వల్స్ కట్టిపడేశాయి. మునుపెన్న డూ లేని విధంగా అద్భుతమైన సినిమాటిక్ దృశ్యాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నట్లు ఈ ప్రోమో హామీ ఇస్తోంది. ఈ అద్భుతమైన చిత్రాన్ని వెండితెరపై చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులకు కొత్త విడుదల తేదీ ప్రకటన ఎంతో ఉపశమనాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. అభిమానుల అంచనాలకు మించేచిత్రాన్ని అందించాలనే ఏకైక లక్ష్యంతో కింగ్‌డమ్ కోసం చిత్ర బృందం అదనపు సమయాన్ని కేటాయిస్తోంది. కొత్త విడు దల తేదీ ప్రకటన సందర్భంగా నిర్మాతలు స్పందిస్తూ, కింగ్‌డమ్ కేవలం సినిమా కాదు.. ఇది మేము ఎంతో మక్కువతో నిర్మించిన ఒక గొప్ప ప్రపంచం. ప్రతి ఫ్రేమ్ మరపురానిదిగా ఉండాలని మేము కోరుకున్నాము. జూలై 31న ఈ చిత్రం బాక్సాఫీస్ తుఫానుకు నాంది పలుకుతుంది అన్నారు.



కింగ్‌డమ్ రిలీజ్ డేట్ ప్రోమో ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, సంగీతంతో రూపొందిన ఈ ప్రోమో అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కింగ్‌డమ్ కోసం అద్భుతమైన కథను ఎంచుకున్నారు. ఆ అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. కింగ్‌డమ్ చిత్రానికి ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉండనుంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# కెజెఆర్, శ్రీదేవి హీరో హీరోయిన్లుగా 'కోర్ట్'

తెలుగు, తమిళ భాషల్లో 'గుర్తింపు' పేరుతో స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాతో హీరోగా పరిచయమవుతోన్న కేజేఆర్ హీరోగా రెండో చిత్రం శ్రీకారం చుట్టుకుంది. చెన్నైలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇటీవల మార్క్ ఆంటోనీ చిత్రాన్ని నిర్మించిన మినీ స్టూడియో సంస్థ ప్రొడక్షన్ నెం.15గా ఈ చిత్రాన్ని రూపొందిస్తోంది. తెలుగులో ఈ చిత్రాన్ని గంగా ఎంటర్ టైన్మెంట్స్ అందించనుంది. ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ పాండ్య రాజన్ శిష్యుడైన రెగన్ స్టానిస్లాస్ ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయం అవుతున్నారు. చిత్రీకరణ త్వరలోనే మొదలుకానుంది. కోర్ట్ చిత్రంతో మంచి పేరు తెచ్చుకున్న శ్రీదేవి ఇందులో హీరోయిన్‌గా నటించనున్నారు. అర్జున్ అశోకన్, సింగం పులి,




జయప్రకాష్, హరీష్ కుమార్, పృధ్వీ రాజ్, ఇందుమతి, అశ్విని. కె.కుమార్, అభిషేక్ జోసెఫ్ జార్జ్, అజువర్గీస్, శ్రీకాంత్ మురళి తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి సంగీతం: జిబ్రాన్, ఛాయాగ్రహణం: పి.వి.శంకర్, నిర్మాత: ఎస్.వినోద్ కుమార్.

# కాంతార: చాప్టర్ 1' పోస్టర్ రిలీజ్

2022లో విడుదలైన కాంతార సినిమా ఇండియన్ సినిమా పరంగా సరికొత్త దిశగా అడుగు వేసింది. సంవత్సరంలోనే అతిపెద్ద స్లీపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్‌ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. కేజీఎఫ్, సలార్, కాంతార లాంటి బ్లాక్‌బస్టర్స్ ఇచ్చిన హోంబలే ఫిలింస్‌కి ఇది ఇంకో గొప్ప మైలురాయి అయ్యింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రిషబ్ శెట్టి ఎప్పుడూ చూడని థ్రిల్లింగ్ అవతార్‌లో ఉన్న పోస్టర్ ఇప్పటికే ప్రేక్షకులలో సంచలనం సృష్టించింది. ఇప్పుడు, రిషబ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి, షూటింగ్ పూర్తయినట్లు అనౌన్స్ చేశారు. లక్షలాది మందిని అలరించిన మాస్టర్ పీస్ కాంతార: చాప్టర్ 1 ప్రీక్వెల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. కొత్తగా విడుదలైన పోస్టర్ ఉత్సాహాన్ని మరింత పెంచింది. రిషబ్ శెట్టి, అతని అభిమానులకు ఇది పర్ఫెక్ట్ బర్త్ డే గిఫ్ట్. కాంతార: చాప్టర్ 1 లక్షలాది మందిని అలరించిన లెజెండ్ మూలాలకు ఆడియన్స్‌ని తీసుకెళుతుంది. కొత్త పోస్టర్‌ను మేకర్స్ సోషల్‌నే షేర్ చేస్తూ.. కాంతారా లక్షలాది మందిని కదిలించిన మాస్టర్ పీస్ కి ప్రీక్వెల్. లెజెండ్ వెనుక ఉన్న ట్రైల్‌బ్లేజింగ్ ఎనర్జీ రిషబ్ శెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు. డివైన్ సినిమాటిక్ విజువల్ వండర్ మోస్ట్ అవైటెడ్ ప్రీక్వెల్... కాంతార చాప్టర్ 1 అక్టోబర్ 2, 2025న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ .. అని పోస్ట్ చేశారు. మేకర్స్ విడుదలను అనౌన్స్ చేయడంతో సినిమా కొత్త పోస్టర్ కాంతారా: చాప్టర్1 చుట్టూ ఉన్న ఉత్సాహం మరింత పెరిగింది. హోంబాలే ఫిల్మ్స్ విజన్, రిషబ్ శెట్టి అంకితభావం, ఫస్ట్ చాప్టర్ లెగసీతో ఈ చిత్రం మరో సినిమాటిక్ మైలురాయిగా మారే దిశగా సాగుతోంది. 2022లో వచ్చిన ఈ మాస్టర్ పీస్ లెగసీని ముందుకు తీసుకెళ్లడంలో హోంబాలే ఫిల్మ్స్ ఎక్కాడ రాజీపడటం లేదు. కాంతారా చాప్టర్1 కోసం జాతీయ, అంతర్జాతీయ టెక్నిషియన్స్‌తో యుద్ధ సన్నివేశాన్ని రూపొందించారు. 500 మందికి పైగా ఫైటర్లు, 3000 మంది జూనియర్ ఆర్టిస్టులు, 25 ఎకరాల్లో ఓ టౌన్ సెట్ వేసి, దాదాపు 45 నుంచి 50 రోజుల పాటు షూటింగ్ చేశారు. ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక బిగ్గెస్ట్ సీన్‌గా ఉండబోతోంది.



# ఆగస్టులో 'మిస్టర్ సోల్జర్'

ఈ చిత్ర నిర్మాణము కొరకు ముఖ్యంగా సహాయ సహకారం అందించిన మిలిటరీ గ్రామా మాజీ సైనికొధ్యుల సంఘం, మరియు మిలిటరీ మాధవరం గ్రామ సర్పంచ్, ప్రజలకు మా యొక్క కృతజ్ఞుతలు. మా ఈ శ్రీ ధరణి ఆర్ట్స్ సంస్థ తరుపున అభినందనలు తెలియ చేస్తున్నాము. మిస్టర్ సోల్జర్ (ఫ్రమ్ మిలటరీ మాధవరం) సెన్సార్ పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ రాష్ట్రాలలో ఆగస్టు 2 వ వారంలో విడుదలకు సిద్ధంగా ఉన్నందున మేము ఎంతో గర్వపడుచున్నాము. మిస్టర్ సోల్జర్ సినిమా కథా సారాన్ని క్లుప్తంగా మా ప్రేక్షకులకు వివరిస్తూ మీ ముందుకు మా సంస్థ వస్తున్నందుకు చాలా ఆనందిస్తున్నాము. భారత దేశం రాజధాని ఢిల్లీలో ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఊరు ఈ మిలిటరీ మాధవరం గ్రామం. ఈ గ్రామం నుంచి మొదటి, రెండవ ప్రపంచ ముద్దంలో సుమారు 2,000 మంది సైనికులు పాల్గొని దేశానికి ఎంతో సేవలను అందించి, సుమారు పదుల సంఖ్యలో ఆశువులు బాసారు. దేశ స్వతంత్రం అనంతరము దేశ రక్షణలో బాగంగా సుమారు 5000 మంది సైనికులు ప్రస్తుతము ఇండియన్ ఆర్మీ రక్షణ రంగం లో చేరి సేవలు అందిస్తున్నారు. 1970 వ సంవత్సరంలో మేజర్ రాజు అనే నిజాయితీ గల ఆర్మీ ఆఫీసర్ ఎంతోమంది శత్రువులను తుదముటించి యుద్ధరంగంలో, ఎన్నో పతకాలు పొంది ఉన్నారు. అలాంటి మేజర్ రాజు నిరాధార ఆరోపణలు ఎదుర్కొని, అవమానాలను భరించి భారతమాత సాక్షి గా కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారు. కానీ యీ నాటికి మేజర్ రాజు మిలట్రీ మాధవరం గ్రామంలో యువత ప్రేరణ పొందుతూ ప్రతి ఇంటి నుండి పదుల సంఖ్యలో ఇండియన్ ఆర్మీకి పంపిస్తుందని ఆ గ్రామ ప్రజలకు నమ్మకం. ఒక వేళ ఆకస్మిక యుద్ధం వస్తే దేశ రక్షణకు ప్రతి గ్రామం నుండి పదుల సంఖ్యలో సైనికులు ఇండియన్ ఆర్మీ లో చేరవలసిన సమయం ఆసన్న మైందని... కథా సారాంశం తో జరిగిన యదార్ధ కథను ప్రేక్షకులకు అందిస్తు న్నందుకు, శ్రీ ధరణి ఆర్ట్స్ సంస్థ తరుపున మాకు చాలా గర్వకారణంగా ఉంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి, ఆదరించి మా సంస్థ బృందాన్నీ ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.



# 'మారెమ్మ' ఫస్ట్ లుక్ సూపర్బ్

మాస్ మహారాజా రవితేజ బ్రదర్ యాక్టర్ రఘు కుమారుడు యంగ్ చాప్ మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ మారెమ్మతో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ హైఆక్టేన్ ప్రాజెక్ట్‌ను మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రం ఇంపాక్ట్ ఫుల్ టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రెండింటినీ రిలీజ్ చేశారు. ఇది పవర్ ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా ఉంటుందని హామీ ఇస్తోంది. ఫస్ట్ లుక్ మాధవ్‌ను రూరల్ అవతార్‌లో పరిచయం చేస్తుంది.! చెక్డ్ షర్ట్, లుంగీ ధరించి, మెడలో క్యాజువల్‌గా చుట్టుకున్న టవల్‌తో, మాధవ్ రగ్గడ్ రూరల్ హీరోగా కనిపించారు. అతని చెదిరిన జుట్టు, గడ్డం ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా ఫిట్ అయ్యాయి. పోస్టర్ బ్యాక్ డ్రాప్ లో ఉంచబడిన ఒక గేదె, బలం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. మాధవ్ పొడవాటి కర్రను పట్టుకుని ఏదైనా సవాలును ఎదుర్కోవడానికి సిద్ధంగా వున్నట్లు కనిపించారు. పోస్టర్, టైటిల్ అదిరిపోయాయి. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్గడ్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మంచాల నాగరాజ్ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను రాశారు. మాధవ్ తన తొలి పాత్ర కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, వి.ఎస్.రూప లక్ష్మి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రశాంత్ అంకిరెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తున్నారు. దేవ్ రాథోడ్ ఎడిటర్, రాజ్‌కుమార్ మురుగేశన్ ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: మాధవ్, దీపా బాలు, వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి.

సాంకేతిక సిబ్బంది:
బ్యానర్: మోక్ష ఆర్ట్స్
రచన-దర్శకత్వం: మంచాల నాగరాజ్, నిర్మాత: మయూర్ రెడ్డి బండారు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం
క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా.



# పాన్ ఇండియా ఫిల్మ్ 'కిల్లర్'

దర్శకత్వానికి పది సంవత్సరాలు దూరంగా ఉన్న ఎస్జె సూర్య 'కిల్లర్' సినిమాతో తిరిగి కెప్టెన్‌చైర్‌లో కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని వి.సి.ప్రవీణ్, బైజు గోపాలన్ కలిసి నిర్మిస్తున్నారు కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె. సూర్యా-ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాల్లో కలిసి పనిచేశారు. కిల్లర్ సినిమాని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇండియా అంతటా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. మిగతా క్యాస్ట్, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియ జేస్తారు.



## కుడో ప్రపంచ కప్‌లో భారత్ అథ్లెట్
# సోహైల్‌కు రజతం



**న్యూఢిల్లీ:** కుడో ప్రపంచ కప్-2025లో పురుషుల 250 పి విభాగంలో రజత పతకాన్ని సాధించడం ద్వారా భారత్‌కు చెందిన సోహైల్ ఖాన్ చరిత్ర సృష్టించాడు, ప్రపంచ ఈవెంట్‌లో సీనియర్ పురుషుల విభాగంలో భారతదేశం యొక్క అత్యుత్తమ ముగింపును నమోదు చేశాడు. బల్గేరియాలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనపరిచి పోరు సాగించి చివరకు రజత పతకాన్ని దక్కించుకున్నారు. సోహైల్ తన రౌండ్ ఆఫ్ 16లో పాకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లాతో జరిగిన మ్యాచ్‌లో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. కానీ ప్రత్యర్థి బరువు అవసరాన్ని తీర్చడంలో విఫలమైన తర్వాత వాకోవర్ ద్వారా ముందుకు సాగాడు. క్వార్టర్ ఫైనల్లో, బల్గేరియాకు చెందిన రుసేవ్ రాడోస్లావ్‌పై 1-0 తేడాతో విజయం సాధించడానికి సోహైల్ తీవ్రంగా పోరాడాడు. కుడో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ విడుదల చేసిన అధికారిక ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా, ఎమ్ 250 విభాగంలో 12వ సీడ్‌గా సోహైల్ ఈ టోర్నమెంట్‌లో ప్రవేశించాడు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో అతని స్థిరమైన ప్రదర్శనలు అతనికి ఈ స్థానాన్ని సంపాదించడానికి సహాయపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి కుడో అథ్లెట్లు పాల్గొన్నారు.

# మహిళల ప్రపంచ కప్‌లో వంతిక, పద్మిని, నందిధా గెలుపు




**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్లు వంతిక, పద్మిని విజయాన్ని సాధించి మలి రౌండ్‌కు చేరుకున్నారు. జార్జియాలోని బటుమీలో జరిగిన 2025 మహిళల చెస్ ప్రపంచ కప్‌లో రెండవ రౌండ్‌కు వెళ్లేందుకు భారత్‌కు చెందిన వంటికా అగర్వాల్, పద్మిని రౌట్ మరియు శిజు నందిధా తమ తమ గేమ్‌లలో విజయాలను నమోదు చేసుకున్నారు. అంతకుముందు రోజు బ్లాక్ పావులతో డ్రాగా ముగిసిన అగర్వాల్, తుర్క్మెనిస్తాన్‌కు చెందిన లాలా షోహ్రాడోవాను కేవలం 27 కదలికలలో సులభంగా ఓడించి నాకౌట్ పోటీలో రెండవ రౌండ్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. అలాగే మొదటి రౌండ్‌లో చైనాకు చెందిన లాన్లిన్ జాంగ్‌ను ఓడించి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మరోవైపు, నందిదా పివి కష్టపడి పనిచేయవలసి వచ్చింది. ప్రత్యర్థి అనాహి ఓర్టిజ్ చేసిన ఒక చిన్న పొరపాటు వల్ల నందిదా దానిని సద్వినియోగం చేసుకుని, టోర్నమెంట్‌లో మరింత ముందుకు సాగడానికి మొదటి రౌండ్‌లో రెండు విజయాలను నమోదు చేసింది. నందిదా తదుపరి రెండవ రౌండ్‌లో అనుభవజ్ఞురాలైన హారిక ద్రోణవల్లితో తలపడనుంది, మరోచోట, ప్రియాంక కె మొదటి రౌండ్‌లో టైబ్రేక్ సాధించాలంటే హంగేరికి చెందిన గాల్ జ్సోకాపై తప్పక గెలవాల్సిన విజయాన్ని నమోదు చేసింది. తొలి గేమ్‌లో బ్లాక్ పావులతో ఓడిపోయిన ప్రియాంక, రెండో గేమ్‌లో తిరిగి పోరాడి, రెండో గేమ్‌లో 34 ఎత్తుగడల్లో విజయం సాధించింది. ఈ విజయం ప్రియాంక మొదటి రౌండ్‌లో స్కోరును 1-1తో సమం చేయడానికి మరియు జ్సోకాపై టైబ్రేక్‌ను సాధించడానికి సహాయపడింది. కిరణ్ మొహంతి క్రాష్ అవుట్ ఇంతలో, కిరణ్ మొహంతి డ్రాతో సరిపెట్టుకుని, 2025 మహిళల చెస్ ప్రపంచ కప్‌లో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించిన ఏకైక భారతీయురాలిగా నిలిచింది.

# ఇంగ్లండ్ సిరీస్‌లో ఈక్వేషన్స్ సక్సెస్



## ఛేజింగ్స్‌తో 58 యేళ్ల చరిత్రాత్మక గెలుపు

**న్యూఢిల్లీ:** టీమిండియా విషయంలో భారత్ క్రికెట్ బోర్డు ఈక్వేషన్లు విజయవంతం అయ్యాయి. కీలక మార్పులతోనే ఇంగ్లండ్ గడ్డ ఎడ్జ్‌బాస్టన్‌లో 58 ఏళ్ల తర్వాత భారత్‌కు చారిత్రాత్మక విజయం సాధ్యమైంది. ఇదే సమయంలో వరల్డ్ టెస్టు చాంపియన్ పాయింట్ల పట్టికలో మెరుగైన చోటు దక్కింది. దీని వెనుక వ్యూహాలు, సరైన ప్లేయింగ్ ఎలెవన్ సెలక్షన్, ఆకాష్ దీప్, సిరాజ్ బౌలింగ్, గిల్ అద్భుత బ్యాటింగ్ వంటి కారణాలు ఉన్నాయి. సరైన ఆటగాళ్ళ ఎంపిక గెలుపునకు దోహదపడింది. కెప్టెన్ శుభమన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్ రెండో టెస్టు కోసం బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెలక్ట్ చేశారు. జస్ప్రీత్ బుమ్రా లేనప్పటికీ కెప్టెన్, కోచ్ ఆకాష్ దీప్‌ను ఒక అద్భుతమైన బౌలర్‌గా జట్టులో చేర్చారు.

అలాగే, సాయి సుదర్శన్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇచ్చారు. ఇది టీమిండియాకు బాగా కలిసొచ్చింది. అలాగే ఆకాష్ దీప్, సిరాజ్ బౌలింగ్: భారత్ ఈ చారిత్రాత్మక విజయంలో ఫాస్ట్ బౌలర్లు ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్‌లది పెద్ద పాత్ర. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై కూడా సిరాజ్, ఆకాష్ అద్భుతమైన బౌలింగ్ చేశారు. సిరాజ్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, సిరాజ్ మొత్తం 6 వికెట్లు, ఆకాష్ మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ మళ్ళీ 6 వికెట్లు తీయగా, సిరాజ్‌కు ఒక వికెట్ లభించింది. ఇక జట్టు విజయానికి కెప్టెన్ గిల్ తన బ్యాటింగ్‌తో బలమైన పునాది వేశాడు. భారత మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన డబుల్ సెంచరీ (269 పరుగులు) సాధించాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా గిల్ సెంచరీ (161 పరుగులు) బాది జట్టును పటిష్టమైన స్థితికి చేర్చాడు.

గిల్ ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌ల కారణంగా భారత్ ఇంగ్లాండ్ ముందు 608 భారీ టార్గెట్ ఉంచగలిగింది. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌తోనే భారత ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్-2025-27 కొత్త సైకిల్ మొదలైంది. రెండో మ్యాచ్‌లో విజయం భారత్ పాయింట్ల పట్టికలో నాలుగు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకుంది.

ఈ సైకిల్‌లో టీమ్‌ఇండియా రెండు మ్యాచ్‌లు ఆడింది. ఓ మ్యాచ్‌లో ఓడిపోగా, మరో మ్యాచ్‌లో గెలిచింది. 50 గెలుపు శాతంతో పాటు 12 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో ఉంది. అటు భారత్ చేతిలో రెండో టెస్టులో ఓడిపోయిన ఇంగ్లాండ్ నాలుగో స్థానానికి పడిపోయింది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకిన దీప్తి
### మూడో ర్యాంక్ కొల్లగొట్టిన మంధాన

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టింది. ఇంగ్లండ్ పర్యటనలో తిప్పేస్తున్న ఆమె టీ20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో రెండో స్థానానికి దూసుకెళ్లింది. గత ఆరేళ్లుగా టాప్ 10లో ఉంటున్న దీప్తి.. ఒక ర్యాంక్ ఎగబాకి టాప్ 2గా నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ సదియా ఇక్బాల్‌కు, దీప్తికి 8 పాయింట్ల తేడానే ఉంది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఆల్‌రౌండర్‌కు కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. పేసర్ రేణుకా సింగ్ 6లో, రాధా యాదవ్ 18లో, తెలుగమ్మాయి అరుంధతి 11 స్థానాలు మెరుగుపరచుకొని 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో దీప్తి నిలకడగా రాణిస్తోంది. ఈమధ్యే ముక్కోణపు వన్డే సిరీస్ గెలుపొందడంలో ముఖ్య భూమిక ఆమెదే. అనంతరం ఇంగ్లండ్ పర్యటనలో కూడా దీప్తి బ్యాటుతో, బంతితో చెలరేగిపోతోంది. మూడో టీ20లో మూడు వికెట్లు తీసిన భారత స్టార్ టీ20ల్లో తన ర్యాంక్‌ను మెరుగుపరచుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఇసీ వాంగ్ 57వ, లారెన్ ఫిలర్ 68వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టాప్ 5లో చోటు దక్కించుకుంది. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారిస్తున్న మంధాన మూడో ర్యాంక్ కైవసం చేసుకుంది. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉండగా ఈమధ్యే పునరాగమనం చేసిన షఫాలీ వర్మ 13, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 వ స్థానంలో ఉన్నారు.



## భారీ స్కోర్‌తో దక్షిణాఫ్రికా విక్టరీ
### జింబాబ్వే క్లీన్ స్వీప్
### 367 పరుగులతో కెప్టెన్ ముల్డర్ నాటౌట్


**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన రెండో టెస్ట్‌లో ఇన్నింగ్స్ 236 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. దీంతో రెండు టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో దక్షిణాఫ్రికా క్వీన్ స్వీప్ చేసింది. 436 పరుగుల లోటుతో ఫాలో అన్ ఆడిన జింబాబ్వే తమ రెండో ఇన్నింగ్స్‌లో 220 పరుగులకు కుప్పకూలింది. సఫారీ బౌలర్లలో కార్బిన్ బాష్ 4 వికెటు,సేమరన్ ముత్తుసామి 3 వికెట్లు, కోడీ యూసఫ్ 2 వికెట్లు సాధించారు. జింబాబ్వే బ్యాటర్లలో నిక్ వెల్చ్ 55 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, క్రెయిన్ ఎర్విన్ 49 పరుగులు, కైతానో 40 పరుగులతో ఫర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా ఐదు వికెట్లకు 626 పరుగుల స్కోర్‌తో ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ అజేయ ట్రిపుల్ సెంచరీతో (334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 367 పరుగులతో చెలరేగాడు. అతడితో పాటు డవిడ్ బెడింగ్హమ్ 82 పరుగులు, లుహాన్ డ్రి ప్రిటోరియస్ 78 పరుగులు, డెవాల్డ్ ట్రెవిస్ 30 పరుగులు, వెర్రిన్ 42 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో చివంగి, మటిగిము తలో 2 వికెట్లు తీయగా, మసకద్ద ఒక వికెట్ సాధించాడు. అనంతరం జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆల్ ఔట్ అయింది. ప్రోటీస్ బౌలర్లలో సుబ్రేయన్ 4 వికెట్లు, మల్డర్, యూసఫ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. ఫలితంగా జింబాబ్వే ఫాలో అన్ ఆడింది. ఫాలో అన్ లో కూడా విఫలం కావడంతో అతిథ్య జట్టు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 85.70

**ముంబై, జూలై 8:** డాలరుతో రూపాయి మారకం విలువలు కొంతమేర పెరిగాయి. మంగళ వారం కరెన్సీ మార్కెట్ ముగిసే నాటికి డారుకు రూపాయి 16 పైసలు పెరిగి 85.70 రూపాయలుగా కొన సాగింది. గతనెల 13వ తేదీ అధ్వాన్నంగా క్షీణించిన తర్వాత కొంతమేర కోలుకున్నదని నిపుణుల అంచనా. అయితే ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఒకదశలో 86 రూపాయలకు సైతం చేరుకుంది. ఆసియా కరెన్సీలతో పోలిస్తే భారత్ రూపాయి కొంతమేర రికవరీ అయింది. ముడిచమురు ధరలు కొంతమేర తగ్గడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాల వత్తిడిని తగ్గించడం వంటివి కొంతమేర కరెన్సీకి వెన్నుదన్నుగా నిలిచినట్లు ఎల్‌కెపి సెక్యూరిటీస్ ప్రతినిధి జతీన్‌త్రివేది అన్నారు. మార్కెట్ ట్రేడ్ ఒప్పందాలు, అమెరికాతో జరిగే డీల్స్ కూడా కొంతమేర సెంటిమెంట్‌ను బలపరిచాయి. రానున్న కాలంలో కూడా రూపాయి దాలరు విలువలతో పోలిస్తే 85.25నుంచి 86 వరకూ ట్రేడ్ అవుతుందని త్రివేది అంచనావేసారు. జపాన్, దక్షిణకొరియా, మలేసియా, కజక్‌స్థాన్ వంటివి అమెరికా ఎగుమతులకు 25శాతం సుంకాలు చెల్లించాల్సి వస్తోంది. ఇండోనేసియా ఒక్కటే 32 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటే బంగ్లాదేశ్ 35శాతం, కంబోడియా, థాయిలాండ్ 36శాతం చొప్పున సుంకాలు చెల్లించాల్సి ఉంటుంది. ఆరు దేశాల కరెన్సీలతో పోలిస్తే డాలర్‌సూచీ తాజా సుంకాలతో కొంతమేర క్షీణించింది. 97.35గా మారింది. ఈ సూచీ ఈఏడాది ఇప్పటివరకూ 10.32శాతంగానిలిచింది. త్వరలో జరిగే ఫెడ్‌రిజర్వు మినిట్స్‌పై అందరి ఫోకస్ నిలిచింది. కమోడిటీలపరంగాచూస్తే ముడిచమురు ధరలు తగ్గాయి. ఒపెక్‌ప్లస్ దేశాలకూటమి ఉత్పత్తిని పెంచాలన్న నిర్ణయంతో ముడిచమురు ధరలు దిగివచ్చాయి. బ్రెంట్‌ముడిచమురు 0.59శాతం తగ్గి బ్యారల్‌కు 69.17 రూపాయలుగా నిలిచింది. ఇక డబ్ల్యుటిఐ ముడిచమురుధరలు 0.79 శాతం క్షీణించి 67.39గా నిలిచింది.



## టాప్ 10 బిలియనీర్ల జాబితా నుంచి బిల్‌గేట్స్ అవుట్..



**న్యూఢిల్లీ, జులై 8:** ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్ర స్థానాల్లో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఇప్పుడు టాప్10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దాన ధర్మాల కారణంగా సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఒకప్పుడు ఆయన వద్ద సహాయకుడి గా పనిచేసి, ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన స్టీవ్ బామర్, ఇప్పుడు సంపదలో గేట్స్‌ను అధిగమించడం విశేషం.ప్రఖ్యాత బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం, బిల్ గేట్స్ సంపద విలువను పునఃసమీక్షి ంచారు. ఆయన చారిటీకి ఇస్తున్న ప్రాధాన్యత, గేట్స్ ఫౌండేషన్‌కు అందిస్తున్న భారీ విరాళాలను పరిగణనలోకి తీసుకుని ఈ లెక్కింపు చేపట్టారు. ఈ సమీక్షలో భాగంగా గేట్స్ సంపద విలువ ఏకంగా 52 బిలియన్ డాలర్లు (దాదాపు 30 శాతం) తగ్గింది. దీంతో ఆయన నికర సంపద 175 బిలియన్ డాలర్ల నుంచి 124 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఫలితంగా, ప్రపంచకుబేరుల జాబితాలో 5వస్థానంలో ఉన్న ఆయన, ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. ఇదే సమయంలో 172 బిలియన్ డాలర్ల సంపదతో స్టీవ్ బామర్ 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గేట్స్ ఇప్పుడు గూగుల్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్, తన చిరకాల మిత్రుడు వారెన్ బఫెట్ కంటే కూడా వెనకబడిపోయారు. మే నెలలో తన బ్లాగ్‌లో రాసిన ఒక పోస్ట్‌లో బిల్ గేట్స్ తన సంపద, దాతృత్వం గురించి స్వయంగా వివరించారు. తన నికర సంపద 108 బిలియన్ డాలర్లు అని పేర్కొంటూ, రాబోయే రెండు దశాబ్దాలలో తన సంపదలో దాదాపు మొత్తాన్ని గేట్స్ ఫౌండేషన్ ద్వారా విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 2045 నాటికి ఫౌండేషన్ కార్యకలాపాలు ముగిసేలోపు సుమారు 200 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేస్తుందని ఆయన అంచనా వేశారు. గేట్స్ ఫౌండేషన్ వెబ్‌సైట్ ప్రకారం, డిసెంబర్ 2024 నాటికి బిల్ గేట్స్, ఆయన మాజీ భార్య మెలిండా ఫ్రెంచ్ గేట్స్ కలిసి ఫౌండేషన్‌కు 60 బిలియన్ డాలర్లు అందించారు.

## టాటా మోటార్స్ నుంచి మినీ ట్రక్కులు..



**ముంబై, జులై 8:** వాహనాల తయారీ సంస్థ టాటా మోటార్స్ తాజాగా కార్గో రవాణా కోసం ఏస్ ప్రో పేరిట 4-వీల్ మినీ ట్రక్కులను ప్రవేశపెట్టింది. దాదాపు 750 కేజీల పేలోడ్ సామర్థ్యంతో, పెట్రోల్, బై-ఫ్యుయెల్, ఎలక్ట్రిక్ వేరియంట్లలో ఈ వాహనాలు లభిస్తాయని సంస్థ వైస్ ప్రెసిడెంట్ పినాకి హల్దార్ తెలిపారు. ఎలక్ట్రిక్ వెర్షన్ ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 125 కిలోమీటర్ల నుంచి 155 కిలోమీటర్ల వరకు మైలేజి ఇస్తుందని పేర్కొన్నారు. మారుతున్న మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో తేలికపాటి వాణిజ్య వాహనాల పరిశ్రమ వృద్ధి ప్రస్తుతం ఒక మోస్తరుగానే ఉన్నప్పటికీ, మధ్య కాలికం,దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుందని హల్దార్ చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ హోల్‌సేల్, రిటైల్ అమ్మకాలు తగ్గాయి. డీలర్లకు సరఫరా వార్షికంగా 11శాతం క్షీణించి 87,286 యూనిట్లకు పరిమితమయ్యాయి. తొలి త్రైమాసికంలో ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్‌లో హోల్‌సేల్ అమ్మకాలు వరుసగా 12శాతం, 14శాతం, 25శాతం తగ్గినట్లు జెఎల్‌ఆర్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇక రిటైల్ అమ్మకాలు 15శాతం క్షీణించి 94,420 యూనిట్లుగా నమోదైనట్లు వివరించింది. సమస్యాత్మక పరిస్థితులు నెలకొన్న తరుణంలో అంచనాలకు అనుగుణంగానే అమ్మకాలు ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. వారసత్వంగా వస్తున్న మోడల్స్‌ను క్రమంగా నిలిపివేసి కొత్త జాగ్వార్ మోడల్స్‌ను ప్రవేశ పెట్టనుంటటం, అమెరికాలో దిగుమతి సుంకాల వ్యవహారం కారణంగా ఏప్రిల్‌లో ఎగుమతులు తాత్కాలికంగా నిలిచిపోవడం తదితర అంశాలు విక్రయాలు తగ్గడానికి కారణమని వివరించింది.

## స్టాక్ సూచీల్లో కొనుగోళ్ల జోష్

**ముంబై, జులై 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో లాభపడ్డాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అండగా నిలిచాయి. మరోవైపు ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ దేశాలపై టారిఫ్‌లను ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 83,387.03 పాయింట్ల వద్ద ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇంట్రాడేలో 83,320.95 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 270.01 పాయింట్లు లాభపడి 83,712.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.20 పాయింట్లు పుంజుకొని 25,522.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎటర్నల్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, బిఇఎల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## భారత్ ఫార్మారంగంపై యుఎస్ టారిఫ్ ఎఫెక్ట్!



**చెన్నై, జూలై 8:** అమెరికా సుంకాల భయంతో భారతీయ ఫార్మా కంపెనీల స్టాక్స్ మంగళవారం క్షీణించాయి. నిఫ్టీ ఫార్మా సూచీ కూడా సుమారు 1శాతం క్షీణించి 22,159 పాయింట్ల వద్దనే నిలిచింది. అరబిందోఫార్మా 3శాతం, లూపిన్ 3శాతం, డాక్టర్ రెడ్డీస్, జైడస్ లైఫ్‌సైన్సెస్ 1.6శాతం చొప్పున క్షీణించాయి. గ్రాన్యూల్స్ ఇండియా, సన్‌ఫార్మా, సిప్లా, టొరెంట్ ఫార్మా సంస్థలు ఒకటి శాతం చొప్పున క్షీణించాయి. సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ సుమారు 14 దేశాలకు సుంకాలు అమలు చేస్తున్నట్లు లేఖలు రాసామని, వాటిలో కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలుకూడా ఉన్నాయన్నారు. కొత్త దిగుమతి సుంకాలు ఆగస్టు 1వ తేదీనుంచి అమలులోకి వస్తాయని, అదనపు లేఖలు కూడా మరోసారి ఈనెలలోనే రాయడం జరుగుతుందని చెప్పారు. అలాగే భారత్‌తో జరిగే వాణిజ్య ఒప్పందానికి ముందే ట్రంప్ నుంచి లేఖలు రావచ్చన్న అంచనాలు న్నాయి. ఈ సుంకాల కారణంగా వాణిజ్య విధానాల్లో మార్పులు తప్పవు. ఫార్మారంగం ఎక్కువగా ఎమెరికా ఎగుమతులపైనే ఆధారపడి కొనసాగుతుంది. 30 నుంచి 40శాతం రాబడు ల్లో అమెరికాదేవాటా. ఎక్కువసుంకాలు లాభాల మార్జిన్‌లను తగ్గిచడంతో పాటు, అమెరికా, భారత్ చర్చల పరంగా కూడా ఎక్కువ ఫోకస్ పెంచుతున్నారు.

## స్మార్ట్ డివైస్‌లతో ఆటోమేటిక్ పేమెంట్స్

**ముంబై, జులై 8:** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యుపిఐని మరింత స్మార్ట్‌గా తీర్చిదిద్దుతోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రెడీ వెర్షన్ యుపిఐని సిద్ధం చేస్తోంది. దీని ద్వారా మనిషి అవసరం లేకుండానే ఇంట్లో ఉండే గృహోపరణాలు, వేరియబుల్స్, కనెక్టెడ్ వెహికల్స్ వాటంతట అవే చెల్లింపులు చేసేస్తాయి. అంటే రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, స్మార్ట్‌వాచ్‌లు కూడా ఇకపై యుపిఐ లావాదేవీలను నిర్వహించగలవు. ప్రస్తుతం మనం ఏదైనా యుపిఐ పేమెంట్ చేయాలంటే మన దగ్గర మొబైల్ ఫోన్ ఉండాల్సిందే. దానికంటే యుపిఐ ఐడి ఉంటుంది. ప్రస్తుతం యుపిఐ సర్కిల్ చెల్లింపుల వ్యవస్థ కూడా కొత్తగా అందుబాటులోకి వచ్చింది. అంటే ఒక యూజర్ బ్యాంకు ఖాతా నుంచి సెకండరీ యూజర్ కూడా చెల్లింపులు చేసే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఆటోపేమెంట్ సదుపాయం కూడా దాదాపు ఇదే కోవలోకి వస్తుంది. ఇప్పుడు ఎన్‌పిఐసిఐ అభివృద్ధిచేస్తున్న కొత్తవ్యవస్థ కూడా మన అవసరం లేకుండా పనిచేస్తుందని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆయా డివైజులు కూడా వ్యక్తుల ప్రైమరీ ఖాతాలకు అనుసంధానమై ఉంటాయి. వాటికంటూ ప్రత్యేక యుపిఐ ఐడి కూడా ఉంటుంది. వన్‌టైమ్ అథంటికేషన్ ఆధారంగా ఆయా డివైజులు అనుసంధానం అవుతాయి. ఒకసారి ప్రైమరీ యూజర్ అనుమతి తీసుకున్నాక వ్యక్తి అవసరం లేకుండానే చెల్లింపులు చేస్తాయి. ఈ యేడాది జరగబోయే గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఈ ఐఒటి రెడీ యుపిఐని ప్రదర్శించే అవకాశం ఉంది.

